ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

11-10-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 252, పేజీలు : 12 వెల : 6.50


శరద్‌పవార్ పిటిషన్‌పై 13న సుప్రీంలో విచారణ 5లో

నేను అధ్యక్షుడిగా ఉంటే ఇజ్రాయెల్‌పై దాడి జరిగేది కాదు: ట్రంప్

# మహిళా, శిశుసంక్షేమానికి పెద్దపీట

## వ్యవసాయం, పాడి రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహార పంపిణీపై ప్రత్యేకదృష్టి: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీ,శిశు సంక్షేమ కార్యక్రమాల అమలును అత్యంత ప్రాధాన్యతాంశంగా భావించాలని సిఎం జగన్ స్పష్టం చేసారు,మహిళా వ్యవసాయ కార్మికులు,పాడి ఆధారిత స్త్రీ శ్రామికులు, గృహిణిల ఆరోగ్య విషయంలో సంబంధిత అధికార యంత్రాంగం దృష్టిపెట్టాలన్నారు. ముఖ్యంగా శిశువుల ఆరోగ్య విషయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో జరుగుతున్న హెల్త్‌క్యాంపులపై వారికి అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని పూర్వ ప్రాథమిక విద్యాలయాలుగా రూపొందించిన క్రమంలో పిల్లలను ఎక్కువగా వీటిలో చేర్చాలన్నారు. ఇక్కడ పిల్లలలోని సృజనాత్మకంశాలకు ప్రాధాన్యతను ఇచ్చే దిశలో చర్యలుండాలన్నారు. వ్యవసాయం, పాడి రంగంలో మహిళల ఆలోచన విధానాలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సిఎం జగన్ రాష్ట్రంలో స్త్రీ, శిశుసంక్షేమ కార్యక్రమాలపై నిరంతరం దృష్టిపెడుతున్నారు. ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ పలుమార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంలో సిఎం జగన్ ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకునే పిల్లలకు ఆంగ్లమాధ్యమం కీలకంగా బోధన చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత్మకత, నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వరంగ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నతస్థాయిలో నిర్వహించే కార్పోరేట్ విద్యా సంస్థలకన్నా మెరుగైన విద్యాపరిజ్ఞానాన్ని అందించే స్థితిలో పటిష్ఠంగా ఉంటాయన్నారు.. అంగన్‌వాడిల్లో నాడు,నేడు కార్యక్రమం విషయంలో అధికారులు అత్యంత అంకిత భావంతో వ్యవహరించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపంపిణీపై నాణ్యత, పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలవుతుంది, లేనిది తెలుసుకోవడానికి ప్రత్యేక యాప్‌లను రూపకల్పన చేయాలన్నారు. తద్వారా సుస్థిర ప్రగతి లక్ష్యాలను సాధించవచ్చని అధికారులు గుర్తించాలన్నారు. అంగన్‌వాడీల్లో టాయిలట్ల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ≫2



# దిగ్బంధంలో గాజా

సరిహద్దుల్లో ఆగని పోరు

ఇజ్రాయెల్‌కు అండగా అమెరికా, బ్రిటన్, ఇటలీ, జర్మనీ

గాజాస్ట్రిప్, ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతంలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం


ఇరువైపులా 1600 మందిపైగా మృతి

**జెరూసలెం, అక్టోబరు 10:** పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ దాడులతో ఇజ్రాయెల్ ఉక్కిరిబిక్కిరవుతోంది. రెండు దేశాల మధ్య నెలకొన్న యుద్ధం తీవ్ర రూపం దాల్చుతోంది. హమాస్ దాడిని ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్ చేసే అన్ని ప్రయత్నాలకు తాము అండగా ఉంటూ మద్దతు ఇస్తామని అమెరికా సహా యూకె, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ దేశాలు తాజాగా ప్రకటించాయి. దాడులు, ప్రతిదాడులతో రెండు దేశాల్లోని ప్రభావిత ప్రాంతాలు దద్దరిల్లుతున్నాయి. ప్రధానంగా గాజా స్ట్రిప్, ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతంలో యుద్ధ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఇప్పటికే రెండు వైపులా 1,600 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు వేల సంఖ్యలో ప్రజలు గాయాలపాలయ్యారు. యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు పలు దేశాలు మద్దతు ప్రకటించాయి. ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా ≫2



# చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 'సుప్రీం' విచారణ 13కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో సుప్రీం కోర్టులో శాసన సభలో విపక్షనేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసి క్వాష్ పిటిషన్‌పై విచారణ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. అదే రోజు వాదనలను పూర్తి చేయాలని సుప్రీం కోర్టు ధర్మాసనం నిర్ణయించింది. నేటి విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే, అభిషేక్ మను సింఘ్వీ, సిద్దార్థ లూథ్రా సుదీర్ఘవాదనలు వినిపించారు. 17-ఏ ప్రకారం చంద్రబాబును గవర్నర్ అనుమతిలేకుండా అరెస్ట్ చేయకూడదని వాదించారు. సిఐడితరపున ముకుల్ రోహత్గీ వాదించారు. చంద్రబాబు తరపు న్యాయవాదులు హరీష్ సాల్వే, అభిషేక్ మను సింఘ్వీ, సిద్దార్థ లూథ్రాలు తమ వాదనల్లో 17ఏ సెక్షన్‌కు సంబంధించిన వివిధ అంశాలు, మరి కొన్ని విషయాలు, వివిధకేసుల్లో వచ్చిన తీర్పులను ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. రఫేల్ కొనుగోళ్లపై యశ్వంత్



సిన్హా వేసిన పిటిషన్, అనంతరం దాఖలైన పలు కేసులపై వచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. రఫేల్ కేసులో జస్టిస్ కేఎం జోసెఫ్ ఇచ్చిన తీర్పుతో సహా వివిధ రాష్ట్రాల హైకోర్టు తీర్పులను కుడా ఈ సందర్భంగా చంద్రబాబు న్యాయవాదులు ధర్మాసనంకు వివరించారు. ఈ కేసులో సిఐడి తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు విన్పించారు. 2018మేలో ఈ కేసులో మెమో దాఖలు చేసారు. అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు, అందుకు సంబంధించిన వివరాలు, డాక్యుమెంట్లు అన్నింటిని ముకుల్ రోహత్గీ ధర్మాసనం ఎదుట ఉంచారు. 2018 చట్ట సవరణ తరువాత చంద్రబాబును ఎఫ్ఐఆర్‌లో చేర్చినప్పటికి ఆ అంశాన్ని ప్రతీకార చర్యగా చూడకూడదన్నారు. చట్ట సవరణ కన్నా ముందు చంద్రబాబు కేసు ఉన్నందున ఈ అంశంలో17-ఏ వర్తించదన్నారు. జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం చంద్రబాబు, సిఐడి తరపు న్యాయవాదుల వాదనలను విన్నది. అనంతరం జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం కేసు విచారణను ఈ నెల 13కు వాయిదా వేసినట్లు ప్రకటించింది. ఆరోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఈ కేసులో వాదనలు వింటామని జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం తెల్చిచెప్పింది.

స్కిల్‌స్కామ్‌లో బెయిల్‌పై విచారణకు న్యాయమూర్తి నిరాకరణ 2లో

# బాబు పిటి వారంట్ల విచారణ వాయిదా

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫైబర్‌నెట్‌లో చంద్రబాబు పిటి వారెంట్లపై విచారణనే విజయవాడ ఎసిబి కోర్టు వాయిదా వేసింది. ఇప్పటికే స్కిల్‌స్కామ్ కేసులో నిందితునిగా ఉన్న చంద్రబాబు నెలరోజులకుపైగా రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను. సిఐడి దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లు ఎసిబి కోర్టు నిన్న డిస్మస్‌చేసింది. ఇదే సందర్భంలో ఎసిబి కోర్టులో ఇన్నర్‌రింగ్ రోడ్డుఫైబర్‌నెట్ కేసుల్లో పిటి వారెంట్లును దాఖలు చేసింది. చంద్రబాబు ఈ రెండు ఆర్థిక నేరాల్లో కీలకంగా వ్యవహరించారని సిఐడి పిటిషన్లులో ఆరోపించింది. ఆయనను విచారించాల్సిన అవసరతను వివరించింది. మంగళవారం ఈ పిటిషన్లుపై విచారణ జరుగవలసి ఉంది. అయితే న్యాయమూర్తి వ్యక్తిగత కారణాలతో శెలవుపై వెళ్లారు. దాంతో పిటి వారెంట్లుపై విచారణను బుధవారానికి వాయిదా వేసారు,. ఇన్నర్‌రింగ్ రోడ్డుఫైబర్‌నెట్ కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ కోసం ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించారు. అయితే వాటిని ఎపి హైకోర్టు సోమవారం కొట్టివేసింది. స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు ఎసిబి కోర్టు బెయిల్ పిటిషన్ డిస్మిస్ చేయడంతో ఆయన తరపు న్యాయవాదులు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు ≫2

ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో విచారణాధికారి మార్పు 2లో

# ఇన్నర్ రింగ్‌రోడ్ కేసు లోకేష్‌ను ప్రశ్నించిన ఇడి

## నేడు మళ్లీ విచారణ



**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారా లోకేష్ మంగళవారం సిఐడి విచారణకు హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యలో లంచ్‌బ్రేక్‌తో సాయంత్రం అయిదుగంటల వరకు లోకేష్ సిఐడి కార్యాలయంలో అధికారులు విచారించారు, ఈ కేసులో నారా లోకేష్‌ను సిఐడి అధికారులు వరుస ప్రశ్నలనువేసి రాబట్టుకునే ప్రయత్నం చేసినట్లు సమాచారం. లోకేష్ న్యాయవాది సమక్షంలో జరిగిన ఈ విచారణలో ఆయన సిఐడి అధికారులతో తనకు తన కుటుంబానికి ఈ వ్యవహారంలో సంబంధం లేదని మొదట్లోనే ఖరాఖండిగా తెల్చిచెప్పారు. అయితే కొన్ని డాక్యుమెంట్ల పైన ఆయన సంతకాలను చూపి, పలు అంశాల్లో ఆయన ప్రమేయానికి సంబంధించిన అంశాలకు సంబంధించి లోకేష్ బదులు ఇచ్చే సందర్భంలో తడబడినట్లు సమాచారం. సిఐడి వేస్తున్న ప్రశ్నలకు తడబడిన లోకేష్ ఒక దశలో తన న్యాయవాదులను సంప్రదించి వారి సలహాలను అనుసరించి జవాబులు ఇచ్చినట్లు సమాచారం. ఐఆర్ఆర్‌కేసులో లోకేష్ ఏ-14గా లోకేష్ ≫2

# ఇడి విచారణకు హాజరైన నవదీప్

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** సంచలనం రేపిన టాలీవుడ్ డ్రగ్స్ కేసులో నటుడు నవదీప్ మంగళవారం కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ఎదుట హాజరయ్యారు. ఇంతకు ముందు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) ఎదుట నవదీప్ హాజరవడం తెలిసిందే. అక్కడ నమోదైన కేసులో ఇడి విచారణ చేబట్టగా దీనికి సంబంధించి మరిన్ని వివరాలను సేకరించేందుకు ఈడీ అధికారులు నవదీప్‌కు తాఖీదులు ఇచ్చి మంగళవారం నాడు విచారణకు రావాలని ఆదేశించడం విదితమే. ఇడి తాఖీదులనేపథ్యంలో నవదీప్ మంగళవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఇడి కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఇడిఅధికారులు నవదీప్‌ను ప్రశ్నించారు. నవదీప్‌కు ముగ్గురు నైజీరియన్లలో సంబంధాలున్నాయని ఆరోపణలు రావడం తెలిసిందే. ఇదే సమయంలో రాంచంద్ అనే వ్యక్తి నుంచి నవదీప్ డ్రగ్స్‌ను ఖరీదు చేసినట్లు అభియోగాలు రావడం విదితమే. ఈ అంశాలతో పాటు మనీలాండరింగ్ కోణంలోనూ ఇడి అధికారులు పది గంటల పాటు నవదీప్‌ను విచారించారు. విచారణ సందర్భంగా నవదీప్‌కు సంబంధించిన మూడు బ్యాంకు ఖాతాలతో పాటు ఫోన్‌లో వున్న వివరాలను, నంబర్లను ఇడి అధికారులు సేకరించారు. దీంతో పాటు గతంలో అతను నడిపిన పబ్‌కు సంబంధించిన వివరాలు, అప్పట్లో జరిగిన లావాదేవీలు, భాగస్వాముల వివరాలను ఇడి అధికారులు సేకరించారు. నైజీరియన్ల డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులతో పాటు మనీలాండరింగ్ కేసుల్లోనూ నిందితులగా వున్నట్లు తేలడం, వీరితో నవదీప్‌కు సంబంధాలు వున్నట్లు అభియోగాలు రావడంతో ఇడి విచారణకు ప్రాముఖ్యత ఏర్పడింది.




మంగళవారం మడకశిరలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న టిడిపి శ్రేణులు

# అభివృద్ధి నిల్.. అరాచకం ఫుల్


## కక్షసాధింపులే లక్ష్యంగా జగన్‌రెడ్డి నాలుగేళ్లపాలన: టిడిపి శ్రేణుల ధ్వజం

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ 28వ రోజుకుచేరిన దీక్షలు

**అమరావతి, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అభివృద్ధి ప్రజల జీవితాల్లో అభ్యున్నతి లేని ఏకైక రాష్ట్రంలా ఆంధ్రప్రదేశ్‌ను జగన్‌రెడ్డి తయారు చేశారని, నాలుగేళ్లుగా కక్షసాధింపులు, దాడులు, దౌర్జన్యాలతోనే జగన్‌రెడ్డి పాలన సాగిందని టిడిపి శ్రేణులు ధ్వజమెత్తారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో రూపాయి అవినీతి నిరూపించలేక జగన్‌రెడ్డి ఆపసోపాలు పడుతున్నారని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేయటం ముమ్మాటికీ కక్షసాధింపే అని అన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని లక్షలకోట్లు దోచుకు తిన్న జగన్‌రెడ్డి అందరూ తనలాగే వ్యవహరిస్తారని అనుకోవటం సిగ్గుచేటని టిడిపి శ్రేణులు హోరెత్తించారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ 28వ రోజున రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో బయటకు రావాలని కోరుకుంటూ పూజలు చేశారు. ఏలూరు జిల్లా జికొత్తపల్లిలో గోపాలపురం పార్టీ ఇన్‌చార్జి, మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో శాంతియుత ఆందోళన చేపట్టారు.. రేపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగు యువత ఆధ్వర్యంలో మోర్తోట ముక్తేశ్వర ఆలయం వద్ద కృష్ణానదిలో జలదీపక్ష చేపట్టారు.. దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం అప్పనవీడులో చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆభయ ఆంజనేయస్వామి వారికి పూజలు చేశారు. అనంతరం 'బాబుతో నేను' కరపత్రాలను అందజేశారు. శృంగవరపుకోట నియోజకవర్గం లక్కవరపుకోట మండలం, ఖాసాపేటలో కోళ్ల లలితకుమారి ఆధ్వర్యంలో బంగారమ్మతల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేవారు.. యలమంచిలి ≫2

# కృష్ణా జలాలపై పోరాడాలని సూచించిన చంద్రబాబు

- బాబును జైల్లో పెట్టి బలహీన పరచాలనే జగన్ కుట్ర
- కక్షతోనే ఆయనపై అక్రమ కేసులు పెట్టారు
- జైల్లో చంద్రబాబుతో ములాఖత్ అనంతరం పిఏసి కమిటి చైర్మన్ పయ్యావుల కేశవ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 10, ప్రభాతవార్త:** సాగునీటి ప్రాజెక్టులను, సాగునీటి రంగాన్ని ఈ ప్రభుత్వం నాశనం చేసో్తందన్న దానిపైనే చంద్రబాబు బాధపడుతున్నారని టిడిపి ఎమ్మెల్యే పిఎసి కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. కృష్ణా జలాల అంశంలో ప్రభుత్వ విధానంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరగనుందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేసినట్లు పయ్యావుల కేశవ్ చెప్పారు. ఎపి తెలంగాణా రాష్ట్రాలకు కృష్ణా జలాల కేటాయింపుల పునం సమీక్ష అంశంపై పార్టీ గట్టి్టగా పోరాడాలని చంద్రబాబు సూచించారని కేశవ్ తెలిపారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబుతో నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి, పయ్యావుల కేశవ్ మంగళవారం సాయంత్రం 4గంటలకు ములాఖత్ అయ్యారు. అనంతరం కారాగారం బయట పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. జైల్లో ఉన్న చంద్రబాబును కళ్లెదురుగా చూడగానే బాదేసిందని చేయని తప్పుకు శిక్ష అనుభవించడం విన్నాను కానీ ఇప్పుడు కళ్లారా చూశాను. శిఖరం లాంటి వ్యక్తిని అలా చూసే సరికి బాధ కలిగిందన్నారు. కలిసిన వెంటనే క్షేమ సమాచారం, తన పరిస్థితి గురించి కాకుండా కృష్ణా జిల్లాల అంశంపై చంద్రబాబు మాట్లాడారని జైల్లో పెట్టి చంద్రబాబును వీక్ చేయాలి అని జగన్ పన్నాగం ఫలించలేదని ప్రస్తావించిన అంశాలు చూసిన తర్వాత అనిపించిందన్నారు. కృష్ణా జలాలపై పార్టీ యంత్రాంగం గట్టి పోరాటం చేయాలని అలసత్వం చేయకూడదని చంద్రబాబు చెప్పారని పార్టీ నేతలు ఎందుకు మీరు చొరవ చూపలేదని చంద్రబాబు ప్రశ్నించారన్నారు. కృష్ణా జలాలఅంశం ప్రజలు, రాష్ట్రానికి తీవ్రమైన నష్టం కలిగించేచర్య అని చంద్రబాబు అన్నారని తెలిపారు. కృష్ణా జలాల సమస్యలపై పార్టీ దృష్టి పెట్టాలని సూచించారని చంద్రబాబు తన మంచి చెడ్డల గురించి కాకుండా ప్రజల కోసం ఆయన మాటలు, ఆలోచనలు సాగుతున్నాయంటే మానసికంగా ఎంత దృఢంగా ఉన్నారో అర్థమవుతోందని, జైల్లో పెట్టి ప్రత్యర్థులు రాజకీయంగా, మానసికంగా దెబ్బకొట్టాలని చూసినా చంద్రబాబు బలంగా తయారయ్యారని, రాష్ట్రంలో జరిగే పరిస్థితులను చంద్రబాబు అడిగి తెల్సుకుంటున్నారని, పార్టీకి కూడా దిశా నిర్దేశంతో పాటు ప్రజల సమస్యలపై పోరాడం ఆపొద్దని చెప్పారని, నన్ను జైల్లో పెడితే పెట్టారు కానీ ప్రజల సమస్యలపైనే మీ పోరాటం ఉండాలని సూచించారన్నారు.

చంద్రబాబు తనపై కేసుల గురించి ఆందోళన చెందడం లేదని రేపు కాకపోతే మరొకరోజైనా బయటకు వస్తానన్న ఆలోచనలో ఉన్నారని పార్టీ, రాష్ట్రం అనే ఆలోచనలోనే చంద్రబాబులో ఉన్న కాన్ఫిడెంట్ చూశాక మాలోనూ ధైర్యం వచ్చిందని కేశవ్ తెలిపారు. రాయలసీమ నుండి ఉత్తరాంధ్ర వరకూ ఏ ప్రాజెక్టునూ ఈ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లలేదని ఈ విషయంలో చంద్రబాబు పోరాడుతుంటే అరెస్టు చేశారని పయ్యావుల కేశవ్ అన్నారు. చంద్రబాబు పోరాటానికి వస్తున్న ప్రజా స్పందన చూసి అంగళ్లలో ≫2

జనవరిలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు 3లో



మంగళవారం న్యూఢిల్లీలోని ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియంలో ఆసియన్ గేమ్స్ పతక విజేతలతో ప్రధాని మోదీ

# శిశుసంక్షేమానికి పెద్దపీట

>> వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. సొంత భవనాల్లోనే కాకుండా అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీల్లో కూడా కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు కార్యచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీల పిల్లల ఆరోగ్య పరిస్థితులపై విలేజ్ క్లినిక్కుల ద్వారా, ఆశా వర్కర్లు ద్వారా వైద్యాధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ సచివాలయంలోని సంక్షేమ సహాయక కార్యదర్శి అంగన్‌వాడీల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలన్నారు. శరీరకంగా బలహీనంగా ఉన్న పిల్లలకు వైద్య సహాయమే కాకుండా, ఆ పిల్లకు పౌష్టికాహారం మరింత పెంపొందేలా తగి ఆలోచన చేయాలన్నారు. దీని వల్ల రక్తహీనత, శరీరక బలహీనతలను మొదటి దశలోనే నివారించే అవకాశం ఉంటుందన్నారు. అంగన్‌వాడీలపై సూపర్‌వైజర్లు పర్యవేక్షణ జియోట్యాగింగ్ చేయాలన్నారు. స్త్రీల్లో అధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను అరికట్టాల్సి వుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి విశేష ప్రచారం జరుగాల్సిఉందన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ఈ పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలకు మంచి ఆహారాన్ని అందించడం, శుభ్రతపై నిర్దేశించిన విధి, విధానాలతో ఎస్‌ఓపీ బుక్ అందిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు వివరించారు. ఇందుకు సంబంధించిన వీడియోలను షేర్ చేస్తున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక కేంద్రాలుగా అభివృద్ది చేయడం. సంపూర్ణ పోషణ్ కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం జరుగాలన్నారు. తగిన ప్రచారంలేక. విషయం తెలియక ఈ కార్యక్రమాల వినియోగం తగ్గకూడదన్నారు. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని, వయస్సు, ఆరోగ్యంలో బలహీనంగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిఅన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారులొపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80 లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిఅన్నం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగుడ్డు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. స్త్రీ శిశు సంక్షేమాన్ని రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యతాంశంగా తీసుకుని పలు పథకాలు అమలు చేస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్ర కీలకమైందన్నారు. వ్యవసాయం, పాడితో సహా పలు రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం అధికంగా ఉందన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలన్నదే ఏపీ ప్రభుత్వం స్థిర నిశ్చయం అన్నారు.



తెలంగాణ సిఎం కెసిఆర్ సతీమణి శోభ మంగళవారం తిరుమలేశుని దర్శించిన చిత్రం

# స్కిల్‌స్కామ్‌లో బెయిల్‌పై విచారణకు న్యాయమూర్తి నిరాకరణ

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు తనకు స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌పై తక్షణ విచారణకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిరాకరించింది. స్కిల్ స్కామ్‌కేసులో పిటిషన్ ఇవ్వాలని కోరుతూ చంద్రబాబు విజయవాడ కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు. నెల రోజులకు పైగా చంద్రబాబు ఈ కేసులో రాజమండ్రి కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో కొనసాగుతున్నారు. కేసులో తనను నిందితునిగా అన్యాయంగా రాజకీయ కక్షలతో ఇరికించారని ఆయన ఎసిబి కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు సందర్భంలో ప్రస్తావించారు. ఈ పిటిషన్‌ను విచారించిన తరువాత సోమవారం ఎసిబి కోర్టు న్యాయమూర్తి డిస్మిస్ చేసారు. దాంతో ఆయన తరపున న్యాయవాదులు హైకోర్టు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. తక్షణం పిటిషన్‌పై విచారించి, బెయిల్ ఇవ్వాలని కోరారు.

విచారణకు న్యాయమూర్తి నిరాకరించారు. ఇంత అత్యవసరంగా విచారణ జరపాల్సిన అవసరం ఏముందని న్యాయమూర్తి చంద్రబాబు న్యాయవాదులను ప్రశ్నించారు. లంచ్‌మోషన్ పిటిషన్‌పై న్యాయమూర్తి నిరాకరించడంతో చంద్రబాబు బెయిల్ విషయమై రెగ్యూలర్ పిటిషన్ దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. బుధవారం ఈ కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని చంద్రబాబు న్యాయవాదులంటున్నారు.

# ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో విచారణాధికారి మార్పు

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు కీలకనిందితునిగా ఉన్న ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో కీలకమలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ఏపీసీఐడీ విచారణాధికారిని మార్పు చేసింది. ఆ మేరకు విజయవాడ ఎసిబి కోర్టులో సిఐడి పిటిషన్‌ను దాఖలు చేసింది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇన్నర్‌రింగ్‌రోడ్డు వ్యవహారంలో గుత్తేదారులకు, ఇతరులకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు పి, నారాయణ, నారా లోకేష్ సహకరించారనే అభియోగాలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి చంద్రబాబుపై పిటి వారెంటును సిఐడి విజయవాడ ఎసిబి కోర్టులో దాఖలు చేసింది.

ఈ రోజు పిటి వారెంటుపై విచారణ వాయిదా పడిన నేపథ్యంలో కేసు విచారణాధికారిగా ఉన్న డీఎస్‌పీ విజయ్‌భాస్కర్‌ను సిఐడి మార్పు చేసింది. ఆయన స్థానంలో ఏసీపీ జయరామరాజును నియమించింది.

ఈ విషయాన్ని సిఐడి విజయవాడ ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో వెల్లడించింది. ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో ఇప్పటికే మాజీ మంత్రి నారా లోకేష్‌ను సిఐడి విచారిస్తోంది.

# అరాచకం ఫుల్

>> నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలో మాజీ ఎమ్మెల్యే పప్పల చలపతిరావు, యలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రిలేదీక్ష చేపట్టారు.. కర్నూలుపట్టణం నందికొట్కూరు రోడ్డులో గల వరసిద్ధి వినాయకుని ఆలయంలో గౌరు చరిత వెంకటరెడ్డి దంపతులు పూజలు, అర్చన చేయించారు. రాజానగరంలో సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రత్యేక పూజలు చేశారు.. ఉంగుటూరు నియోజకవర్గ కేంద్రంలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రెడ్డి సూర్యచంద్రరావు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం దీక్షా శిబిరం నుంచి చల్లాలమ్మ గుడి వరకు పొర్లుదండాలు చేశారు. అనకాపల్లిలో పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వరనయంలో ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబికా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలోస్థానిక చర్చి, దర్గా, సాయిబాబా ఆలయంలోప్రత్యేక ప్రార్ధనలు, దువా, పూజలు చేపట్టారు. పీలేరు టౌన్ తిరుపతి రోడ్డు చౌడేశ్వరి దేవి ఆలయంలో మండల టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ముత్యాలంపాడు శివాలయంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ప్రత్యేక పూజలు చేశారు.. గుంతకల్లు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు వినాయకస్వామికి పూజలుచేయించి, వినూత్న రీతిలో ఆలయం చుట్టూ మోకాళ్లపై నడిచి, గుంజీలు తీస్తూ నిరసన తెలిపారు.. నరసన్నపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి దంపతులు మలగాం గ్రామంలోని చిన్నమ్మతల్లి, తూర్పు అమ్మతల్లి దేవతలకు సన్నాయి మేళాలతో పెద్దఎత్తున ఊరేగింపుగా వెళ్లి ముర్రాటలు సమర్పించి పూజలుచేశారు. తెనాలిలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో చిట్టిఆంజనేయస్వామి ఆలయంలో 'ప్రేయర్ బాబు' అనేకార్యక్రమంలో భాగంగా పూజానిర్వహించారు. మంత్రాలయం రాఘవేంద్రస్వామి ఆలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పూజలు జరిపించారు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు చేశారు. రామాలయం టి.నగర్ శ్రీబాల త్రిపురసుందరి అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో (జోడు గుళ్లో) రాజమండ్రి రూరల్‌ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పూజలు జరిపారు. అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కైకవోలు జీసస్ హోమ్ చర్చిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. మచిలీపట్నం నియోజకవర్గంలో రిలేనిరాహార దీక్ష చేపట్టారు. కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి పిపి ఫణికుమార్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల వెంకట కాంతారావు ఆధ్వరనయంలో నేతలు తలకిందులుగా నిలబడి నిరసన తెలిపారు.. మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వరనయంలో వడుసలమ్మదేవికి 101 కుండలతో పాదయాత్రగా వెళ్లి అభిషేకం చేశారు.

# సూచించిన చంద్రబాబు

>> అల్లర్లు సృష్టించి కేసు పెట్టారు. తర్వాత నంద్యాలలో వేరే కేసులో ఆయనను అరెస్టు చేశారని కేశవ్ అన్నారు. సాగునీటి రంగంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందడం వల్లే చంద్రబాబును కట్టడి చేయాలన్న ఆలోచనతో అక్రమంగా ప్రభుత్వం కేసులు పెట్టింది. టిడిపి నాయకత్వాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు. ఎన్నికలకు ఆరు నెలలకు ముందు కేసులుపెట్టడాన్నిచూస్తే సమస్యలు సృష్టించేందుకే అన్న భావన ప్రజల్లో ఉంది. వైఎసి నీడ్స్ జగన్ అని ప్రచారం మొదలు పెట్టారని ప్రజలు కూడా వై అనే అడుగుతున్నారని పయ్యావుల అన్నారు. పోలవరం ముంచినందుకు, జాబ్ కేలండర్ ఇవ్వనందుకు రైతులను మట్టిలో కలిపినందుకు సాగునీటి ప్రాజెక్టును నీర్వీర్యం చేసేందుకు వైఎసి నీడ్స్ జగన్‌అంటున్నారు అని ప్రశ్నించారు. ప్రజలు ఎపి హేట్స్ జగన్ అంటున్నారు. వైజగన్ అనే స్లోగన్‌ద్వారా తనపైతానే జగన్ అనుమాన పడుతున్నారని కేశవ్ అన్నారు. ప్రతిపక్ష నేతలపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి, అందర్నీ వాటిల్లో బిజి అయ్యేలా చేయడమే జగన్ లక్ష్యం అని కేశవ్ అన్నారు. చంద్రబాబు అరెస్టు తనకు తెలియదని జగన్ అంటే నమ్మడానికి చంటి బిడ్డలు కూడా సిద్ధంగా లేరని చంద్రబాబును ఎందుకు అరెస్టు చేశారో స్కూలు పిల్లాడ్ని అడిగినా కక్షతోనే చేశారని చెప్పాడని చంద్రబాబు లోపల ఉన్నా రాష్ట్రాన్ని నడిపించగలడన్న నమ్మకం జగన్‌లో ఉంది. పవన్ కళ్యాణ్ పైనా మానసిక దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. జైల్లో చంద్రబాబు భద్రతపై చర్యలు తీసుకోవాలి. దీనిపై కేంద్రాన్ని, న్యాయస్థానాన్ని కోరతామని పయ్యావుల కేశవ్ అన్నారు.

# విచారణవాయిదా

>> చేసారు. అయితే ఈ పిటిషన్‌ను తక్షణం విచారించేందుకు న్యాయమూర్తి నిరాకరించారు. దీంతో ఆయన తరపు న్యాయవాదులు రెగ్యూలర్ పిటిషన్‌ను దాఖలు చేస్తున్నట్లు సమాచారం! చంద్రబాబు పిటి వారెంట్లుపై ఎసిబి కోర్టు ఉదయం 11గంటల తరువాతే విచారణ చేపడుతుందని సమాచారం.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:10/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 341925
2nd Prize Rs.7000/- 69497
3rd Prize Rs.3500/-
14981 24878 25593 46848 60172
61402 72740 73728 83493 85399
4th Prize Rs.200/-
1273 1655 2158 4043 4594 5254 5455
5794 7395 9801
5th Prize Rs.100/-
1146 1303 1731 1837 4226 4231 6125
6361 8347 9698
6th Prize Rs.50/-
0092 2087 4021 5194 6895 8252 9261
0276 2120 4042 5469 6933 8255 9263
0594 2127 4102 5524 6955 8439 9352
0708 2514 4109 5624 7116 8485 9518
0904 2713 4249 5696 7119 8496 9589
0918 2765 4330 5828 7138 8514 9635
0958 2816 4452 5999 7171 8630 9735
1056 2892 4752 6056 7452 8695 9771
1109 2991 4755 6107 7463 8751 9775
1261 3048 4848 6164 7495 8777 9778
1315 3049 4854 6181 7571 8808
1485 3131 4961 6440 7595 8960
1736 3586 4988 6759 7635 9116
1833 3773 5001 6861 7711 9118
1863 3947 5004 6881 8226 9189

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 736859
2nd Prize Rs.7000/- 00569
3rd Prize Rs.3500/-
17271 29528 30066 39777 41670
70821 74901 95359 95427 98540
4th Prize Rs.200/-
2819 5266 5344 5399 5743 7083 7094
8519 9234 9856
5th Prize Rs.100/-
2504 6464 6598 6702 6988 8307 8383
8786 9405 9888
6th Prize Rs.50/-
0187 1779 3601 5009 6958 8154 8687
0305 1816 3624 5141 6966 8213 8885
0333 1831 3732 5318 6971 8220 9261
0420 1861 3867 5328 6973 8251 9318
0426 1906 3940 5474 7244 8342 9383
0439 2016 3999 5561 7419 8377 9410
0680 2382 4031 5614 7497 8380 9713
0772 2401 4052 5950 7498 8415 9728
0853 2443 4147 5988 7507 8449 9769
0885 2640 4234 6216 7817 8487 9816
0912 2761 4266 6489 7818 8503
1035 2817 4518 6563 7843 8505
1374 2931 4560 6581 7870 8510
1394 3119 4647 6735 7986 8647
1695 3481 4669 6859 8109 8684

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:10/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 817304
2nd Prize Rs.7000/- 86439
3rd Prize Rs.3500/-
00164 13462 19297 19662 28624
34534 37054 37978 73102 82860
4th Prize Rs.200/-
5641 5766 5788 5844 6917 7125 7175
7817 8478 9336
5th Prize Rs.100/-
2210 3192 4236 4335 7203 8600 8647
8852 9083 9835
6th Prize Rs.50/-
0029 1278 2680 3648 5549 7694 9136
0187 1285 2797 3929 5563 7821 9298
0321 1355 2806 3941 5812 7872 9395
0325 1389 3020 4059 5825 7964 9543
0362 1416 3036 4133 5852 8258 9563
0458 1448 3092 4190 6105 8272 9594
0516 1646 3151 4412 6155 8324 9622
0731 2058 3266 4417 6364 8447 9644
0813 2074 3295 4508 6442 8494 9848
0909 2125 3344 4778 6600 8519 9922
1093 2138 3394 4786 6887 8676
1179 2312 3459 4800 7123 8970
1216 2417 3501 4827 7172 8996
1238 2421 3582 5049 7204 9081
1275 2530 3630 5291 7272 9093

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 153896
2nd Prize Rs.7000/- 29023
3rd Prize Rs.3500/-
29645 33236 41782 61147 62767
70282 76034 80079 84192 92019
4th Prize Rs.200/-
0343 0745 1771 1815 2243 3228 4285
8082 8710 9943
5th Prize Rs.100/-
0152 0276 0831 1035 2630 6218 6552
7818 7981 9387
6th Prize Rs.50/-
0004 1592 2833 3593 5272 6938 8400
0104 1615 2836 3679 5295 6993 8650
0197 1632 3003 3790 5308 7105 8793
0246 1662 3021 3813 5668 7156 8810
0291 1836 3072 3900 5911 7196 8997
0349 1933 3141 4077 6219 7199 9134
0447 2058 3159 4125 6250 7338 9349
0781 2122 3218 4138 6315 7396 9489
0932 2277 3300 4407 6323 7439 9852
1006 2364 3323 4463 6400 7518 9882
1074 2382 3339 4546 6447 7785
1236 2465 3469 4873 6460 7858
1277 2504 3489 5007 6573 7954
1563 2637 3523 5134 6696 8001
1580 2832 3586 5240 6744 8090

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:10/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 987139
2nd Prize Rs.7000/- 38363
3rd Prize Rs.3500/-
06047 35724 41284 50923 63391
67069 73736 81498 90305 95681
4th Prize Rs.200/-
2931 3987 4970 5017 5566 5819 6021
9491 9586 9874
5th Prize Rs.100/-
1662 1703 2585 3405 4618 5611 6206
6895 7864 9725
6th Prize Rs.50/-
0079 1526 3187 4751 6422 7823 9546
0363 1597 3224 4812 6671 7828 9582
0552 1793 3320 5022 6827 7839 9599
0594 1872 3723 5120 7198 7895 9613
0740 1927 3827 5166 7222 8033 9674
0793 2017 3902 5510 7228 8105 9702
0832 2240 4073 5548 7241 8187 9735
0851 2280 4145 5640 7486 8200 9814
0853 2575 4366 5737 7499 8449 9877
0910 2663 4538 5756 7502 8537 9996
1089 2805 4612 5765 7596 8560
1236 2842 4630 6080 7690 9121
1266 2923 4643 6230 7725 9162
1328 2943 4664 6328 7728 9213
1422 3042 4673 6365 7768 9352

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 193446
2nd Prize Rs.7000/- 96437
3rd Prize Rs.3500/-
17288 24034 28107 28484 44025
71651 71787 79740 96653 98149
4th Prize Rs.200/-
0626 1872 2818 3813 4802 5537 6815
7662 8652 9906
5th Prize Rs.100/-
1288 1574 2354 2637 3318 5457 6051
6975 7237 8770
6th Prize Rs.50/-
0015 1510 3420 4527 5909 7156 8885
0019 1708 3608 4536 6047 7158 9131
0154 1980 3739 4580 6054 7208 9277
0278 2006 3757 4634 6063 7224 9313
0355 2196 3771 4711 6124 7247 9346
0405 2225 3810 4728 6176 7499 9366
0477 2296 3866 4826 6281 7513 9397
0540 2597 3894 5271 6336 7688 9525
0704 2629 3898 5511 6342 7925 9542
1095 2705 3996 5533 6384 7960 9998
1118 2814 4002 5547 6387 8115
1123 2866 4089 5740 6439 8131
1152 3018 4189 5753 6602 8319
1242 3382 4366 5805 6765 8426
1503 3389 4493 5907 6985 8521

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:10/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 164713
2nd Prize Rs.7000/- 83307
3rd Prize Rs.3500/-
00627 09225 13368 32898 43967
45891 60685 87916 97367 97379
4th Prize Rs.200/-
1104 2302 2928 3329 3366 3774 3996
5793 6510 6549
5th Prize Rs.100/-
0330 2723 6104 6702 6710 7130 8277
8670 9247 9472
6th Prize Rs.50/-
0036 1689 3769 5161 6340 7266 9248
0335 1806 3851 5253 6406 7568 9311
0453 1890 4020 5269 6416 7702 9329
0481 2142 4071 5369 6579 7729 9334
0619 2189 4072 5371 6734 7738 9640
0620 2199 4298 5485 6752 7743 9658
0658 2578 4394 5540 6874 8038 9734
0666 2594 4442 5744 6955 8090 9791
0683 2688 4633 5777 6972 8167 9801
0816 2794 4799 5780 6978 8225 9983
0843 2878 4807 5849 7021 8524
1004 3071 4875 5934 7040 8625
1255 3218 4959 6150 7141 8747
1269 3287 5072 6152 7218 8805
1356 3613 5113 6254 7224 9191

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 258336
2nd Prize Rs.7000/- 86261
3rd Prize Rs.3500/-
00125 27007 28848 33146 42971
48559 52111 73569 74592 74956
4th Prize Rs.200/-
2150 2670 2842 4206 4906 5198 7503
7956 9210 9884
5th Prize Rs.100/-
1303 1781 1792 1980 2702 3451 6643
7063 7954 9924
6th Prize Rs.50/-
0106 1544 3536 4808 6133 7160 8681
0279 1705 3623 4886 6183 7210 8823
0314 1810 3768 4888 6207 7211 8850
0409 1870 3774 4946 6227 7310 8879
0584 1933 3795 5007 6270 7349 8918
0781 1959 3953 5147 6312 7486 9165
0794 2239 4056 5430 6379 7645 9377
0839 2350 4175 5448 6403 7744 9410
0911 2353 4250 5527 6409 7790 9587
1027 2502 4414 5541 6461 7944 9747
1028 2661 4446 5553 6558 8060
1075 2836 4546 5864 6597 8093
1097 2948 4579 5895 6664 8224
1197 2954 4634 5954 6668 8339
1247 3450 4642 6081 6930 8500

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:10/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 523628
2nd Prize Rs.7000/- 73406
3rd Prize Rs.3500/-
00843 13142 13465 27222 34803
46355 73015 78323 79397 83220
4th Prize Rs.200/-
2332 3373 4238 5346 5385 6324 6376
6699 7344 9939
5th Prize Rs.100/-
2513 3098 3597 5743 5986 7229 7409
8117 9823 9969
6th Prize Rs.50/-
0099 1294 2709 4021 5404 7310 9139
0106 1322 2758 4127 5414 7342 9266
0308 1396 2792 4148 5446 7478 9442
0351 1556 2858 4292 5505 7677 9488
0391 1566 2986 4303 5673 7710 9569
0478 1784 3031 4314 5757 8017 9590
0527 1878 3071 4384 5942 8272 9607
0582 2075 3160 4423 5972 8281 9642
0614 2124 3266 4469 6013 8451 9678
0656 2176 3378 4680 6358 8498 9960
0905 2180 3474 5077 6623 8577
0950 2301 3659 5184 6688 8583
0995 2409 3661 5219 7128 8686
1053 2443 3687 5319 7137 9006
1115 2664 3792 5387 7260 9033

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 335909
2nd Prize Rs.7000/- 45318
3rd Prize Rs.3500/-
06528 14896 21635 28478 32164
49733 54608 84397 87329 89188
4th Prize Rs.200/-
0747 1675 4182 5384 5676 6091 6123
6427 9205 9292
5th Prize Rs.100/-
3430 3600 4308 4543 4811 5441 5860
7148 8531 9933
6th Prize Rs.50/-
0246 1475 2886 4508 5535 7558 9141
0416 1656 2904 4720 5638 7599 9166
0477 1830 3447 4728 5722 7649 9171
0621 1879 3570 4797 5808 7796 9315
0704 1935 3613 4876 5834 7871 9651
0733 2106 3784 4882 5991 8200 9714
0776 2159 3884 4897 6074 8284 9844
0831 2194 4098 4985 6335 8302 9965
0866 2301 4101 5124 6339 8545 9966
1041 2392 4147 5137 6350 8605 9995
1079 2469 4260 5305 6367 8615
1161 2473 4267 5385 6447 8620
1229 2533 4307 5402 6482 8683
1357 2763 4468 5497 7041 8705
1366 2878 4495 5507 7247 9066

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:10/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 237938
2nd Prize Rs.7000/- 61713
3rd Prize Rs.3500/-
26338 26415 37550 48462 48987
59379 72604 94282 94666 94972
4th Prize Rs.200/-
0494 2072 3757 3865 3901 4725 5742
6950 7389 9071
5th Prize Rs.100/-
0415 2213 2557 3485 3638 5280 5776
7074 8175 9972
6th Prize Rs.50/-
0047 1644 3405 4590 6095 7756 8969
0167 1738 3482 4901 6259 7811 9092
0253 1810 3501 4986 6364 7842 9161
0267 2091 3609 5131 6397 7861 9369
0435 2394 3648 5154 6541 8007 9387
0486 2443 3669 5174 6710 8021 9389
0634 2688 3849 5208 6794 8103 9445
0678 2877 3869 5428 7012 8277 9746
0731 2882 3950 5617 7155 8416 9900
0941 2908 4290 5634 7171 8441 9946
1093 2944 4306 5637 7213 8569
1122 3021 4325 5809 7390 8636
1428 3142 4359 5946 7718 8695
1496 3198 4411 5949 7730 8815
1628 3330 4529 5973 7745 8875

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 725305
2nd Prize Rs.7000/- 58204
3rd Prize Rs.3500/-
14692 25583 36851 47741 58703
69599 71402 71977 82756 93528
4th Prize Rs.200/-
0163 1863 3304 6284 6735 6922 7633
7716 8213 8988
5th Prize Rs.100/-
0170 1605 2866 3036 3229 4838 4853
5356 7950 8763
6th Prize Rs.50/-
0007 1175 2587 4300 5282 7302 8927
0162 1300 2593 4392 5464 7308 9157
0256 1314 2663 4395 5503 7358 9290
0335 1362 2721 4530 5512 7394 9310
0553 1396 2856 4537 5795 7470 9390
0625 1464 2861 4546 5834 7654 9576
0659 1499 2911 4601 6434 7724 9626
0686 1666 2924 4670 6469 7737 9710
0703 1755 3223 4945 6678 7768 9973
0788 1776 3636 5126 6683 7859 9991
0881 1827 3740 5134 6848 8166
0964 1877 3819 5181 7066 8182
1066 1898 3856 5213 7092 8401
1115 2348 4005 5248 7097 8474
1151 2516 4226 5271 7128 8584

# లోకేష్‌ను ప్రశ్నించిన ఇడి

>> ఉన్నారు., ఈ కేసులో ఆయన అలైన్‌మెంట్‌లో మార్పు అనే అంశంలో ముందస్తు సమారం కలిగి ఉన్నారనేది అభియోగాల్లో ఒక్కటి, అందుకే ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసం హెరిటేజ్ ఫుడ్స్‌కు భూములు కొనుగోలు వ్యవహారం సాధించారని సీఐడీ అభియోగిస్తు ంది. నేటి విచారణలో మొత్తం 49 ప్రశ్నలకు సీఐడీ అధికారులకు నారా లోకేష్ నుంచి బదులు తెలుసుకునే ప్రయత్నం చేసారు. పెద కాకాని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్‌ల ఆధారంగా నారా లోకేష్‌ను సిఐడి అధికారులు ప్రశ్నించారు. ఏ-1 నిందితునిగా ఉన్న చంద్రబాబు ఉంచి రింగ్‌రోడ్డు ఆలైన్మెంట్‌లో మార్పు సమాచారం మీకుందా అని సిఐడి లోకేష్‌ను ప్రశ్నించిన సందర్భంలో అధికారులపై మండిపడినట్లు చెబుతున్నారు. లేని ఇన్నర్ రింగ్ రోడ్డు గురించి ఎందుకు తనని ప్రశ్నిస్తున్నారని లోకేష్ సీఐడీ అధికారులను ఎదురు ప్రశ్నించడంతో వారు కొన్ని డాక్యుమెంట్లు ఆయన ముందుంచారంటున్నారు. లింగమనేని రమేష్‌తో ఉన్న సంబంధాలు, మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరు పరిసరాల్లో భూములు ఎందుకు కొనుగోలు చేసారని సిఐడి ప్రశ్నించింది. నారా లోకేష్ సిఐడి ప్రశ్నలన్నింటికి దాదాపు తమకు తెలియదని స్పష్టం చేసినట్లు సమాచారం. నిజానికి లోకేష్‌ను సీఐడీ ఈ నెల 4 విచారించాల్సి ఉంది. ఆ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేసింది. హెరిటేజ్‌తో సహా అనేక డాక్యేమెంట్లు అడిగింది. దాంతో ఆయన హైకోర్టును ఆశ్రయించడంతో లోకేష్‌ను అరెస్ట్ చేయవద్దని, ఆయనను నేడు(10న) విచారించాలని ఎటువంటి డాక్యుమెంట్లు కోసం ఆయనను వత్తిడి చేయవద్దని ఆదే శించింది. విచారణ సమయంలో లోకేష్ న్యాయవాదిని అనుమతించాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ రోజు లోకేష్ విచారణకు హాజరయ్యారు. ఆయనను బుధవారం కుడా విచారణకు హాజరు కావాలని సీఐడీ నోటీసు ఇచ్చింది.

**భయపడను,నా పై కక్షసాదింపుతోనే కేసు**

సిఐడి విచారణ అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో 41ఏ సీర్పీసీ కింద తనకు నోటీసులను గత నెల30న ఇచ్చిందన్నారు. ఈ నెల 4న వారు విచారణకు రమ్మన్నారు. హైకోర్టు ఆదేశాలను అనుసరించి విచారణకు హాజరయ్యానన్నారు. ఈ విచారణలో ఇన్నర్‌రింగ్ రోడ్డుతో సంబంధంలేని అనేక ప్రశ్నలు సీఐడీ అధికారులు అడిగారన్నారు. ఇన్నర్‌రింగ్‌రోడ్డుకు సంబంధం లేని అనేక ప్రశ్నలు అడిగారు. కేవలం కక్షసాధింపు చర్యగా సీఐడీ ఈ కేసు పెట్టిందన్నారు. బుధవారం తాను పనులతో బీజీగా ఉంటానని చెప్పినా, మళ్లీ విచారణకు రమ్మందన్నారు. కచ్చితంగా విచారణకు హాజరవుతానన్నారు. తనపై తప్పుడు కేసులు పెడితే భయపడను అన్నారు .ఐఆర్ఆర్ కేసులో తనను రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఇరికించారన్నారు.

# దిగ్బంధంలో గాజా

>> అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్ష భవనం వైట్ హౌస్, న్యూయార్క్‌లోని ది ఎంపైర్ స్టేట్ బిల్డింగ్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అధికారికి నివాసం 10 డౌనింగ్ స్ట్రీట్, యూకె పార్లమెంట్ ది ప్యాలెస్ ఆఫ్ వెస్ట్ మినిస్టర్, ఫ్రాన్స్‌లోని ప్రఖ్యాత ఈఫిల్ టవర్, ఆస్ట్రేలియాలోని సిడ్నీ ఒపెరా హౌస్ సహా చారిత్రక కట్టడాలపై ఇజ్రాయెల్ జెండాను, ఆ దేశ జెండా రంగులైన నీలం, తెలుపు వర్ణాలను ప్రదర్శించారు.

**ఇజ్రాయెల్ ప్రధానితో ఫోన్‌లో మాట్లాడిన మోడీ**

హమాస్‌తో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు భారత్ అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని ఆ దేశ ప్రధానమంత్రి నెతన్యాహుకు హామీ ఇచ్చానని ప్రధాని మోడీ అన్నారు. ఉగ్రవాదాన్ని అన్నిరకాలుగా భారతదేశం ఖండిస్తుందని మోడీ నొక్కి చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో భారతదేశ ప్రజలు ఇజ్రాయెల్‌కి అండగా నిలబడతారన్నారు. అన్ని విధాలుగా భారతదేశం ఉగ్రవాదాన్ని నిస్సందేహంగా ఖండిస్తుందని ప్రధాని మోడీ ట్విటర్ మాధ్యమంగా రాసుకొచ్చారు. అమెరికా, యునైటెడ్ కింగ్‌డ్, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ దేశాలు ఇజ్రాయెల్‌కు తమ మద్దతు తెలియజేస్తూ హమాస్ ఉగ్రవాద చర్యల్ని ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో ప్రధాని మోడీకి ఇజ్రాయెల్ నుండి ఫోన్ కాల్ వచ్చిందన్నారు. ఇజ్రాయెల్‌తో పాటు పాలస్తీనాకు భారత్ మిత్రదేశమని, ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించడంలో సహాయం చేయడానికి తప్పనిసరిగా ముందుకు రావాలని భారత్‌లోని పాలస్తీనా రాయబారి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంతో మోడీ, నెతన్యాహు మధ్య జరిగిన సంభాషణ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పాలస్తీనా విషయంలో భారత్ నుంచి ఎలాంటి స్పందనలేదు. హమాస్ దాడిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచింది.

## వారం - వర్జ్యం

తేది : 11-10-2023, బుధవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
ద్వాదశి సా.5.37, మఖ ఉ.8.45,
వ.సా.5.42-7.29
దు.ఉ.11.30-12.17
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మంచి సమాచారం అందుకుంటారు.

**వృషభం :** ఉన్నత స్థాయి వ్యక్తులతో స్నేహాలు మరింత బలపరచుకునే యత్నాలు చేస్తారు.

**మిథునం :** నేర్పుగా వ్యవహరించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. మిత్రబృందాలతో చర్చలు సాగిస్తారు.

**కర్కాటకం :** భవిష్యత్తు బంగారు బాటగా కనబడుతుంది. శ్రమకు అదృష్టం తోడవుతుంది

**సింహం :** ఇంటిలోని పెద్దలకు కావలసిన అవసరాలు సకాలంలో తీర్చి మానసిక ప్రశాంతతను పొందుతారు.

**కన్య :** నూతన వ్యక్తులతో పరిచయాలు దీర్ఘకాలిక మిత్రత్వానికి దారి తీస్తాయి.

**తుల :** నిపుణుల సలహాలు పాటించి లాభపడతారు. సన్నిహితుల నుండి మానసిక ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం :** శ్రమకు తగిన ప్రతిఫలాలను అందుకుంటారు. శుభవార్తలు అందుకుంటారు.

**ధనుస్సు :** మంచి మాటతీరుతో పదుగురి మెప్పును పొందుతారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం :** పుస్తక పఠనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం :** సౌందర్య సాధకాల పట్ల ఆకర్షితులవుతారు. నూతన ఉద్యోగ ప్రయత్నాలు చేస్తారు.

**మీనం :** వినోద కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జనవరిలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు

## ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహణ

## ప్రధాన వేదిక, నాలుగు ఉప వేదికలపై తెలుగు వైభవ ప్రక్రియలు

## రాజమహేంద్రవరంలో 25 శకటాలతో శోభాయాత్ర

## ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు వెల్లడి



మంగళవారం రాజమహేంద్రవరంలో అంతర్జాతీయ తెలుగు మహాసభల పోస్టర్ విడుదల చేస్తున్న డా. గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు తదతరులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆద్వర్యంలో శ్రీ రాజరాజ నరేంద్రులవారి పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాల నీరాజనంగా వచ్చే ఏడాది జనవరి 5,6,7 తేదీలలో 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ (గైట్) ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ మూడు రోజులు ఉదయం గం: 8:30ల నుండి మహాసభలు కొనసాగుతాయని ఆంధ్ర సారస్వత పరిషత్ అద్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు కె.వి.వి. సత్యనారాయణరాజు (చైతన్యరాజు), పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప ధవేజీలు మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు.

రాజరాజనరేంద్రుడు పట్టాభిషిక్తుడై వేయ్యేళ్ళు పూర్తికావడం, నన్నయ్య తెలుగులో భారత రచన చేయడం నేపథ్యంలో అమ్మభాష తెలుగుభాషా వికాసం కోసం మూడు రోజులు పాటు తెలుగు మహా సభలు నిర్వహిస్తున్నట్లు చైతన్యరాజు తెలిపారు. ప్రధాన వేదికతో పాటు మరో నాలుగు ఉప వేదికలపై వివిద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రోజుకు 40 వేల మంది చొప్పున మూడు రోజుల్లో సుమారు లక్ష మంది ఈ మహాసభల్లో పాల్గొని తెలుగుభాష పట్ల మమకారాన్ని చాటి చెబుతారని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండా మహాసభల సాంస్కృతిక, సాహితీ వేదికల నిర్వాహణ జరుగుతుందని తెలిపారు. వెయ్యేళ్ల వైభవాన్ని చాటిచెప్పేలా నిర్వహించే అరుదైన అవకాశం మన తరానికి వచ్చినందుకు ఆనందించాలని ఆయన చెబుతూ అందుకే ఈ ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని చైతన్యరాజు కోరారు. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2022లో భీమవరంలో తొలి అంతర్జాతీయ తెలుగు మహాసభలు ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహించిందని, రెండవ మహా సభలు గైట్‌లో నిర్వహించడానికి చైతన్యరాజు ముందుకురావడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్ర మేవ జయతే అన్న నినాదంతో తెలుగుభాషలోని సుమారు 25 సాహితీ ప్రక్రియలపై ప్రముఖులతో సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వేలాదిమంది విద్యార్థులు తెలుగు సంస్కృతి, భారతీయతలపై సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు, జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులు, పీఠాధిపతులు, చలనచిత్ర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పత్రికా సంపాధకులు, ప్రచురణ కర్తలు అతిధులుగా రానున్నట్లు గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు తీర్థయాత్రకు వచ్చిన అనుభూతి కలిగించేలా ఒక ప్రధాన వేదిక, నాలుగు ఉప వేదికలపై ఆ మూడు రోజులూ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన చెప్పారు. గ్రంధాలు, ఆయుర్వేద, మిల్లెట్స్, కొండపల్లి, లేపాక్షి, ఏటికొప్పాక కళలు, తెలుగు వైభవం చిత్రప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోది, చిలక జోస్యం చెప్పేవాళ్ల దగ్గరనుండి అన్ని రకాల తెలుగు సంప్రదాయ కళలకు పెద్దపీట వేస్తామని గజల్ శ్రీనివాస్ తెలిపారు. సుమారు 70 దేశాలనుండి ప్రతినిధులు హాజరయే అవకాశం ఉందని, అలాగే రాష్ట్రేతర తెలుగు సంఘాలవారిని కూడా ఆహ్వానిస్తున్నామన్నారు. శ్రీ రాజరాజ నరేంద్రుల వారి పట్టాభిషేక సహస్రాబ్ది సందర్భంగా తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలతో వేయి కవితలతో వేయి మంది కవులతో సహస్ర కవితా నీరాజనం ఇవ్వనున్నామని నిర్వాహకులు తెలిపారు.

సదస్సులు, కవిసమ్మేళనాలతో కలిపి పాల్గొనేవారు 3 వేల మంది, సాంస్కృతిక కార్యక్రమాలు15 వేల మంది వీక్షించే సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. వివిధ సంస్థానాల ప్రతినిధులను ఆహ్వానించి పూర్ణకుంభ పురస్కారాలతో సత్కరించనున్నట్లు తెలిపారు. జనవరి 2న రాజమహేంద్రవరంలో 25 శకటాలతో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. మొత్తం మీద తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి ముందే వచ్చిందా అన్నట్లు తెలుగు మహాసభలు సందడి చేయనున్నాయని ఆయన విశ్లేషించారు. త్వరలో తెలుగు మహాసభలు 2024 వెబ్సైట్ కూడా ప్రారంభమవుతుందని గజల్ శ్రీనివాస్ తెలిపారు. రెడ్డప్ప ధవేజీ మాట్లాడుతూ 1943లో నెలకొల్పిన ఆంధ్ర సారస్వత పరిషత్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుభాషా వికాశానికి విశేషంగా కృషి చేసిందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణా సారస్వత పరిషత్ ఏర్పడడంతో ఆంధ్రప్రదేశ్‌కు సంబందించి గజల్ శ్రీనివాస్ ముందుకొచ్చి ఆంధ్ర సారస్వత పరిషత్ పునరుద్ధరించి 2017 నుండి వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కరోనా సమయంలో జూమ్ ద్వారా కవితల పోటీలు వంటివి నిర్వహించినట్లు తెలిపారు. పరిషత్ ఉపాధ్యక్షులు కడిమెళ్ళ వరప్రసాద్ మాట్లాడుతూ చంటిపిల్లాడి దగ్గరనుంచి మహాకావ్యం రాసే పండితుని వరకు అందరికీ బాషే ముఖ్యమని, బాషే లేకుంటే ఏదీ సాధ్యం కాదన్నారు. రాజరాజనరేంద్రుడు, నన్నయ్యలు లేకుంటే తెలుగుబాష ఇంతగా వృద్ధి చెందేదికాదన్నారు. ఏ భాషకు లేని పద్య ప్రక్రియ తెలుగుభాష సొంతమన్నారు.

తీయనైన, మదురమైన తెలుగుబాషను సుసంపన్నం చేసుకోవడానికి అందరం కృషిచేయా లన్నారు. అనంతరం తెలుగు మహాసభల పోస్టర్లను విడుదల చేసారు.

మహాసభల సమన్వయకర్తలైన ప్రిన్సిపాల్ శర్మ, కేశిరాజు రాంప్రసాద్, బాబూశ్రీ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సిఎం కేసిఆర్ సతీమణి శోభకు శ్రీకాళహస్తీశ్వరుని క్యాలండర్‌ను అందిస్తున్న ఎంఎల్ఏ సతీమణి, కుమార్తె.

# శివయ్యసేవలో కెసిఆర్ సతీమణి

**శ్రీకాళహస్తి, అక్టోబరు 10 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ సతీమణి కల్వ కుంట శోభరావు పూజలు జరిపించుకున్నారు. ఆమెకు ప్రోటోకాల్‌మేరకు ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు ఆదేశాలతో డెప్యూటీ ఇఓ వెంకట సుబ్బయ్య, ఎఇఓలు సతీష్‌మాలిక్, ఏకేధనపాల్‌లు ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల సన్నిధిలో పూజలు చేయించుకున్న ఆమెకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు, స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. ఆమెకు ధర్మకర్తల మండలి సభ్యుడు మున్నారాయల్, శాసనసభ్యుడు బియ్యపు మదుసూదనరెడ్డి సతీమణి బియ్యపు వాణి, తనయ బియ్యపు పవిత్రారెడ్డి, కుమారుడు బియ్యపు అకర్షరెడ్డిలు స్వాగతం పలికారు.

ఆమెతో పాటు చంద్రగిరి శాసనసభ్యుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా ఛైర్మెన్ మోహిత్‌రెడ్డిలు ఉన్నారు. మంగళవారం ఆలయంలో రద్దీ ఓ మోస్తరుగా ఉంది. రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 3500 కాగా దర్శనం చేసుకున్న వారి సంఖ్య 20వేలు అని ప్రకటించారు.

## ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకోసం

# సిఎం జగన్‌కు ఆహ్వానం

## శ్రీశైలం దసరా ఉత్సవాలకూ రావాలని ఆహ్వానం



ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు సీఎం జగన్‌ను ఆహ్వానిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు

**విజయవాడ, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీకనక దుర్గదేవి దసరా ఉత్సవాలు ఈ నెల 15 నుంచి 23వ తేది వరకు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ శుభాహ్వాన పత్రికను అందజేసారు. తరువాత సీఎం జగన్‌కు దుర్గమ్మ ఆలయ అర్చకులు, వేదపండితులు వేదాశీస్సులు అందించారు. అమ్మవారి ప్రసాదాలను అందజేసారు. ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరవు తానని సిఎం జగన్ వారికి స్పష్టం చేసారు. విజయవాడ పశ్చిమ ఎంఎల్ఏ, మాజీ దేవాదాయ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఆలయపాలకమండలి అధ్యక్షులు కర్నాటి రాంబాబు, దేవాదాయశాఖ ఎసీస్ప సీఎస్ కరికాల వన్, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారా యణ, ఈవో రామారావు ఉపముఖ్యమంత్రిని అను సరించి ఉన్నారు. ఈ కార్యక్రమానికి అనుసరణగా శ్రీశైలంలో శ్రీభ్రమరాంబ మల్లిఖార్జున స్వామివారి ఆలయంలో జరిగే దసరా ఉత్సవాలకు ఉపముఖ్య మంత్రి చేతుల మీదుగా సిఎం జగన్‌కు ఆహ్వాన పత్రికను అందజేసారు. శ్రీశైలం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీమలో రైల్వే భద్రతా పనులు

## 15 వరకు పలు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 10 ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు రైల్వే డివిజన్ తిరుపతి-కాట్పాడి-తిరుపతి సెక్షన్‌లో ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన రైల్వే ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన భద్రతా, రైళ్ల నిర్వహణ పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు పాసింజర్, మెమో, ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 15వ తేది వరకు రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి-కాట్పాడి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07659/07582 ప్రత్యేక పాసింజర్ రైళ్లతోపాటు, కాట్పాడి-జోలార్‌పేట-కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 06417/18 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను అక్టోబర్ 15 వరకు రద్దు చేశారు. అలాగే విల్లుపురం-తిరుపతి-విల్లుపురం మధ్య తిరిగే నెంబర్ 16854/53 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల 15వరకు, కాట్పాడి- తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షజకంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# బిసిల నోరునొక్కడమే జగన్‌రెడ్డి లక్ష్యమా?

## మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులుపై వరుస కేసులు ఏంటి?

## ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం



**అమరావతి, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాలపై అరాచకాన్ని సృష్టిస్తున్న జగన్‌రెడ్డిని ప్రశ్నిస్తున్నందుకు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుపై అక్రం కేసులు బనాయిస్తున్నారని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస కేసులు నమోదుచేస్తూ వేధింపులకు గురిచేస్తూ జగన్‌రెడ్డి పెత్తందారితనం మరోసారి రుజువుచేసుకున్నారన్నారు.. చంద్రబాబు అక్రమం అరెస్టుపై నిరసన తెలిపినందుకు అక్రమ కేసు పెట్టటం హేయమని పేర్కొన్నారు. అన్ని కేసుల్లోనూ కాలవనే మొదటి నిందితునిగా చేర్చిన పోలీసులు. శాంతియుత నిరసనలపై పోలీసులు కావాలనే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను రెండుగంటలపాటు ట్రాఫిక్ జామ్ చేసి మరీ చిందులేసిన వైఎస్సార్సీపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. చట్టం అందరికీ సమానమైనపుడు కేవలం ప్రతిపక్ష నాయకులపై కేసులెందుకు పెడుతున్నారని, ఆదివారం అర్ధరాత్రి రాయదుర్గం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్న టిడిపి దీక్షాశిబిరాన్ని బలవంతంగా ఖాళీ చేయించారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలుఎటువంటి కార్యక్రమానికి పిలుపునిచ్చినా వెంటనే ముందస్తు అరెస్టులు ఇవ్వటం పోలీసులకు పరిపాటిగా మారిందన్నారు. చట్టాన్ని జగన్‌రెడ్డి చుట్టంగావాడుకుంటూ కొంతమంది పోలీసులను వైఎస్సార్సీ ప్రైవేటు సైన్యంగా మార్చుకుని అరాచకానికి నాంది పలుకుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ప్రతిపక్ష నాయకులకు మాట్లాడే స్వేచ్ఛలేదని, ఆఖరికి బీసీలు గాలి పీల్చాలన్నా జగన్‌రెడ్డి పర్మిషన్ కావాలంటారేమో? అని వ్యాఖ్యానించారు.. ఇంతటి నిరంకుశత్వ పాలనకు చరమగీతం పాడే తరుణం ఆసన్నమైందన్నారు. జగన్‌రెడ్డి అరాచకాన్ని బడుగు, బలహీనవర్గాలు భరించలేకపోతున్నారని అన్నారు.. 'ఏపీ నీడ్స్ జగన్' కాదు.. 'ఏపీ హేట్స్ జగన్' అని ప్రజలు పిలుపునిస్తున్నారని చెప్పారు.. జగన్‌రెడ్డికి జరగబోవు ఎన్నికల కురుక్షేత్రంలో 'వైఎస్సార్సీ పాలన అంతం ప్రజల పతం'గా సాగనుందని అన్నారు. ఈ అయిదేళ్ల రాష్ట్రంలో ఒక చీకటి అధ్యాయంగా ముగిసిపోనుందని అన్నారు.

# విశాఖలో ఎసిబి దాడులు

## రూ.15 వేలు లంచం డబ్బుతో పట్టుబడిన జాయింట్ సబ్ రిజస్ట్రార్ శ్రీనివాసులు

**విశాఖ-క్రైమ్ - ప్రభాత వార్త:** ఆస్తులు కొనడం కష్టంతో కూడినదైతే, దానిని రిజిస్ట్రేషన్ చేయించుకోవడం గగనంగా మారుతోంది. అసలు రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్దకు వేళ్లాలంటేనే భయమేస్తోంది. ప్రభుత్వం పాదర్శకత అని బాకాలు ఊదుతున్నా స్టాంపులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పరిస్థితిలో మాత్రం ఏమాత్రం మార్పు కన్పించడం లేదు. సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అవినీతికి కేంద్రాలుగా మారాయి. బల్లకింద చేయిపెట్టడం, ఇష్టానుసారంగా దోచుకోవడం.. ఇదే దాదాపు అన్నీ సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో పనిచేస్తున్న కొంత మంది అధికారుల తీరు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలో లంచాలతో విసిగిపోతున్న జనం పెద్ద ఎత్తున ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడంతో అవినీతి అనకొండలుగా మారుతున్న వారందరిపై దృష్టి పెట్టి పంజా విసురుతున్నారు. తాజాగా విశాఖలో ప్రధాన సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దాడులు నిర్వహించి లంచం తీసుకొంటుండగా అవినీతి సబ్‌రిజస్టార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. వివరాల్లోకి వెళ్తే విశాఖలో ఉన్న జాయింట్ సబ్ రిజస్ట్రార్ కార్యాలయం జాయింట్ సబ్ రిజస్ట్రార్-2 కె.శ్రీనివాసులు ఒరిజనల్ తనఖా దస్తావేజును విడుదల చేయడం కోసం లంచం డిమాండ్ చేస్తున్నట్లు అవినీతినిరోధకశాఖ అధికార్లుకు ఫిర్యాదుఅందింది. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం 12.55 గంటల ప్రాంతంలో ఎసిబిఅధికార్లు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోదాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జాయింట్ సబ్‌రిజస్ట్రార్ -2 కె.శ్రీనివాసులువద్ద ఉన్న పెట్టెలో లెక్కల్లో లేని 15 వేల రూపాయలను గుర్తించారు. డాక్యుమెంట్ రైటర్ పి.వెంకటరావు, అసిస్టెంట్ డాక్యుమెంటర్ రైటర్ ఎస్.లక్ష్మీలు ఇద్దరూ ప్రవేటు వ్యక్తులు. ఈ ఇద్దరి ద్వారా జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ -2 కె.శ్రీనివాసులు 15వేల లంచం తీసుకున్నట్లు ఎసిబి అధికార్లు గుర్తించారు. అనంతరం రసాయన పరీక్ష నిర్వహించి నిర్ధారించారు.

# పేదల జీవితాలను తలకిందులు చేసిన దుర్మార్గపు పాలన

## 600కు పైగా హామీలిచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చని సిఎంగా జగన్ రికార్డు

## ఆ.. రూ.8లక్షల కోట్ల నిధుల లెక్కలు ఎందుకు చెప్పరు?

## మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా



**అమరావతి, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని అవినీతి కూపంగా మార్చి పేదల జీవితాలను తలకిందులుగా చేసిన జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని, అందుకే ఏపీ జనమంతా 'ఉయ్ హేట్స్ జగన్' అని నినదిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వర రావు అన్నారు. మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి, మంత్రులు, వైఎస్సార్సీ నేతలు మొన్నటి వరకు 'నువ్వే మా నమ్మకం జగనన్న' అని అంటే ప్రజలేమో 'మేం నిన్ను నమ్మం జగనన్న' అని అంటున్నారని అన్నారు. ఇపుడు సిఎం, ఆయన పరివారంపై 'ఎపి నీడ్స్ జగన్' అనే కొత్త స్లోగన్ మొదలెడితే.. ఎపి ప్రజలంతా మూకుమ్మడిగా 'ఉయ్ హేట్స్ జగన్' అని అంటున్నారని తెలిపారు.. జగన్‌రెడ్డి డబ్బు పిచ్చితో తమ జీవితాలు తలకిందులుఅయ్యాయని, అతని కక్షలు, కుట్రలతో రాష్ట్రానికి భవిష్యత్తే లేదని ప్రజలు వాపోతున్నారని అన్నారు. వైఎస్సార్సీ జనరల్‌బాడీ సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలే అని అన్నారు.. ప్రజల రాజధాని అమరావతిని నాశనం చేసిన జగన్‌రెడ్డి, నాలుగున్నరేళ్లలో ఒక్క రాజధానిలో కనీసం రోడ్లు కూడ వేయలేని అసమర్థుడు అని అన్నారు. మూడు రాజధానులు కడతారా? ఈ నాలుగున్నరేళ్లలో జగన్ రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఇటుకవేసి ఒక్క నిర్మాణం చేపట్టారా? ఒక్క ప్రాజెక్టు పూర్తిచేసి, ఒక్క ఎకరానికైనా నీళ్లిచ్చారా? అని ప్రశ్నించారు. నమ్మి ఒక్కసారి చాన్స్ ఇచ్చిన పాపానికి పేదల జీవితాలను తలకిందులు చేశారన్నారు.

**600కు పైగా హామీలిచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చని సిఎంగా రికార్డు:**

పాదయాత్రలోగానీ, ఎన్నికల ప్రచారంలో గానీ జగన్‌రెడ్డి ప్రజలకు 600కు పైగా హామీలిచ్చి, అధికారంలోకి రాగానే ఒక్క హామీ కూడ నెరవేర్చని సిఎంగా జగన్ రికార్డులకెక్కారన్నారు. చంద్రబాబు రూ.2వేలు ఇచ్చే పెన్షన్‌ను తాను అధికారంలోకి వస్తే రూ.3వేలు చేస్తానన్న హామీని జగన్‌రెడ్డి నెరవేర్చారా? అని నిలదీశారు.. నాలుగున్నరేళ్లలో రూ.3వేలు ఇవ్వటం చేతకాని అసమర్థుడు అని అన్నారు. వచ్చే జనవరిలో పెంచుతామంటున్నారు.. రూ.1000 పింఛన్ పెంచటానికి జగన్ రెడ్డికి 5ఏళ్లు పట్టిందన్నారు.. అమ్మఒడి, చేయూత, రైతుభరోసా, కాపునేస్తం అన్నారని, ఆయా పథకాలన్నీ నూటికి నూరుశాతం సమర్థవంతంగా అమలు అవుతున్నాయా? అనిప్రశ్నించారు. అసలైన అర్హులకు న్యాయం చేశానని జగన్ నిరూపించగలరా?అని ప్రశ్నించారు. తాను చెప్పిన నవరత్నాలు.. అనే పథకాలు 100లో 10శాతం మందికే అమలయ్యాయని తెలిపారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే జగన్‌రెడ్డి చేసిన మోసాలకు అంతే ఉండదన్నారు.

**నాలుగేళ్లలో రూ.10.50 లక్షల కోట్ల అప్పులు చేసిన జగన్.. రూ.8లక్షల కోట్లకు ఎందుకు లెక్కలు చెప్పరు?**

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచి, నాలుగేళ్లలో రూ.10.50 లక్షలకోట్ల అప్పులు తెచ్చారని, రూ.2.35 లక్షల కోట్లు డిబిటి ద్వారా ప్రజలకు ఇచ్చానని గొప్పలు చెబుతున్న సిఎం జగన్ మిగిలిన రూ.8లక్షల కోట్లు ఏమయ్యాయో ఎందుకు చెప్పటం లేదన్నారు.. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలను ఆదుకోవటానికి వర్గాల వారీగా టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్లను మూయించేసి, ఆయా వర్గాల ప్రజల నోట్లో మట్టికొట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు చెందిన 125కు పైగా పథకాలను రద్దు చేసిన ఏకైక సిఎంగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్‌ప్లాన్‌నిధులు రూ.1,14,000 కోట్లను దారిమళ్లించిన ఘనుడు జగన్‌రెడ్డి అన్నారు. ఒక్కసారి సిఎంగా ఉండి ఇంత తక్కువ సమయంలో భారతదేశంలో అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేసిన ఏకైక వ్యక్తిగా కూడ జగన్‌రెడ్డి రికార్డుల్లో నిలుస్తారన్నారు.

**బస్సుయాత్ర కాదు.. పొర్లు దండాల యాత్ర చేసినా జగన్‌ను ప్రజలు నమ్మరు**

విద్య, వైద్య రంగాలగురించి సిఎం గొప్పలు చెప్పటం మినహా, వాస్తవంలోపరిస్థితి దారుణంగా ఉందన్నారు.. ఆసుపత్రుల్లో మందులు, వైద్య సిబ్బందిని నియమించలేదుగానీ, 'జగనన్న సురక్ష'తో ప్రజల్ని ఉద్ధరిస్తానని డబ్బాలు కొడుతున్నారని అన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఎక్కడైనా ఎలాంటి కొర్రీలు లేకుండా ఆరోగ్యశ్రీ అమలవుతుందని సిఎం జగన్ చెప్పగలరా? అని సూటిప్రశ్న వేశారు.

**దళితుల్ని చంపినవాళ్లను అక్కున చేర్చుకునే జగన్‌కు దళితుల గురించి మాట్లాడే హక్కులేదు:**

దళితుడిని దారుణంగా చంపిన పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబుని తన పక్కన కూర్చోబెట్టుకునే జగన్ రెడ్డికి దళితుల గురించి మాట్లాడే హక్కులేదన్నారు. నాలుగున్నరేళ్లలో దళితులే లక్ష్యంగా దాడులు, వేధింపులు, అవమానాలు, హత్యలు, అత్యాచారాలు జరిపించిన జగన్‌రెడ్డి ఏముఖం పెట్టుకుని వాళ్ల ప్రస్తావనతెస్తున్నారని అన్నారు. తన దుర్మార్గపు ప్రభుత్వంలోదగాపడిన ఒక్క దళిత కుటుంబాన్ని ఆయినా జగన్ ఆదుకున్నారా? అని ప్రశ్నించారు.

**దుర్మార్గాలు, దోపిడీ.. రాజకీయ కక్షతో రాష్ట్రం రావణకాష్టమైంది:**

ఎన్నికలకు ముందు రాష్ట్రంలో సంపూర్ణంగా మద్యాన్ని నిషేధిస్తామని చెప్పిన జగన్, నాలుగున్నరేళ్లలో తన డబ్బు పిచ్చితో కల్తీమద్యం అధిక ధరలకు అమ్మిస్తూ పేదల ప్రాణాలతో చెలగాట మాడుతున్నది నిజం కాదా? అనిఅన్నారు. తాళిబొట్లు తెగిన ఆడవాళ్లందరూ జగన్ జే బ్రాండ్ మద్యంతో రోడ్డున పడింది నిజం కాదా? అని అన్నారు. తన డబ్బుపిచ్చితోఇసుకను లూటీ చేసి నాలుగేళ్లలోరూ.40వేల కోట్లు దోచేసింది నిజం కాదా? అని అన్నారు. 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.50వేల కోట్లకుపైగా భారాన్ని ప్రజలపై మోపింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రం దుర్మార్గాలు, దోపిడీలు, రాజకీయ కక్షతో రావణ కాష్టమైందన్నారు. జగన్‌వంటి అవినీతిపరులు పాలకులు అయినందునే చంద్రబాబు లాంటి నిజాయితీపరులు జైలుకు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. జగన్‌కు ప్రజల్ని ఓట్లు అడిగే హక్కు లేదని బొండా ఉమా వ్యాఖ్యానించారు.

# విశాఖ భూములు దోచుకోవడానికే రాజధాని

## మాజీ మంత్రి ఆర్‌విఎస్‌కెకె సుజయ్‌కృష్ణ రంగారావు




**బొబ్బిలి, అక్టోబరు 10ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి విశాఖ రాజధానిగా చేస్తానని ప్రజలను మభ్యపెడుతూ విశాఖ భూములు దోచుకొవడానికేనా అని మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు అన్నారు. మంగళవారం ఇటీవల చంద్రబాబు నాయుడును అక్రమ కేసులు పెట్టి జైలులో పెడితే మాకు ఎవరు ఎదురు ఉండరని ఇష్టారాజ్యంగా దోచుకొవచ్చు అని అన్నారు. మొదట దాడితల్లిగుడిలో విశేష పూజలు చేసారు. మసీదులో, ఆర్‌సిఎం చెర్చ్‌లో ప్రార్ధనలు చేసారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుచూన్నరని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి వ్యవస్థలను భయపెడుతూ రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. ప్రజా కోర్టులో జగన్‌కు శిక్ష విధించడం ఖాయమన్నారు. సత్యం, న్యాయం చివరకు విజయంచేకూర్చుతుందని అన్నారు.

జగన్ సృష్టించిన అక్రమ కేసులలో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. జగన్ గత రెండు దసరాలకు విశాఖవస్తా నని చెప్పి ప్రల భూములు దోచుకొంటున్నారని అన్నారు. గతంలో మామ విజయసాయిరెడ్డి వచ్చి భూములన్ని దోచుకొన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటులక్ష్మంనాయుడు, అల్లాడ బాస్కరరావు, సుంకరసాయి రమేష్, రాంబర్కిశరత్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

వార్త


మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.

-బాల్జాక్

# ఏలినవారి నిర్వాకంతో పెరిగిన ధరలు


ఏవరి గోల వారికి ఆనందం అంటారు. నిన్నటివరకు రకరకాల సమస్యలు రాజకీయ వివాదాలు, ఇప్పుడు తాజాగా తెలంగాణతోసహా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల నగారా మోగింది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌తోపాటు రాబోయే పార్లమెంటు ఎన్నికలకు దేశవ్యాప్తంగా వ్యూహ ప్రతివ్యూహాలతో రాజకీయ పార్టీల నేతలు మునిగితేలుతుంటే మరొకపక్క పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు అతలాకుతలమవుతున్నారు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతన లేకుండాపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాలను అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించడానికి కూడా వెనుకాడడం అంటూ పాలకులు చేస్తున్న ప్రగల్భాలు చూసి సామాన్యులు సైతం ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇప్పుడే కాదు అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాల్లోనూ అధికారంలో ఏ పార్టీ ఉన్నా ధరలు పెరగడానికి మూలకారణమైన అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. అయితే ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. అందులో పనిచేసే అధికారులంటే నల్లబజారు దారులు గడగడలాడిన సందర్భాలున్నాయి. ఇప్పుడా పరిస్థితులు లేవు. ఎలుకలను చూసి పిల్లులు భయపడినట్లు నల్లబజారు వ్యాపారులను చూసి అధికారులే భయపడే దురదృష్టపు పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే పాలకుల అరుపులను పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ వ్యాపారులతో మమేకం కావడమే. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. లాభసాటిగా ఉండే దాదాపు అన్ని వ్యాపారాల్లోనూ పరోక్షంగానో, ప్రత్యక్షంగానో రాజకీయ నాయకుల ప్రభావంకన్పిస్తున్నది. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్యక్రమేపీ తగ్గిపోతున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే చుక్కానిపెట్టి చూసినా అలాంటివారు దొరక్కపోవచ్చునేమో. డబ్బే సంపాదనగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలాగే రూపాంతరం చెందుతున్నాయి. ఏ ఎన్నికలు తీసుకున్నా వేలాది కోట్లు ఖర్చుపెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో బడావ్యాపారులతో కొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. ఎన్నికల్లో చందాల రూపంలో అందించడం, ఆ తర్వాత అవి రాబట్టుకోవడం కోసం ఇష్టానుసారంగా ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటి అయింది. చివరకు ఈ భారమంతా ప్రజలపై పడుతున్నదనేది కాదనలేని వాస్తవం. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే ధీమా ఈ అక్రమ వ్యాపారుల్లో పెరుగుతుంది. ద్రవ్యోల్బణంకంటే మార్కెట్ మాయాజాలం, కొత్తగావచ్చిన జిఎస్టీ విధానం అన్ని కలిపి నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇవి అవి అనికాదు. ఉప్పు, పప్పు, బియ్యం లాంటివాటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నిన్నమొన్నటివరకు ముప్పై రూపాయలు కిలో బియ్యం ఉండగా నేడు యాభైఐదు, అరవై రూపాయలకు చేరుకున్నాయి. వాస్తవంగా తెలంగాణలో గత రెండేళ్లుగా వరిపంట ఊహించనంతగా సాగు పెరిగి దిగుబడులు దాదాపు రెట్టింపు అయ్యాయనే చెప్పొచ్చు. కొనేవారు లేక రైతులుపడ్డ అవస్తలు అన్నీఇన్నీ కావు. ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాల్సి వచ్చింది. అన్నదాతల నుంచి వరిధాన్యం పూర్తిగా మార్కెట్లోకి చేరుకున్న తర్వాత ఇప్పుడు ధరలు పెరిగాయి. ఒక్క వరిపంటే కాదు. ఏ పంటనైనా తీసుకున్నా రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నంతకాలం ఒక వ్యూహం ప్రకారంకొందరు బడా వర్తకులు సిండికేట్‌గా ఏర్పడి ధరలను వారు అనుకున్నట్లుగా నియంత్రించగలుగుతున్నారు. ఇది ప్రతియేడాది జరుగుతున్నదే. ప్రస్తుతం పెసర్ల ధర క్వింటాలుకు ఆరువందలు పలుకుతుంటే రైతుల ఉత్పత్తులు ఎరి గడప దాటిన తర్వాత ఇది నూటయాభై రూపాయలకుపైగా చేరుకుంటుంది. అంతెందుకు మొన్న టమోట ధర కిలో రెండువందల రూపాయల వరకు పలికింది. దీంతో రైతులు పెద్దఎత్తున సాగు చేయడంతో మొన్న కర్నూల్ జిల్లా పత్తికొండలో కిలో యాభైపైసలకు పడిపోయింది. దీంతో రవాణా ఖర్చులు రాక రోడ్లపై ఆ రైతులు టమోటాలను ట్రాక్టర్ల కొద్దీ పారబోశారు. పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా దళారులను నియంత్రించలేకపోతున్నారు. అసలు రేట్లు ఎందుకు పెరుగుతున్నాయో? ఎందుకు ఎప్పుడు తగ్గుతున్నాయో? సామాన్యులెవరికి అర్థం కావడం లేదు. వీటిని అదుపు చేయాల్సిన అధికారులెవరో? ఎక్కడ ఉంటారో గ్రామీణులకు తెలియడం లేదు. దీనికి తోడు కేంద్ర పాలకులు ఇష్టానుసారంగా పెంచినపెట్రోలు, డీజిల్ ధరలు కూడా గోరుచుట్టుపై రోకలిపోటుగా తయారవుతున్నాయి. అన్నిరంగాలకంటే వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నది. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్‌ల కోసమే దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వ్యవహరిస్తే వారిని తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి ప్రజల ఓట్లతో పదవులెక్కి ప్రజలు కట్టేపన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్ననేతలు, అధికార గణం ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక, కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.



సెనెకా

## ప్రజావాక్కు



### కుల,మతాలతో భ్రష్టుపట్టిన సమాజం!

మానవత్వానికి అసలైన చిరునామా కులాలను నెత్తికెక్కించుకోకపోవడం, కులాలు, మతాలు అంతరించినప్పుడే మానవత్వం వికసిస్తుంది. నీది ఏ కులం అని ప్రశ్నించినన్ని రోజులు మన జీవితాలకు నిజమైన వెలుగు ఉండదు అంతా చీకటే. అలనాటి స్వాతంత్ర్య సంగ్రామంలో కులాల, మతాలకు అతీతంగా ఒకే మాట, ఒకేబాటపై ప్రతిఒక్కరూ ఉద్యమించారు. కాబట్టి మనం మనదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను సమాకూర్చుకోగలిగాం. కానీ నేటి కొంత మంది నాయకులు తమ స్వార్థం కోసం కులాల కుంపట్లను అడ్డం పెట్టుకొని మన ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. కాబట్టి ఇకనైనా మనం వివేకంతో మేల్కొని, పరిణతితో ఆలోచన గావించికులాలు, మతాలు వంటి అనాగరిక పోకడకు చెక్‌పెట్టకపోతే మన బతుకులు కుక్కలు చింపిన విస్తరిలాగా మారుతాయి.

-బి.మధు, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### వేసవిని తలపిస్తున్న ఎండలు

అక్టోబర్ నెలప్రారంభం నుంచిభిన్నమైన వాతావరణ పరిస్థితులుకనిపిస్తున్నాయి. సాధారణంగా సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో వర్షాలు కురుస్తాయి. అటువంటిది ఉదయం నుంచే ఉష్ణోగ్రతలు పెరిగి వేడి గాలులు తీవ్రత కొనసాగుతుంది. మధ్యాహ్నం, రాత్రి వేళల్లోనూ గాలి వీచకపోవడంతో విపరీతమైన ఉక్కపోతతో ప్రజలుఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ మార్పులతోప్రజల్లో అనారోగ్య సమస్యలు కనిపిస్తున్నాయి. పలువురు జ్వరాలబారిన పడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు అన్నదాతల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. పంటలపై దోమపోటు, రసం పీల్చే పురుగుల తీవ్రత పెరిగేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు. గ్లోబల్ వార్మింగ్, కాలుష్యం వంటివి కూడా ఈ ఉష్ణోగ్రతల్లో మార్పులకు కారణం.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి కలువాయి, నెల్లూరుజిల్లా

### సామాజిక మాధ్యమాలకు బానిసలు

ప్రస్తుతం చాలా మంది యువతతోపాటుగా సామాన్య ప్రజలు కూడా సామాజికమాధ్యమాలకు బాగా అలవాటుపడుతున్నారు. దీనివల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకంటే పదిరెట్లు నష్టాలే ఎక్కువగా ఉంటున్నాయి. మనకి ఏదైనా ఒక విషయం గురించి తెలియకపోతే దానికోసం పుస్తకాల్లో చూసి చదవడం మానేసి చేతిలో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి అని అందులోఉన్న యూట్యూబ్, ఇతర యాప్‌లలో చూసి నేర్చుకుంటున్నారు. ఇలా చేయడం వలన కొన్నిసార్లు వ్యాధి తగ్గినా దానికి సంబంధించిన సైడ్‌ఎఫెక్ట్ రావడం లాంటివి జరుగుతున్నాయి.

- ఎ.శ్రీనివాస శర్మ, హైదరాబాద్

### కొరవడిన నిఘా

భద్రత విషయంలో ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం అని అధికారులు చెబుతుంటారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వీటి నిర్వహణను సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. హైదరాబాద్ మహానగరంలోని కొన్ని ప్రధానరహదారుల్లో ముఖ్యమైనప్రాంతాల్లో జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో దొంగతనాలు జరిగినప్పుడు, పసిపిల్లలు, ఎవరైనా వ్యక్తులు కిడ్నాప్‌లకు గురైనప్పుడు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసు అధికారులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసికెమెరాల్లో నమోదైనదృశ్యాలను ఆధారంగా చేసుకుని నేరస్తులను పట్టుకోవడానికి ఇవిఎంతగానో ఉపయోగపడుతాయి. అయితే గతకాలం నుంచి కొన్నిచోట్ల ఈ కెమెరాలు పనిచేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏదైనా నేరం జరిగితే దాన్నిరుజువు చేసి నిందితుడికి శిక్షపడేలా చేయడానికి న్యాయస్థానాల్లో సాక్ష్యాలు కచ్చితంగా అవసరం.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### పెరుగుతున్న వైద్యఖర్చులు

రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు, పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరక కూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద, బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వందలాది మంది రోగులకు సరైనవైద్యం అందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలి.

-కె.రామారావు, నల్గొండజిల్లా

### విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

కెజి నుండిపిజి వరకు ఉచితవిద్య అద్దెభవనాల్లో అధ్యాపక కొరతతో, వసతుల లేమితో నడిపిస్తూ విద్యఅందరికీ అందిందన్నట్లు డబ్బా కొట్టుకుంటున్నది. మరోపక్క భవనాలుఉండి, విద్యార్థులు ఉన్న ప్రభుత్వ బడులను అబద్దాలతో, అశాస్త్రీయ కారణాలతో, రేషనలైజేషన్ పేర పాఠశాలలను మూసివేసింది. మిగిలిన పాఠశాలల్లో వసతులులేక చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. ఇలాంటి సందర్భంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు మార్గాలను అన్వేషించాలి .

-అమృతరాజ్, హైదరాబాద్

# బాలికలతోనే దేశ భవిత నిర్మాణం

**ఒకప్పుడు ఆడపిల్లకు చదువు ఎందుకు అనే వారే ఇప్పుడు ఆడపిల్ల చదువుకుంటే తనకు ఉన్న జ్ఞానాన్ని ఇంట్లో వారికి బోధిస్తుంది. తన ఇల్లును చక్కబెట్టుకుంటుంది. గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించి వారి బంగారు భవి ష్యత్తుకు బాటలు వేస్తున్నారు. దీంతో నేటి తల్లిదండ్రులలో కూడా మార్పు వచ్చింది. బాలురులతో సమానంగా ఉన్నత విద్యను అంది స్తున్నారు. ఈ మధ్యనే మహిళా బిల్లును ప్రవేశపెట్టడం సంతోష కరమైన విషయం. మహిళల సమస్యలపై చట్టసభలలో తమ గళాన్ని వినిపించగలరు.**

మిద్దె సురేష్

ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అన్నాడు ఓ కవి. అవును నిజమే నేడు బాలికలు ఉన్నత చదువులు చదివి ఇంటికి మూలస్తంభంగా నిలబడుతున్నారు. ఒకప్పుడు ఆడపిల్లకు చదువు ఎందుకు అనే వారే ఇప్పుడు ఆడపిల్ల చదువుకుంటే తనకు ఉన్న జ్ఞానాన్ని ఇంట్లో వారికి బోధిస్తుంది. తన ఇల్లును చక్కబెట్టుకుంటుంది. గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. దీంతో నేటి తల్లిదండ్రులలో కూడా మార్పు వచ్చింది. బాలురులతో సమానంగా ఉన్నత విద్యను అందిస్తున్నారు. ఈ మధ్యనే మహిళా బిల్లును ప్రవేశపెట్టడం సంతోషకరమైన విషయం. మహిళల సమస్యలపై చట్టసభలలో తమ గళాన్ని వినిపించగలరు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న మనదేశమే కాదు ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి బాలికల రక్షణను దృష్టిలో పెట్టుకుని బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియచేసేందుకు ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్‌వెల్ట్, 192 దేశాలు సంతకం చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్‌గా మార్చింది. మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాడిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి గుర్తించి 2012 అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్యవివాహం, వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. బాలికలు, యువతులు వారి రంగాల్లో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు ప్రతియేటా జరుగుతాయి. స్వయంచాలక ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది గర్ల్ చైల్డ్ అనేది ఐక్య రాజ్య సమితిచే ప్రకటించబడిన అంతర్జాతీయ ఆచార దినోత్సవం. దీనిని బాలికల దినోత్సవం, బాలికల అంతర్జాతీయ దినోత్సవం అని కూడా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ అంతర్జాతీయ బాలికా దినోత్సవం అవగాహన పెంచుతుంది. ప్రపంచ అభివృద్ధికి సంబంధించిన అనేక థీమ్‌లలో బాలికలను చేర్చడం కానీ, వారిఅభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయడం లేదు. అలాగే వారి సమస్యలను కూడా పట్టించుకోవడం లేదు. వాషింగ్టన్‌లోని యునైటెడ్ స్టేట్స్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 2014లో అందించిన వివరాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 62 మిలియన్లకుపైగా బాలికలకు విద్య అందడం లేదని సమాచారం. ప్రపంచవ్యాప్తంగా ఐదు నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు, అదే వయస్సుగల అబ్బాయిల కంటే 160 మిలియన్ గంటలకుపైగా ఇంటి పనుల కోసం తమ సమయాన్ని కేటాయిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నలుగురి బాలికల్లో ఒకరికి 18 ఏళ్ల కంటే ముందుగానే వివాహం జరుగుతోంది. 2016 అక్టోబరు 11 ఐక్యరాజ్యసమితి ఉమెన్ గుడ్‌విల్ అంబాసిడర్ ఎమ్మావాట్సన్, బలవంతపు బాల్యవివాహాలను




అంతం చేయాలని ప్రపంచ దేశాల, కుటుంబాలను కోరింది. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియచేయడమే కాకుండా ఆ సమస్యలు పరిష్కారమైనప్పుడు వచ్చే మార్పుల గురించి కూడా అవగాహన పెంచుతుంది. బాలికలను విద్యావంతులను చేసి, బాల్యవివాహాలు తగ్గించి, విద్యను అభ్యసించిన బాలికలకు ఉద్యోగాలు కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా తన కార్యకలాపాలు నిర్వహించే ప్లాన్ ఇంటర్నేషనల్ అనేక ఒక ప్రభుత్వేతర సంస్థ ప్రాజెక్టుగా ఈ అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రారంభమైంది. ప్లాన్ ఇంటర్నేషనల్ రూపొందించిన బికాజ్ ఐయామ్ గర్ల్ అనే క్యాంపెయిన్ నుండి అంతర్జాతీయ దినోత్సవ నిర్వహణ, వేడుకల ఆలోచన వచ్చింది. ఇది ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో బాలికలను సంరక్షించే బాధ్యతపై అవగాహన కల్పిస్తుంది. కెనడాలోని ప్లాన్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు కెనడియన్ ఫెడరల్ ప్రభుత్వాన్ని సంప్రదించి మద్దతుదారుల కూటమిని కోరుతూ అంతర్జాతీయంగా అవగాహన పెంచుతూ చివరికి ఐక్యరాజ్యసమితిని కూడా ఇందులో పాల్గొనాలని కోరింది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కెనడా తన తీర్మానంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని అధికారికంగా ప్రతిపాదించింది. కెనడా మహిళా మంత్రి రోనా అంబ్రోస్ ఈ తీర్మానాన్ని స్పాన్సర్ చేసింది. 55వ ఐక్యరాజ్యసమితి కమిషన్‌లో మహిళల స్థితిగతులపై మద్దతుగా మహిళలు, బాలికల ప్రతినిధి బృందం ప్రదర్శనలు చేసింది. 2011 డిసెంబరు 19న ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో 2012, అక్టోబరు 11న తొలి అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఆమోదించే తీర్మానానికి ఓట్లు వేయగా అధికారికంగా బాలికా దినోత్సవం గుర్తించబడిందని తీర్మానం పేర్కొంది. బాలికల సంక్షేమానికి కొన్ని చట్టాలు తీసుకువచ్చారు. 2012లో బాల్యవివాహాన్ని రూపుమాపే చట్టం, 2013లో బాలికల విద్య కోసం నూతనత్వం, 2014లో కౌమార బాలికలను సాధికారపరచడం, హింసను రూపుమాపడం, 2015లో కౌమార బాలికల శక్తివిజన్ ఫర్ 2030, 2016లో బాలికల పురోగతి, లక్ష్యాల పురోగతి బాలికల గణనలు, 2017లో సాధికారిక బాలికలు, సంక్షోభాలకు, 2018లో ఆమెతో ఒక నైపుణ్య బాలికల బృందం, వంటి చట్టాలు ఉన్నాయి. భారతదేశంలోని ముంబైలో జరిగిన కచేరీ వంటి కార్యక్రమాలకు ఐక్యరాజ్యసమితి ఆర్థిక సహాయం అందిస్తుంది. గర్ల్‌గైడ్స్ ఆస్ట్రేలియా వంటి ప్రభుత్వేతర సంస్థలు ఈ దినోత్సవం కోసం జరిగే కార్యక్రమాలకు సహకారం అందిస్తాయి. 2012లో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా టీ-షర్టులను పంపిణీ చేశాయి. 1956లో జరిగిన బ్లాక్ సాష్ మార్చ్‌ను 20వేల మంది మహిళలు గుర్తుచేసుకున్నారు. 2013లో లండన్ సౌత్ బ్యాంక్‌లో ఈ దినోత్సవం సందర్భంగా రోజంతా ఒక కార్యక్రమం జరిగింది. ఇందులో బాడీగాసిప్ నిర్మించిన నాటక, సినిమా ప్రదర్శనలు జరిగాయి. ఇది శరీర ఆకృతి, మానసిక ఆరోగ్య సమస్యలపై ప్రచారం చేస్తుంది. వేలాది మంది కార్యకర్తలను, సంస్థలను ఆన్‌లైన్‌లోకి తీసుకురావడానికి సేజ్ గర్ల్, ఐట్విక్సీ సంస్థలు ఒక అంతర్జాల వేడుకను కూడా రూపొందించాయి. 2016లో లండన్ వుమెన్ ఆఫ్ ది వరల్డ్ (వావ్) అనే సంస్థ ఒక వేడుకను నిర్వహించింది. ఇందులో 250 మంది లండన్ పాఠశాల బాలికలు, మహిళా ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు. 2016లో యునైటెడ్ స్టేట్స్ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా లింగ అసమానతను రూపుమాపడానికి ఒక ప్రకటన విడుదల చేశాడు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు ఇతర దేశాలు చేస్తున్నాయి. గత సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం 10వ వార్షికోత్సవాన్ని గుర్తుకు చేసుకున్నాయి. మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలను తీసుకురావడం జరిగింది. అదే విధంగా అంతర్జాతీయ సంస్థలు కూడా బాలికల సంరక్షణకు విశేషమైన కృషి చేస్తున్నాయి. ●

# ఎన్ని 'కలలు'.. నిద్రలేని రాత్రులు!

వామన్

బిపి పెంచకు సినిమాలో హీరో చెప్పిన డైలాగు ఇప్పుడు నాయకులకు అక్షరాల వర్తిస్తుందేమో. ఒకవైపు బిఆర్ఎస్ ఎన్నికల బరిలోకి అభ్యర్థులను ప్రకటించింది. 119 నియోజకవర్గాలకు గాను 115 మంది అభ్యర్థులను ప్రకటించింది. అయితే ఇంకోవైపు బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థుల కసరత్తులోనే కాలం వెళ్లదీస్తున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం వెలువడడంతో అన్ని పార్టీల అభ్యర్థుల్లో ఒకటే టెన్షన్ మొదలైంది. సమయం లేదు, మిత్రమా చావో రేవో తేల్చుకోవాలని బిజెపి, కాంగ్రెస్ అధిష్టానంపై అభ్యర్థులు టిక్కెట్ కేటాయింపు త్వరగా చేపట్టాలని పట్టుబడుతున్నారు. ఎన్నో కలలు కంటూ టిక్కెట్ వస్తుందా లేదా అని నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఒకవైపు బిఆర్ఎస్ అభ్యర్థులు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో వేగం పెంచుతూ జనంలో ఉండేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తూవచ్చారు. అయితే టిక్కెట్ వచ్చినా గెలుపు సునాయాసం కాదనివారు ఈసారి ఎలాగైనా గెలవాలని వ్యూహరచనలో నిమగ్నమై నిద్రకు దూరమవుతున్నారు. ఇక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థుల జాబితా ఇంకా ప్రకటించకపోవడంతో ఆశావాహులు టిక్కెట్ వస్తుందా లేదా అన్న సందిగ్ధంలో పడడంతో బిపి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. త్వరగా అభ్యర్థులను ప్రకటిస్తే తాము ప్రచారంలోకి దూసుకెళ్లేందుకు సమయం లభిస్తుందని ఆయా పార్టీల అభ్యర్థులుఅనుకుంటున్నా ఇప్పటి నుండే టిక్కెట్లు ప్రకటిస్తే ఆశావాహుల అసంతృప్తి జ్వాలలు తట్టుకునే పరిస్థితి ఉండదని అధిష్టానం యోచిస్తున్నట్లు కనిపిస్తోంది. కొన్ని స్థానాలకు అధిక పోటీ ఉండడమే కారణం. దీంతో ఆయాపార్టీల నుండి టిక్కెట్లు అభ్యర్థిస్తున్న నాయకులను ఇది కలవరపరుస్తోంది. ఒకవైపు ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం నవంబర్ 30న పోలింగ్ నిర్వహించి డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటన అభ్యర్థులను మరింత కలవరానికి గురిచేస్తోంది. త్వరగా టిక్కెట్ కేటాయించకపోతే తాము ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయడానికి తగినంత సమయం ఉండదని అభ్యర్థులు ఆందోళన పడుతున్నారు. ఆయా పార్టీల నుండి టిక్కెట్ అభ్యర్థులు పర్యటిస్తున్నా తగిన రీతిలో ప్రచారంలో ముందుకెళ్లలేకపోతున్నారు. ప్రచారం చేపట్టినా టిక్కెట్ రాకపోవడంతో చేసిందంతా వ్యర్థమవుతుందనివారు ఆందోళన చెందుతున్నారు. బిఆర్ఎస్ అధిష్టానం సంక్షేమ పథకాల్లో వేగం పెంచుతూనే మరోవైపు అభ్యర్థుల జాబితాను ముందస్తుగా ప్రకటించింది. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఒకవైపు సంక్షేమ పథకాల అమలుతోపాటు పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేస్తూ వచ్చారు. పనిలో పనిగా ఓటు వేయాలని, మరోసారి బిఆర్ఎస్‌కు ఓటేయాలని అడుగుతూ వచ్చారు. దీంతో ప్రజల్లో ఇతర పార్టీల కంటే బిఆర్ఎస్ అభ్యర్థులకు ప్రచారంలో కొంత మైలేజీ వచ్చినట్లే కనిపిస్తోంది. మరోవైపు బిఆర్ఎస్ అధిష్టానం త్వరలో మేనిఫెస్టోలో మరిన్ని సంక్షేమ పథకాలను చేర్చి ఇతర పార్టీలకు దీటుగా ప్రచారం చేపట్టాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే తగిన ప్రణాళికలు సైతం రచించినట్లు మంత్రి మాటల్లో స్పష్టమవుతోంది. బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించడంతో సిట్టింగు, ఆయా స్థానాల్లో ఇదివరకే ప్రకటించిన అభ్యర్థులంతా ప్రచారంలో మునిగిపోయారు. మరోవైపు ఎన్నికల కోడ్ కూడా కూయడంతో తెల్లవారితే ఏ గ్రామానికి వెళ్లాలి. ప్రచారం ఎలా చేయాలనే ఆలోచనలో బిఆర్ఎస్ అభ్యర్థులు మునిగిపోయారు. ఈ సమయంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇంకా అభ్యర్థుల జాబితాలో తలమునకలయ్యాయి. దీంతో ఆలస్యం అమృతం విషం అని అభ్యర్థులు భావిస్తున్నారు. ప్రచారానికి తక్కువ సమయం ఉండడంతో ఎంత త్వరగా పార్టీలు టిక్కెట్ కేటాయిస్తే అంత త్వరగా ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసుకునే వెసులుబాటు కలుగుతుందని, లేకపోతే బిఆర్ఎస్‌కే ప్రచారంలో మైలేజీ రావడం ఖాయమని బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు కలవరపడుతున్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇంకా సర్వేల మీద సర్వేలు చేయిస్తోంది. మరోవైపు ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థుల పోటీని నిలువరించి దీటైన అభ్యర్థిని దింపాలని వడపోతల మీద వడపోత చేపడుతోంది. అయితే ఇప్పటికే సిక్స్‌గ్యారంటీలు, డిక్లరేషన్లతో ప్రజల్లో కాంగ్రెస్ కొంత అనుకూల వాతావరణం నెలకొంది. దీన్నిగుర్తించి అభ్యర్థులను వెంటనే రంగంలోకి దింపితేనే సత్వరం లబ్ధిచేకూరే అవకాశం ఉందని, లేకపోతే పరిస్థితి చేయిదాటిపోతుందని టిక్కెట్‌ఆశిస్తున్న అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు బిజెపిబండిని అధిష్టానంతప్పించిన తర్వాత రాష్ట్రంలోకాస్త వ్యతిరేకప్రభావం నెలకొంది. దీన్ని పూడ్చాల్సిన సమయంలో ఇంకా అధిష్టానం ప్రకటించకపోవడం కొంత బిఆర్ఎస్ అనుకూల వాతావరణాన్ని నెలకొల్పుతోందని ఆపార్టీ అభ్యర్థులు చర్చించుకుంటున్నారు. ఇటీవలప్రధాని పలు దఫాలుగా అమిత్‌షా రాష్ట్రానికి వచ్చి పలు ప్రకటనలు చేస్తున్నా పార్టీకి తగిన మైలేజీ కానరావడం లేదు. ఈ పరిస్థితుల్లో వెంటనే అభ్యర్థులను ప్రకటించడం ఒక్కటే దారి అని ఆపార్టీ నాయకులు భావిస్తున్నారు. ఈసారి బిఎస్పీరాష్ట్రంలో గట్టిపోటీ ఇవ్వాలని భావిస్తోంది. ఇక నోటిఫికేషన్ వెలువడడంతో జాబితా ప్రకటించేవరకు ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని ఎన్నో కలలు కందామన్నా నిద్రలేనిరాత్రులే వారికిమిగులుతున్నాయి. ●

# సందిగ్ధ కూడలిలో అమెరికా ప్రజలు

బి.లలితానంద ప్రసాద్

అగ్రరాజ్యం అన్ని విధాల అగ్రరాజ్యమే. సానుకూలంగాను, ప్రతికూలంగానూ కూడా. అందుకే ఎవరి కారణాలతో వారికి ఆదేశం పట్ల అపార ఆకర్షణ, వ్యామోహం వగైరాలు. సైద్ధాంతికంగా, పాక్షిక ప్రమాణాలతో అంతగా కాకుండా ఎంతో కొంత వ్యతిరేకత సర్వజన విదితం. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వనరులనే కాక మానవ వనరులను కూడా గరిష్టస్థాయిలో సద్వినియోగ పరుచుకోవడంలో వారికి గల అసామాన్య శక్తిసామర్థ్యాలు ఇతరులు ఎవరికి లేకుండడం వారి ప్రత్యేకత. ఆర్థికంగా, సాంకేతికంగా, సామాజికంగా, సైనికంగా, రాజకీయంగా, వైజ్ఞానికంగా సంపన్నమైన అమెరికా దేశంలో ప్రజలు అక్కడి పాలన, ప్రభుత్వంలో ఉన్న వారు పాటించే విలువల పట్ల వారి అభిప్రాయాలు, అంచనాలు యావత్తు ప్రపంచానికి ఆసక్తిదాయకంగా ఉండడం సహజం. ప్రపంచానికే నేతృత్వం వహించి ఏకైక ధ్రువంగా వర్ధిల్లాలని తహతహలాడిన ఆ దేశంలో నేతలపట్ల, పార్టీల పట్ల అక్కడి ప్రజల మనోఅభిప్రాయాలు వారి వారి వ్యక్తిత్వాలను వెలుగెత్తి చాటుతాయి. ప్రపంచస్థాయి నేతలు అనబడే వారు ఎలా ఉంటున్నారో, ఎలా ఉండాలో కూడా ఈ అభిప్రాయాల్లో పరోక్షంగా వెల్లడి అవుతున్నాయి. ప్రస్తుతం అమెరికన్లు ఎవరి గురించి ఏమనుకుంటున్నారో తెలియడానికి ఎలాంటి పోలింగ్ అవసరం లేదు. రాజకీయ వ్యవస్థ పట్ల ప్రజాభిప్రాయం అత్యంత అధమ స్థాయికి అక్కడ చేరింది ఇప్పుడు. ఇదే విషయాన్ని 'ప్యూ రీసెర్చ్ సెంటర్ సర్వే రుజువు పరుస్తుంది. వారి ప్రకారం అక్కడ కేవలం 10 శాతం మాత్రమే ప్రస్తుత వ్యవస్థ పట్ల ఆశాజనకంగా ఉన్నారు. ఆసక్తిదాయకంగా ఉన్న వారు నాలుగు శాతం మాత్రమే. ఇందుకు విరుద్ధంగా అభిప్రాయం వెలిబుచ్చినవారు ఏకంగా 55శాతం ప్రస్తుత పాలనపట్ల ఆగ్రహంగా ఉన్నారు. 65 శాతం పూర్తి నిరాశాజనకంగా ఉన్నారు. ఈ సర్వే మొదటిదికాదు. చివరిది కాదు. అమెరికన్లు పరిష్కార రహిత పాక్షిక ఘర్షణలతో విసుగెత్తి ఉన్నారు. ప్రవాసులకు సంబంధించిన ఇమిగ్రేషన్ సమస్య దశాబ్దాలుగా పేరుకుని ఉంది. ఎడతెగక నానుతూనే ఉంది. ఇంకో పక్క సుప్రీంకోర్టు అబార్షన్ అంశం తెరపైకి తెచ్చింది. ఒక విధంగా బైడెన్ వీటిని పరిష్కరించగలనని ఎన్నికల్లో గెలిచాడు. చరిత్రకారులు ఆయన వీటిని మరోలా ఎదుర్కొని ఉండాల్సిందని చర్చించగలరు. కానీ స్పష్టంగా తెలియవచ్చేది ఆయన ఈ విభజనని ఆర్థిక అంశాలతో, విదేశీ విధానాలతో ఏమాత్రం తగ్గించలేరనేది స్పష్టం. అమెరికన్లు వీటికి సంబంధించి ఉభయ పక్షాలని తప్పుపడుతున్నారు. 'ప్యూ' ప్రకారం 60 శాతం అమెరికన్లు డెమొక్రట్లకు సానుకూలంగా లేరు. అలాగే 61 శాతం రిపబ్లికన్లకు అనుకూలంగా లేరు. ఇటీవల సీప్స్ పోల్లో కనుగొన్న దాని ప్రకారం స్పందించిన వారిలో 54 శాతం డెమొక్రటిక్ కన్నా రిపబ్లికన్లు మెరుగని, వారికి ప్రజాదరణ కలదని



చెప్పగా అదే శాతం రిపబ్లికన్లుకన్నా డెమొక్రటిక్ మెరుగని అభిప్రాయపడ్డారు. వాస్తవానికి అక్కడ మెజార్టీ శాతం మాత్రం రెండు రెండేనని, ఎవరికి ఎవరు తీసిపోరని అభిప్రాయపడటం విశేషం. ఇలా ఇరు పార్టీల పట్ల అక్కడ సానుకూలత లేకుండా ఉండడం ఆశ్చర్యకరం కాదు. ఇది మూడు దశాబ్దాల క్రితం ఆరు శాతం నుండి ఇప్పటి 28 శాతానికి చేరింది. 37 శాతం మంది ఎక్కువ పార్టీలు మంచి ఎంపికకు అవసరం అంటున్నారు. ఈ నేపథ్యంలో మరో పార్టీకి లేక స్వతంత్రులకు అవకాశాలు ఈ రెండు పార్టీలు ఎంతవరకు ఇవ్వగలవు అనేది ప్రశ్నార్థకం. కానీ ఓటర్లు మాత్రం మూడో ప్రత్యామ్నాయం ప్రభావం రాజకీయ వ్యక్తుల స్థితిగతులను మెరుగుపరచడానికి దోహదపడగలవని భావిస్తున్నారు. అయితే అక్కడి మూడింట రెండువంతుల మంది రాబోవు 25 సంవత్సరాల్లో స్వతంత్ర అభ్యర్థులు నెగ్గలేరు అంటున్నారు. కేవలం 26 శాతం మంది దేశీయ సమస్యల పరిష్కారాలకు ఎక్కువ పార్టీలతో సులభ సాధ్యం అంటున్నారు. అదే మోతాదులో అదనపుపార్టీలు సమస్యల్ని మరింత సంక్లిష్టం చేస్తాయనడం గమనించదగినఅంశం. ప్రస్తుత పరిస్థితులను బట్టి అక్కడ మరోసారి ట్రంపు, బైడెన్, మధ్యపోటీ అనివార్యమైతే అది అత్యధికులకు అసంతృప్తిదాయకం. సిబిఎస్ ప్రకారం 64శాతం రిజిస్టర్ ఓటర్లు ఈఎన్నిక ప్రాథమిక ప్రక్రియ లోపభూయిష్టంగా భావిస్తున్నారు. వీటికి సంబంధించి బైడెనుకు పరిమితులు అనేకం. ఆయనకి దేశ అధ్యక్షునికి అవసరమైన మేధో సునిశితత్వం, భౌతిక ఆరోగ్య సామర్థ్యం రెండోసారి అధ్యక్షుడిగా ఉండి బాధ్యతలు నిర్వర్తించగల స్థితిలో లేవు. అక్కడ కేవలం 34 శాతం మంది మాత్రమే ఆయన రెండో తరం పూర్తి చేయగలరు అంటున్నారు. రిపబ్లికన్ల అంచనా ప్రకారమైతే బైడెన్ ఓటు అంటే కమలహారీస్‌కి వేసినట్లు అంటున్నారు. అయితే శ్వేత సౌధానికి తిరిగి ట్రంపు రావడానికి గల పరిమితులు ప్రత్యేకమైనవి. అక్కడ సగం ప్రజలు ఆయన తిరిగి ఎన్నికైతే ఈసారి గతంలో కన్నా మరిన్ని అధ్యక్ష అధికారాలను కైవసం చేసుకుంటారు అంటున్నారు. 75 శాతం మంది అది చాలా ప్రమాదకరం అంటున్నారు. డెమొక్రటిక్ వాదన ప్రకారం ట్రంప్ ఎన్నిక నిరంకుశత్వానికి ఎంపికగా అభివర్ణిస్తున్నారు. అయితే అక్కడ జాతీయ సంస్థల పట్ల ప్రజల సమ్మతి లేక అసమ్మతి రాజకీయపార్టీలకు అతీతంగా భిన్నంగా ఉంటుంది. కేవలం 27 శాతం అమెరికన్లు రాజకీయ వ్యవస్థ భాగానే ఉంది. లేదా కొంత బాగుంది అంటున్నారు. 37 శాతంమంది వీటి భవిష్యత్తుపట్ల విశ్వాసం కలిగిఉన్నారు. అయితే ఫెడరల్ గవర్నమెంట్ పట్లనమ్మకం ఎన్నడూ లేనంతగా అడుక్కు 16శాతానికి పడిపోయింది. అక్కడ కాంగ్రెస్‌పట్ల అసమ్మతి కొత్త కాదు. కానీ అక్కడ సుప్రీంకోర్టు పట్ల 54 శాతం విశ్వసనీయత సన్నగిల్లినట్లు వ్యక్తపరచడం అక్కడి ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతుంది. దాన్ని కొన్ని తీర్పులకు సంబంధించి చట్టబద్ధతకు చెందిన అంశాలు ఎలాఉన్నా కొన్నింటిలో ప్రజాక్షేత్రంలో సందేహాలు రేకెత్తించడం అపార ప్రభావం చూపడం గమనార్హం. రెండు పార్టీలలోను అసమ్మతితో నూతన తరాల తెర తీయడానికి 2028 రావాలి. అందుకు మరో ఐదుసంవత్సరాలు ఆగాలి. అప్పటికైనా అమెరికా అందుకు సన్నద్ధం అవుతుందా? అనేది ప్రశ్న. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బందీలకు హాని జరిగితే అంతు చూస్తాం

## హమాస్‌ను హెచ్చరించిన ఇజ్రాయెల్

**జెరూసలేం, అక్టోబరు 10:** ఇజ్రాయెల్ నుంచి కిడ్నాప్ చేసి గాజాకు తీసుకువెళ్లిన వారికి ఏమైనా జరిగితే హమాస్ పరిస్థితి మరింత దిగజారుతుందని ఐడిఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) హెచ్చరికలు జారీచేసింది. ఇజ్రాయెల్ దళాల ప్రతినిధి రిచర్డ్ మాట్లాడుతూ' బందీలుగా ఉన్నవారిలో ఒక్క వృద్ధురాలికైనా ఒక్క పసికందుకైనా వారు హాని చేస్తే, అది హమాస్ పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. ఈ విషయం వారికీ తెలుసు' అని హెచ్చరించారు. అంతేకాకుండా తాము ఎటువంటి హెచ్చరికలు లేకుండా బాంబింగ్ చేయమని వెల్లడించారు. ఐడిఎఫ్ దాడికి ముందు సోషల్ మీడియాలో పోస్టు చేసి లేదా వార్నింగ్ షాట్స్ పేల్చి హెచ్చరికలు జారీ చేస్తుందన్నారు. సామాన్య ప్రజలు కూడా ఆ ప్రదేశాల నుంచి వెళ్లిపోవాలని సూచిస్తామన్నారు. గాజాలోని పౌర, ప్రభుత్వ, సైనిక భవనాలను ఇజ్రాయెల్ దళాలు గుర్తించి దాడి చేస్తున్నాయా? అన్న ప్రశ్నకు ఐడిఎఫ్ ప్రతినిధి స్పందిస్తూ' అక్కడ ప్రజలు ఉండే భవనాల్లోనే ఆయుధాలు ఉంచడంతో పాటు హమాస్ నాయకులు కూడా దాక్కొంటున్నారు' అని రిచర్డ్ వెల్లడించారు. మరోవైపు ఇజ్రాయెల్ దళాలు పూర్తిస్థాయిలో గాజాపై నియంత్రణ సాధించే దిశగా అడుగువేయడంతో హమాస్ హెచ్చరికలు జారీచేసింది. ఆ సంస్థ ప్రతినిధి అబు ఉబైద మాట్లాడుతూ, తాము ఇప్పటి వరకు ఇస్లాం ప్రకారం బందీలను సురక్షితంగా ఉంచామని తెలిపాడు. అయితే ఇజ్రాయెల్ జరిపే ప్రతి ఒక్క బాంబింగ్‌కు ఓ పౌరుడిని హత్య చేస్తామని హెచ్చరించాడు. ఇప్పటికే ఇజ్రాయెల్ దాదాపు 3,00,000 మంది సైన్యాన్ని సమీకరించి హమాస్‌పై దాడి చేసేందుకు సిద్ధం చేస్తోంది. విదేశాల్లో ఉన్న వందల మంది ఇజ్రాయెల్ సైనికులు మాతృభూమికి తిరుగు ప్రయాణమవుతున్నారు. ఇజ్రాయెల్ 35 బెటాలియన్లను గాజా సరిహద్దులకు తరలించింది. భవిష్యత్తులో ఇక్కడ ఆపరేషన్ల కోసం అవసరమైన బేస్‌లు, వసతులు నిర్మిస్తోంది. గాజాలో భారీగా పదాతిదళం పోరాడాల్సి ఉంటుందని ఆ దేశం విశ్వసిస్తోంది.



### గాజాలోని 200 మిలిటెంట్ స్థావరాలపై దాడులు

గాజాలోని 200 మిలిటెంట్ స్థావరాలపై సోమవారం రాత్రి దాడులు చేశామని ఐడిఎఫ్ (ది ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) ధ్రువీకరించింది. వీటిల్లో మిలిటెంట్ల ఆయుధాలు దాచిన ఓ ప్రార్థన మందిరం, ఒక అపార్ట్‌మెంట్ భవనాన్ని కూడా కూల్చివేసినట్లు పేర్కొంది. దీంతో పాటు పలు సైనిక లక్ష్యాలను కూడా ధ్వంసం చేశామని వెల్లడించింది. దీనికి సంబంధించిన విడియోలను కూడా తమ వెబ్‌సైట్‌లో ఉంచింది. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ వాయుసేన జరిపిన దాడులతో గాజా దద్దరిల్లిపోయింది. దాదాపు 790 హౌసింగ్ యూనిట్లు కుప్పకూలగా, దాదాపు 5,330 ఇళ్లు దెబ్బతిన్నాయని ఐక్యరాజ్యసమితి హ్యూమానిటేరియన్ అఫైర్స్ కార్యాలయం వెల్లడించింది. దీంతో పాటు మూడు తాగునీటి, పారిశుద్ధ్య విభాగ కేంద్రాలు కూడా దెబ్బతిన్నాయని తెలిపింది. దీంతో దాదాపు 4,00,000 మందికి ఈ సేవలు నిలిచిపోయినట్లు వివరించింది. పాలస్తీనా వాసులు గాజా పట్టీ నుంచి వీలైనంత త్వరగా ఈజిప్ట్ వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ సైన్యం సూచించింది. ఈ మేరకు మంగళవారం ప్రకటన చేసింది.' నాకు తెలిసినంత వరకు రఫా క్రాసింగ్ (గాజా-ఈజిప్టు సరిహద్దు) ఇప్పటికే తెరిచి ఉంది. ఎవరైనా వెళ్లవచ్చు. ఇక్కడి నుంచి వెళ్లిపోమ్మని నేను వారికి చెబుతున్నాను' అని ఇజ్రాయెల్ చీఫ్ మిలటరీ ప్రతినిధి రిచర్డ్ హెక్ట్ పేర్కొన్నారు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న వారి కుటుంబాలను కలిసి సమాచారం ఇచ్చేందుకు ఇజ్రాయెల్ సైన్యం అధికారులను పంపించింది. దాదాపు 100 కుటుంబాల వద్దకు ఈ అధికారులు వెళ్లి, వారి ఆత్మీయులు గాజాలో హమాస్ వద్ద బందీలుగా ఉన్న విషయాన్ని వెల్లడించారు. కిడ్నాపునకు గురైన వారి సంఖ్య 100-150 మధ్యలో ఉంటుందని భద్రతా దళాలు ఇప్పటికే అనుమానిస్తున్నాయి.

### ఇజ్రాయెల్‌కు మద్దతుగా.. నీలం రంగులో అధినేతల భవనాలు

జెరూసలేం, అక్టోబరు 10: హమాస్ ఉగ్రవాదుల దాడితో కల్లోల పరిస్థితులు నెలకొన్న వేళ ఇజ్రాయెల్‌కు అండగా ఉండేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. హమాస్ నుంచి రక్షించుకునేందుకు ఇజ్రాయెల్ చేసే అన్ని ప్రయత్నాలకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని అమెరికా, యూకే, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ దేశాలు తాజాగా సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. అటు ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం, యూకే ప్రధాని నివాసం సహా పలు చారిత్రక కట్టడాలు, అధికారిక భవనాలపై నీలం, తెలుపు వర్ణాలను ప్రదర్శించారు. అమెరికాలో వైట్‌హౌస్, న్యూయార్క్‌లోని ది ఎంపైర్ స్టేట్ బిల్డింగ్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అధికారిక నివాసమైన 10 డౌనింగ్ స్ట్రీట్, యూకే పార్లమెంట్ ది ప్యాలెస్ ఆఫ్ వెస్ట్‌మినిస్టర్, బ్రస్సెల్స్‌లోని ఐరోపా సమాఖ్య ప్రధాన కార్యాలయం, ఫ్రాన్స్‌లోని ప్రఖ్యాత ఈఫిల్ టవర్, ఆస్ట్రేలియాలోని ప్రముఖ సిడ్నీ ఒపెరా హైస్, బెర్లిన్‌లోని ది బ్రాండెన్‌బర్గ్ గేట్ తదితర చారిత్రక కట్టడాలపై ఇజ్రాయెల్ జెండాలను, ఆ దేశ జెండాలోని నీలం, తెలుపు రంగులను ప్రదర్శించారు.' ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ ఉగ్రవాదులు పాల్పడిన మారణహోమాన్ని చూసి యావత్ ప్రపంచం దిగ్భ్రాంతికి గురైంది. ఎన్నో కుటుంబాలను వారు చిదిమేశారు. మహిళలు, చిన్నారులపై అకృత్యాలకు పాల్పడ్డారు. హమాస్ ఉగ్ర చర్యలను ఎవరూ సమర్థించరు. వాటిని విశ్వమంతా ఖండించాలి. ఇలాంటి అరాచక దాడుల నుంచి తమ పౌరులను కాపాడుకునేందుకు ఇజ్రాయెల్ చేపట్టే ప్రతి చర్యకు మేం అండగా ఉంటాం' అని ఈ దేశాలు సంఘీభావం ప్రకటించాయి.

### పాలస్తీనాకు సౌదీ మద్దతు.. ఇరాన్‌కు వార్నింగ్

ఇజ్రాయెల్- హమాస్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌కు అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు తాను అధ్యక్షుడిగా ఉంటే ఇలాంటి దాడి జరిగేది కాదని మాజీ అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. హమాస్ మిలిటెంట్ల దాడికి ప్రతిగా గాజాపై ఇజ్రాయెల్‌సైన్యం విరుచుకుపడుతోంది. నగరాన్ని అన్నివైపులా దిగ్బంధం చేసిన ఇజ్రాయెల్ హమాస్ స్థావరాలపై దాడులను తీవ్రం చేసిన క్రమంలోనే పలు దేశాలు ఇజ్రాయిల్‌కు అండగా ఉంటామని ప్రకటించాయి. సౌదీ అరేబియా తన మద్దతు తెలిపింది. పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో సౌదీ యువరాజు ప్రస్తుత పరిస్థితిపై చర్చించారని సౌదీ జాతీయ మీడియా తెలిపింది. పాలస్తీనాకు



సౌదీ మీడియా తెలిపింది. ఇజ్రాయెల్ -హమాస్ మిలిటెంట్ల మధ్య ఉద్రిక్తల నేపథ్యంలో సౌదీ అరేబియా పాలస్తీనా ప్రజలకు తోడుగా ఉంటుంది. గౌరవప్రదమైన జీవితం కోసం చట్టబద్ధమైన హక్కుల కోసం, వారి ఆకాంక్షలను నెరవెర్చుకోడానికి జరిపే పోరాటంలో పాలస్తీనా ప్రజల పక్షాన నిలబతాం" అని సౌదీ యువరాజు పాలస్తీనా అధ్యక్షుడికి స్పష్టం చేసినట్లు సౌదీ జాతీయ మీడియా తెలిపింది. గత నెలలో మహమ్మద్ బిన్ సల్మాన్ మాట్లాడుతూ.. పాలస్తీనా అంశం సౌదీ అరేబియాకు ఎంతో ముఖ్యమని, ఆ సమస్యను పరిష్కరించాలని భావిస్తున్నట్లు తెలిపారు.

### చనిపోయినట్లు నటించినా.. గుర్తించి చంపేశారు!

జెరూసలేం, అక్టోబరు 10: ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ ఉగ్రవాదులు పాల్పడిన దురాగతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గాజా



సరిహద్దులోని కిబ్బుజ్ రీమ్‌వద్ద జరిగిన నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌పై హమాస్ మిలిటెంట్లు విరుచుకుపడి విచ్చలవిడిగా కాల్పులు జరిపిన విషయం విదితమే. ముష్కరులకు భయపడి చెట్లు, పొదల చాటున దాకున్క వారినీ వెతికి మరీ మిలిటెంట్లు కాల్చి చంపారు. ప్రాణాలు కాపాడుకునేందుకు ఓ మహిళ చనిపోయినట్లు నటించినా, ఆమె శ్వాసను గుర్తింరి మరీ ఉగ్రవాదులు ప్రాణం తీశారంటే హమాస్ నరమేధం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ టివి హోస్ట్ మాయన్ ఆడమ్ చెల్లెం మాపల్ ఆడమ్ గత శనివారం తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌కు వెళ్లింది. కాసేపటికే ఆ ప్రాంతాన్ని హమాస్ ఉగ్రవాదులు చుట్టుముట్టడంతో వీరిద్దరూ పారిపోయేందుకు ప్రయత్నించారు. ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితుల్లో ఓ ట్రక్కు కింద దాక్కని చనిపోయినట్లు నటించారు. అయితే వీరిని ముష్కరులు గుర్తించారు. దగ్గరికొచ్చి చూసి శ్వాస ఉన్నట్లు గుర్తించి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మాపల్ ఆడమ్ ప్రాణాలు కోల్పోగా, ఆమె బాయ్‌ఫ్రెండ్ రోయ్ తీవ్రంగా గాయపడ్డాడు. చనిపోవడానికి ముందు మాపల్ అక్కడి పరిస్థితిని ట్రక్కు కింద నుంచి ఫోటో తీసి తన సోదరికి పంపించింది. ఆ ఫోటోను మాయన్ ఆడమ్ తన ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ జరిగిన దారుణాన్ని వివరించార.' మాపల్ తీసిన చివరి ఫోటో ఇది. ప్రాణాలు కాపాడుకోవడం కోసం కొన్ని గంటల పాటు ఆమె కదలకుండా చనిపోయినట్లు నటించింది. కానీ ఉగ్రవాదులు ఆమెను అతి దారుణంగా చంపేశారు. తన బాయ్‌ఫ్రెండ్ తుపాకీ గాయాలతో ఆమె పక్కన పడిపోయాడు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మాపల్ కొంతకాలం పాటు ఇజ్రాయెల్ మిలిటరీలో పనిచేశారు. ఈ మ్యూజిక్ పార్టీ వద్ద హమాస్ జరిపిన దాడిలో 260 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఇజ్రాయెల్‌పై మెరుపుదాడికి దిగిన హమాస్ మిలిటెంట్లు దేశంలో మారణహోమం సృష్టించారు. ప్రతిగా ఇజ్రాయెల్ సైన్యం గాజాలోని హమాస్ స్థావరాలపై బాంబులతో విరుచుకుపడింది. ఇరువైపులా ప్రాణ నష్టం దాదాపు 1600లకు చేరింది.

### నేను అధ్యక్షునిగా ఉంటే, ఇజ్రాయెల్‌పై దాడి జరిగేది కాదు: డొనాల్డ్ ట్రంప్

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు. ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదుల దాడులకు బైడెన్ బాధ్యత వహించాలంటూ దుయ్యబట్టారు. తాను అధ్యక్షునిగా పనిచేసిన కాలంలో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకున్నట్లు చెప్పారు. న్యూ హాంప్‌షైర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ట్రంప్ ఈ మేరకు మాట్లాడారు.' అమెరికాకు ఎందరో వస్తుంటారు..పోతుంటారు. ఆ డేటా మన దగ్గర ఉండదు. చాలా కేసుల్లో ఇలా మనదగ్గర ఉండి వెళ్లిన వారే వివిధ దేశాల్లో దాడులు చేస్తుంటారు. ఇజ్రాయెల్‌లోనూ ఇలాంటివారే దాడులకు పాల్పడుతున్నారు. బైడెన్ అమెరికాకు ఏమీ ప్రయోజనం చేకూర్చే పనులు చేయలేదు. నేను అధ్యక్షునిగా ఉంటే, ఇజ్రాయెల్‌పై దాడి జరిగి ఉండేది కాదు'అని ట్రంప్ అన్నారు. ఇజ్రాయెల్‌పై దాడులు చేస్తున్న హమాస్ దళాలు, పిల్లలను, మహిళలను దారుణంగా హింసిస్తున్నారని ట్రంప్ తెలిపారు. తాను ప్రధానిగా ఉన్న కాలంలో స్థిరమైన శాంతిని నెలకొల్పినట్లు వెల్లడించారు. పెద్దన్నగా మారణోమాలకు అమెరికా అడ్డుకట్ట వేసేదని తెలిపారు.' హమాస్ దాడులు అవమానకరం. ఈ దాడులను ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్ ఎంతో పోరాడుతోంది. పాపం, అమెరికన్ పన్ను చెల్లింపుదారుల డాలర్లు ఈ దాడులకు నిధులు సమకూర్చాయి. బైడెన్ అడ్మినిస్ట్రేషన్ నుంచి వచ్చిన అనేక నివేదికలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. అమెరికా బలహీనమవుతుందని చెప్పడానికి ప్రస్తుత ఘటనలే నిదర్శనం' అని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధంలో మృతుల సంఖ్య దాదాపు 1600కు చేరింది. హమాస్ మిలిటెంట్ల దాడిలో ఇజ్రాయెల్‌లో 700 మందికిపైగా బలయ్యారు. ఇజ్రాయెల్ సైన్యం ఎదురుదాడిలో గాజాలో 500 మందికిపైగా మరణించారు. ఇరువైపులా వేలాది మంది క్షతగాత్రులుగా మారారు. ఇజ్రాయెల్‌లో 130 మందికిపైగా పౌరులను బందీలుగా పట్టుకున్నామని, వారంతా తమ ఆధీనంలో ఉన్నారని హమాస్ ప్రకటించింది.

# శరద్‌పవార్ వర్గం పిటిషన్‌పై 13న సుప్రీంలో విచారణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, ఆయన మద్దతుదారులైన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించాలంటూ ఎన్సీపిలోని శరద్ పవార్ వర్గం దాఖలు చేసిన పిటిషన్ ఈ నెల 13న సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఈ పిటిషన్ ప్రధానన్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్, జస్టిస్ జెబిపార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర ధర్మాసనం ముందుకు వచ్చింది. శివసేన ఎమ్మెల్యేలకు సంబంధించిన మరో పెండింగ్ పిటిషన్‌తో కలిపి విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు మద్దతిచ్చిన శివసేన ఎమ్మెల్యేల అనర్హత విషయమై నిర్ణీత వ్యవధిలోగా నిర్ణయం తీసుకోవాలని మహారాష్ట్ర స్పీకర్‌కు సెప్టెంబరు 18న సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. అయితే ఇంతవరకు స్పీకర్ చర్యలుమీ తీసుకోలేదు. ఈ రెండు కేసుల్లో తాము ఏమి చేయాలన్నది శుక్రవారం నిర్ణయిస్తామని ధర్మాసనం పేర్కొంది. గుజరాత్ అల్లర్ల (2002) సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం చేసి, ఆమెకుటుంబంలో ఏడుగురి సభ్యులను హతమార్చిన కేసులో 11 మంది దోషుల ముందస్తు విడుదలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు బుధవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు సోమవారం జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ రోజే తుది వాదనలు విని విచారణ ముగించే అవకాశం ఉంది. అల్లోపతి ఔషధాలపై వ్యాఖ్యలకు గాను దేశంలోని వివిధ ప్రాంతాల్లో తనపై నమోదైన కేసుల్లో చర్యలను నిలిపివేయాలని కోరుతూ యోగా గురువు రాందేవ్ బాబా వేసిన పిటిషన్‌పై కేంద్రం, బీహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల స్పందనను సుప్రీంకోర్టు కోరింది. ఈ మేరకు సోమవారం నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో సమాధానమివ్వాలని జస్టిస్ ఎ.ఎస్.బోపన్న, జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు కూడా నోటీసు జారీ అయింది.



# జమ్మూలో ఇద్దరు లష్కరే ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్, అక్టోబరు 10:** జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్‌లో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు లష్కరే తోయిబా ఉగ్రవాదులు హతమయ్యారు. మంగళవారం తెల్లవారుజామున షోపియాన్‌లోని అల్షిపొరా ప్రాంతంలో స్థానిక పోలీసులతో కలిసి భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడడంతో ప్రతి దాడిగా జరిపిన కాల్పుల్లో ఇద్దరు టెర్రరిస్టులు చనిపోయారని జమ్మూకశ్మీర్ పోలీసులు ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. మృతులను మోరిఫత్ మక్బూల్, జాజిమ్ ఫరూఖ్ అలియాస్ అబ్రార్‌గా గుర్తించారు. ఇరువురు లష్కరే తొయిబా ఉగ్ర సంస్థకు చెందిన వారని పోలీసులు వెల్లడించారు. అయితే కశ్మీరీ పండిట్ సంజయ్ శర్మ హత్యలో ఈ ఉగ్రవాదుల హస్తం ఉందని పోలీసులు తెలి పారు.

# కేజ్రీవాల్‌కు మరో షాక్.. ఆప్ ఎమ్మెల్యే ఇంట్లో ఇడి దాడులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** దేశంలో విడుదలైన వేళ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలకు షాక్‌లు తగులుతున్నాయి. ఆప్ ఎమ్మెల్యేల అమానతుల్లా ఖాన్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)సోదాలపై ఆప్ నేతలు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే ఢిల్లీలో ఆప్ నేతల ఇళ్ళపైకేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు కొనసాగుతునే ఉన్నాయి. ఆప్ ఎమ్మెల్యే అమానుతుల్లా ఖాన్ ఇంట్లో ఈడీ తనిఖీలు చేపట్టింది. అమానుల్లా ఢిల్లీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్‌గా ఉన్నసమయంలో జరిగిన అక్రమ నియామాకాలకు సంబంధించి సీబీఐ, ఏసీబీ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఆప్ ఎమ్మెల్యే మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారనే కోణంలో విచారిస్తున్నది. తెల్లవారు జాము నుంచి ఢిల్లీలోని ఆయన నివాసంలో సోదాలు నిర్వహిస్తున్నది. ఈడీ సోదాలపై ఆప్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌ను ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తదనంతరం సంజయ్ సింగ్‌ను కోర్టులో ప్రవేశపెట్టగా.. ఢిల్లీలోని రెవెన్యూ కోర్టు ఆయనకు ఐదు రోజులు ఈడీ కస్టడీని విధించింది. దీంతో, లిక్కర్ స్కాం గురించి సంజయ్ సింగ్‌ను ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఇక, ఆప్ నేతల ఇళ్లపై కేంద్ర దర్యాప్తు సంస్థలు సోదాలు చేపట్టిన నేపథ్యంలో కేజ్రీవాల్ సర్కార్‌కు వ్యతిరేకంగా బీజేపీ నేతలు నిరసనలు తెలుపుతున్నారు. కేజ్రీవాల్ వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.



# కొత్త తరాన్ని మరింత ప్రోత్సహిద్దాం

## భవిష్యత్‌లో నూతన స్టార్టప్‌ల ద్వారా సాంకేతిక విప్లవాలు

## ఆర్యభట్ట నుంచి చంద్రయాన్-3 దాకా ఇస్రో పరుగులు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 10 ప్రభాతవార్త** ఆర్యభట్ట నుంచి చంద్రయాన్-3 ప్రయోగం దాకా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అంచలంచెలుగా అభివృద్ధి చెందిందని, భవిష్యత్ ప్రయోగాలు ఇంకెంతో ఉత్సాహంగా సరికొత్త సాంకేతిక వ్యవస్థలను ఆవిష్కరించనున్నాయని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి విశ్రాంత కార్యదర్శి డాక్టర్ టి.రామస్వామి పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు విద్యా రంగంలోనూ ఎన్నో మార్పులు తీసుకొచ్చిన పద్మభూషణ్ అవార్డు గ్రహీత రామస్వామి మంగళవారం సాయంత్రం షార్‌లోని ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో జరిగిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2023 ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచానికి అంతరిక్ష రంగంలో ఒక విశ్వగురులా ఇస్రో అభివృద్ధి సాధిస్తోందని, దీన్ని ఇంకా నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నూతన స్టార్టప్‌ల ద్వారా అంతరిక్ష రంగంతో పాటు వివిధ రంగాల అభివృద్ధి ఎంతో దూరంలో లేదన్నారు. భారత్ ఇప్పటిదాకా సాధించిన వివిధ రంగాల అభివృద్ధి గురించి ఆయన వివరణాత్మకంగా చెప్పారు. అందుకు కారకులైన, ప్రపంచానికి ఆదర్శనీయులైన మేధావుల గురించి కూడా రామస్వామి పేర్కొన్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తన ప్రసంగంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా నిర్వహించిన వివిధ కమిటీల నిర్వాహకులను అభినందించారు. షార్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో ఇస్రోపై నిర్వహించిన వివిధ అంశాల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశామని చెప్పారు. శ్రీహరికోటలో ప్రతిభావంతులైన విద్యార్థులకు కూడా ఈ సందర్భంగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.



**ఆకట్టుకున్న సౌండింగ్ రాకెట్ ప్రయోగం:** అంతరిక్ష వారోత్సవాల ముగింపురోజు శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి ఆర్‌హెచ్ 200 మినీ రాకెట్‌ను ప్రయోగించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బడిపిల్లలు ఈ ప్రయోగాన్ని ఆసక్తిగా తిలకించి కేరింతలు కొట్టారు. షార్ ఆధ్వర్యంలో గత వారంరోజులుగా జరిగిన అంతరిక్ష వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. వివిధ ప్రాంతాల్లో ఇస్రో ప్రదర్శనలు తిలకించిన వారి వివరాలను షార్ యాజమాన్యం ప్రకటించింది. మొత్తం ఒక లక్షా 50వేల 512 మంది తమ రాకెట్ నమూనాలు, ఉపగ్రహ నమూనాలను తిలకించినట్లు పేర్కొన్నారు. ఏపీలోని రాజమండ్రిలో 29 వేల 300 మంది, కర్నూలులో 20వేల 743 మంది, వైజాగ్‌లో 22వేల 700 మంది, తమిళ నాడులోని తిరుచ్చిలో 10వేల 902 మంది, కోయంబత్తూరులో 15 వేల మంది, విల్లుపురంలో 24వేల 864 మంది, ఒరిస్సాలోని పూరీలో 15వేల 300 మంది, శ్రీహరికోటతో పాటు తిరుపతిలో 11వేల 700 మంది తమ ప్రదర్శనలు ఈ సారి ఆసక్తిగా తిలకించినట్లు చెప్పారు. మొత్తం 35 వేల 453 మంది విద్యార్థులు ఈ కేంద్రాలలో వివిధ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ ఎ.సయ్యద్ హమీద్, షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల కమిటీ ఛైర్మన్, డిప్యూటీ డైరెక్టర్ ఆర్.సెంథిల్‌కుమార్, స్థానిక కార్యక్రమాల సబ్ కమిటీ ఛైర్మన్ ఎస్.శంభుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డికె శివకుమార్ శాశ్వతంగా తీహార్ జైలుకే! హెచ్ డి సంచలన వ్యాఖ్యలు

**బెంగళూరు, అక్టోబరు 10:** కర్ణాటక డిసిఎం డికె శివకుమార్ తీహార్ జైలుకు వెళ్లి వచ్చారని, ఆయన శాశ్వతంగా తీహార్‌కు తిరిగి వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదని కర్ణాటక మాజీ ముఖ్య మంత్రి హెచ్‌డి కుమార స్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. కుమార స్వామి వ్యాఖ్యలను ఉప ముఖ్య మంత్రి డికె శివకుమార్ తప్పుబట్టారు. బెంగళూరులో మీడియాతో మాట్లాడిన డికె శివకుమార్ కుమారన్న (కుమారస్వామి) గతంలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేయబోతున్నారో ఆయన మాటలతోనే చెప్పారని డిసిఎం డికె శివకుమార్ వ్యంగంగా అన్నారు. కుమారస్వామి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నా మీద, నా సోదరి, సోదరుడిపైనా, నా భార్యపైనా కేసులు పెట్టారని డికె శివకుమార్ గుర్తుచేశారు. తర్వాత ఇప్పుడు కుమారస్వామి ఏం చేయాలో చెప్పాడు. ఇక ఈ విషయం గురించి తర్వాత మాట్లాడు కుందాం అన్నారు. కాంగ్రెస్, జెడిఎస్‌ల సంకీర్ణ ప్రభుత్వం పతనానికి డికె శివకుమార్ కారణ మని కుమార స్వామి చేసిన ఆరోపణలపై డికె శివకుమార్ మండిపడ్డారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో కుప్పకూలిపోతుందని చెప్పిన కుమారస్వామి వ్యాఖ్య లపైన డికె శివకుమార్ స్పందించారు. కుమారస్వామి చాలా పెద్ద వ్యక్తి. ఆయన జాతకాలు బాగా చెబుతారని, మా ప్రభుత్వం ఎలా కూలి పోతుంది అని ఆయన ఎలా చెప్పారు అని పూర్తి సమా చారం తెలుసుకుని మాట్లాడుతానని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ అన్నారు. బెంగళూరు నగరంలో 5వేల చదరపు అడుగుల భవనం ఉన్న యజ మానులు బిబిఎంపికి 2వేల చదరపు అడుగుల కట్టడం ఉన్న ట్లు తప్పుడు లెక్కలు చూపించి ఆస్తి పన్ను ఎగవేస్తున్నారని, అలాంటి అక్రమాలు అరికట్టి అన్ని సక్రమంగా ఉండేటట్లు చూస్తామని డికె శివకుమార్ అన్నారు. అక్రమ కట్టడాలతో పాటు కరెంట్ బిల్లులు కూడా ఇలాగే ఉన్నాయని, వాటి సమాచారం సేకరించాలని సంబంధిత అధికారులకు ఆదే శాలు జారీచేశామని డికె శివకుమార్ వివరించారు.



# ఆంగ్ల భాష విశ్వవ్యాప్త ఉపాధికి మార్గం: కేరళ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్యామలా శశిధరన్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు10, ప్రభాతవార్త: ఆంగ్ల భాషపై పట్టు సాధిస్తే విశ్వవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయని యూనివర్సిటీ ఆఫ్ కేరళ ఇంగ్లీష్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ శ్యామలా శశిధరన్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని బాలమోహన్ దాస్ సెమినార్ హాల్‌లో మంగళ వారంరో నేటి ఆధునిక ఆంగ్ల భాష ప్రధాన్యత - ప్రపంచ ఔచిత్యం' అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కీలకో పన్యాసకులుగా పాల్గొన్న ప్రొఫెసర్ శ్యామలా శశిధరన్ మాట్లాడుతూ నేడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా ఆంగ్లభాషకు ఉన్న ప్రధాన్యత కనిపిస్తుందన్నారు. సాధారణ ప్రజలతోపాటు, పేద కుటుంబాలలో కూడా ఆంగ్ల భాషపై ఆసక్తి పెరిగిందని పేర్కొన్నారు. మనదేశంలోని నాగాలాండ్ రాష్ట్రం ఆంగ్లభాషను మొదటి భాషగా అమలుచేస్తుం దన్నారు. ఆంగ్ల భాషతో ప్రతి ఒక్కరి జీవితంలో మార్పులు వస్తాయ న్నారు. నేటితోపోలిస్తే అవి చాలా వరకు మెరుగ్గా ఉంటాయన్నారు. ఎందుకంటే ప్రతి అంశంలో ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరుగుతుందని వివరించారు. ఉదాహరణకు ప్రతి ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం ఆంగ్ల భాషతో ముడిపడి ఉందన్నారు. ట్రేడ్ అండ్ కామర్స్, సోషల్‌మీడియా ఇలా నేడు ప్రతీఒక్కరు ఉపయోగించే భాషగా ఆంగ్లభాష అవతరించిం దన్నారు. ఇదిలా ఉంటే మాతృభాషను కాదని ఆంగ్లభాషకు ప్రాధాన్యత ఇస్తుండటంపై చేస్తున్న విమర్శలపై స్పందించారు. మాతృ భాషకు ఎటువంటి డోకా ఉండదని ఎందుకంటే పుట్టినప్పటి నుంచి ఊహా వచ్చేంత వరకు మాతృభాష జీవితంతో ముడిపడి ఉంటుందన్నారు.



ప్రొఫెసర్ శ్యామలా శశిధర్‌ని సన్మానిస్తున్న విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్

# బాబు తో మేము సైతం... మాజీ మేయర్ సుంకర పావని

**కాకినాడ అక్టోబరు 10 (ప్రభాతవార్త):**

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మాజీ మేయర్ కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నల్ల బెలూన్లు వదలి బాబు తో మేము అనే ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తు, రోడ్డు పై నిరసన తెలిపారు. అనంతరం పావని తిరుమల కుమార్ మాట్లాడుతు 14 సంవత్సరాలు అవినీతి మచ్చ లేకుండా ముఖ్యమంత్రి పనిచేసిన 75 స%శీ%: లు చంద్ర బాబు నాయుడు గారిని 32 రోజులుగా అక్రమంగా జైలులో ఉంచి పైశాచిక అనందం పొందుతున్న వైసీపీ నాయకులను ప్రజలు గమనిస్తున్నారని, అధికార దాహంతో విర్రవీగుతున్న జగన్ రెడ్డికీ పతనం తప్పదని, మళ్ళీ జైలు జీవితమేనని సుంకర పావని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , చల్ల పార్వతీ, పాలిక సత్య, నక్కా జ్యోతి, రేలంగి లక్ష్మి తదితరులు పాల్గున్నారు.



# కాకినాడ కార్తికేయ బిల్డింగ్ సొసైటీ ఖాతాదారులకు 21 కోట్లు టోకరా

**కాకినాడ అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**

కాకినాడ కార్తికేయ బిల్డింగ్ సొసైటీ ఖాతాదారులకు 21 కోట్ల టోకరా చేయడంతో మంగళవారం కాకినాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద బాధితులు ఆందోళన చేపట్టారు. దీంతో మాజీ మేనేజర్ హుస్సేన్, భార్య మాజీ డైరెక్టర్ అంజుమ్ సుల్తానా ఇద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ బ్యాంకుకు చెందిన 356 ఖాతాదారుల 21 కోట్ల 58 లక్షల రూపాయలు మాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష తో ప్రజల ఆరోగ్య భద్రత

## మంత్రి విశ్వరూప్

**అమలాపురం టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త.**

ప్రజల ఆరోగ్య రక్షణకోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రవేశపెట్టి అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, కుడిపూడి సూర్యనారాయణ రావు విచ్చేశారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలో భాపయ్య అగ్రహారం లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన స్టాల్స్ ను నిశితంగా పరిశీలించి వైద్య సేవలు గూర్చి ఆరా తీశారు. ఇద్దరు పీహెచ్సీ వైద్యులు మరో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు వైద్య సేవలు పూర్తి స్థాయిలో సూచించారు. అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ ద్వారా రిఫరల్ వైద్య సేవలు అందించడంతోపాటు వైద్య శిబిరాలు అనంతరం రిఫరల్ కేసుల పట్ల పలు వైద్య సేవలు నిరంతరాయంగా అందించాలని ఆదేశించారు. ఈ శిబిరాలలో ఐసీడీఎస్, అంగన్ వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్స్ చూపరులను ఎంతగానో ఆకట్టు కున్నాయని ,పోషక విలువలతో కూడిన ఆకుకూరలు, కూరగా యలు, పండ్లు, వివిధ రకాల పప్పుధాన్యాలు వంటివి ఆకర్షణగా నిలిచాయన్నారు. అంతేకాక అంగన్వాడీ ద్వారా అందించే బాలామృతం పిండితో తయారు చేసిన వివిధ రకాల పిండివంటలు నోరూరించేలా ఉన్నాయన్నారు. అదేవిధంగా శిబిరంలో అన్ని వైద్యశిబిరాలలో కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సి కుడిపూడి లు పలు వైద్య పరీక్షలను వైద్యులచే నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాలలో వైస్ చైర్మన్ నాని రాజు, సంసాని బులినాని, కొల్లాటి దుర్గా భాయ్, గొవ్వాల రాజేష్, నాగారపు వెంకటేశ్వర రావు, చిత్రపు రామకృష్ణ, కుడిపూడి భరత్, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ దంగేటి డోలమణి రుద్ర, జడ్పిటిసి పందిరి శ్రీహరి, ఎంపీపీ భాగ్యలక్ష్మి, నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

**రంపచోడవరం. అక్టోబర్ 10. ప్రభాతవార్త.**

ఏజెన్సీని అభివృద్ధిపరిచే విధంగా స్వచ్ఛంద సంస్థల ముందుకు రావాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ఉమా ఎడ్యుకేషన్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎస్వీ రెడ్డి వారి ఆధ్వర్యంలో వికలాంగులకు చెక్కులు. వికలాంగుల చిన్నపిల్లలకు ఐదు రకాల న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమానికి ప్రాజెక్ట్ అధికారి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ సమాజ ఆధార్ పునరావాస కేంద్రాల ద్వారా సంరక్షకుల కార్యక్రమం నుండి 50 మంది వికలాంగులకు ఉపాధి నిమిత్తం మూడు లక్షల రూపాయలు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ఏజెన్సీలోని ఎంతమంది వికలాంగులు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీయగా రంపచోడవరం. గంగవరం. దేవి పట్టణం మండలాలలో సుమారు 900 మంది వికలాంగులు ఉన్నట్టు సంస్థ అధికారి యస్ ఎ నాయుడు ప్రాజెక్ట్ అధికారి వారికి వివరించడం జరిగింది. అదేవిధంగా రెండు నెలలకు సుమారు వందమంది వికలాంగుల పిల్లలకు పోషక ఆహార కిట్లు అందజేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి వారికి ఆయన తెలియజేయడం జరిగింది. ఏజెన్సీలోని ఆరోగ్య. విద్య . జీవన ఉపాధులు. సింగిల్ సాధికారిక పునరావాస కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి వారికి ఆయన వివరించడం జరిగింది. ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మి. వైద్యాధికారులు ఎ. రాంజీ. ఈ సమస్త కు సంబంధించిన అధికారులు సిబ్బంది వికలాంగులకు సంబంధించిన తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మతాబులు తయారీ కేంద్రం పై దాడి..

## మతాబులు, ముడిచరుకు స్వాధీనం..

**అంబాజీపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త..**

దీపావళి పండుగను పురస్కరించుకుని ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న మతాబులుతయారీ కేంద్రంపై పోలీసులు, రెవెన్యూ అధికారులు మంగళవారం దాడి చేసి మతాబుమందును, మతాబులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు తెలిపినవివరాలు ఇలా ఉన్నాయి. అంబాజీపేట ఎస్ఆర్ఎంటీ ఎదురుగా ఉన్న వీధిలోఅక్షింతల శ్రీధర్ తన ఇంట్లో మతాబులు తయారు చేస్తున్నాడు. అతని ఇంట్లో సుమారు4 టన్నుల మతాబు మందును నిల్వ ఉంచడాన్ని సీఐ డి. ప్రశాంత్ కుమార్, ఎస్సైఎ. చైతన్య కుమార్, డిప్యూటీ తహసీల్దార్ పి. నాలపద్మలక్ష్మిలు గుర్తించారు. శ్రీధర్ ఇంటిలోనే మతాబులు తయారు చేస్తున్నాడన్నారు. సుమారు వీటి విలువరూ. 2లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. బాణాసంచా కేంద్రాల వద్ద కనీస జాగ్రత్తలు పాటించకుండా ఇంటిలో అభద్రతగా నిర్వహిస్తున్నాడన్నారు. అతని వద్దనుండి మతాబు మందుతో పాటు తయారు చేసిన మతాబులను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై ఎ. చైతన్యకుమార్ తెలిపారు. రానున్న దీపావళినిపురస్కరించుకుని ఎవరైన అనుమతులు లేకుండా బాణా సంచా విక్రయించడం, నిల్వచేయడం, తయారు చేయడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐప్రశాంత్ కుమార్ హెచ్చరించారు.



# మహాలయ పక్షం ద్వారా తీరిన కర్ణుడి క్షుద్బాధ.

**అమలాపురం, అక్టోబరు 10, ప్రభాతవార్త**

కురుక్షేత్ర సంగ్రామంలో మరణించిన వీరులు పాపపుణ్యాల ఆధారంగా స్వర్గ, నరకాలకు చేరుకున్నారు. వారిలో కర్ణుడు స్వర్గానికి వెళుతుండగా మార్గమధ్యంలో దాహంగా అనిపించి, నీటిని తాగబోతే నీరు బంగారు ద్రవంగా మారిపోయింది. ప్రతిసారీ అంతే. విపరీతమైన క్షుద్బాధతో కంటికి ఎదురుగా ఉన్న చెట్టు నుండి పండును కోసుకుని తినబోతే, బంగారు పండుగా మారిపోయింది. ఏది తినబోయినా, ఏది తాగబోయినా మొత్తం బంగారు మయంగా మారిపోయి ఆకలి, దాహం తీరడం లేదు. నిరాశా నిస్పృహలతో ఉన్న కర్ణునికి శ్రావ్యమైన అశరీరవాణి వినిపించింది. కర్ణా దానశీలిగా పేరొందిన నీవు, నిరుపేద బ్రాహ్మణుడు ఒకరు నీ వద్దకు వచ్చి, మహారాజా ఆకలితో కడుపు నకనకలాడి పోతోంది, నాకింత అన్నం పెట్టించండి అని అడిగితే, దానకర్ణుడగా గొప్ప ఖ్యాతి పొందిన నీవు, కేవలం అన్నం పెట్టి ఎలా పంపగలనని ఆలోచించి, మోయలేని బరువుతో ఉన్న బంగారు నాణేల సంచిని అతని వీపుమీద పెట్టించటం, ఆ బరువును మోయలేక చతికిల బడిన అతనిని భటుల చేత బయటకు పంపించిన విషయం జ్ఞాపకం చేసుకో కర్ణా. వజ్రవైఢూర్యాలు, బంగారం, వెండి, ధన రూపంలో దానాలు చేసిన నీవు, కనీసం ఒక్కరికి కూడా అన్నం పెట్టి వారి ఆకలి తీర్చలేదు. అందువల్లే నీకీ దుస్థితి ఏర్పడింది అని అశరీరవాణి పలికింది. కర్ణునికి తాను చేసిన తప్పిదం జ్ఞాపకం వచ్చింది. ఆ సంఘటన పర్యవసానం ఇంత తీవ్రంగా ఉంటుందని తెలియని కర్ణుడు, తన తండ్రి అయిన సూర్యదేవుని వద్దకు వెళ్లి, ఆయనకు జరిగిన విషయమంతా విన్నవించాడు. క్షుద్బాధతో ఆకలన్నవారికి అన్నం పెట్టి కడుపు నింపే కనీస బాధ్యతని విస్మరించిన తనకు ప్రాయశ్చిత్తం ఏమిటో తెలపమని ప్రార్థించాడు. సూర్యభగ వానుడు, దేవేంద్రుడు, దేవతలు అంతా కలసి కర్ణునికి పరిష్కార మార్గాన్ని సూచించారు. కర్ణా, మహాలయం మొదలౌతున్న ప్రస్తుత సమయంలో ప్రాయశ్చిత్తం చేసుకునే మహాత్వ పూర్వక అవకాశాన్ని వినియోగించుకో, సశరీరంతో భూలోకానికి వెళ్ళమన్నారు. భూలోకంలో ప్రవేశించగానే నువ్వు మరో



రూపం పొందుతావు అక్కడ భాద్రపద పౌర్ణమి నుండి అమావాస్య వరకు పితరులకు తిలతర్పణ, పిండ ప్రధాన, శ్రాద్ధకర్మలు నిర్వ హించి, ప్రతీరోజు అందరికీ అన్న ప్రసా దాన్ని స్వయంగా అందించమని శెలవిచ్చారు. ఆ తరువాత తిరిగి స్వర్గానికి చేరుకోవచ్చని తెలిపారు. భూలోకం చేరిన కర్ణుడు మరో రూపం పొంది, మహాలయపక్షంలో ప్రతీరోజూ అన్న ప్రసా దంతో అందరి ఆకలి తీర్చేవాడు. అందరికీ ఆహారం అందించే సమయంలో కర్ణుని కడుపు కూడా నిండిపోతుండేది. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టి కడుపు నింపాలి కానీ, ఇతరములైనవి దానం చేస్తే ప్రయోజనం లేదని తెలుసు కున్నాడు కర్ణుడు. అన్నం ద్వారా జీవులు పరిణామక్రమంలో అధ్యాత్మికోన్నతిని, భగవత్సాక్షా త్కారాన్ని ఏవిధంగా పొందుతు న్నారో అనుభవ పూర్వకంగా తెలుసుకున్న కర్ణునికి దివ్యనేత్రం వికశించి, అన్నం సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపంగా దివ్య దర్శనం కలిగింది. పితరులకు నిర్వహించే తిలతర్పణ, పిండప్రధాన, శ్రాద్ధకర్మల ప్రాధాన్యతను, విశిష్టతను, వైభవాన్ని, మహ త్యాన్ని తెలు సుకుని దివ్యత్వాన్ని ప్రసాదించే మార్మి కమైన కర్మకాండలను మహా లయ పక్షంలో శ్రద్ధతో ఆచరించి, పితృదేవతల, పితృల అనుగ్రహం పొంది, దివ్యదేహంతో స్వర్గానికి చేరుకున్నాడు.

# సిఎం జగన్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

**కాకినాడ అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**



నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకానికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల గృహ నిర్మాణాలు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సామూహిక గృహప్రవేశ కార్య క్రమానికి ఈనెల 12న రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోమర్లకోటకు రానున్నారని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా పేర్కొన్నారు. సామర్లకోట ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ దవులూరి దొరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, ముఖ్యమంత్రి భద్రత సిబ్బంది, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత పెద్దాపురం-జీ.రాగంపేట రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ ను పరిశీలించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం సామర్లకోట ఈటీసీ జగనన్న కాలనీలో గృహప్రవేశాలకు సిద్ధం చేసిన గృహ సముదాయాల లబ్ధిదారులతో మాట్లాడారు. ఈటీసీ కాలనీలో సిద్ధం చేసిన పార్కులు, దివంగత వైఎస్ఆర్ విగ్రహం, స్వాగత ద్వారాలు, ఫోటో ప్రదర్శనకు సిద్ధం చేసిన స్టాల్స్ ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం బహిరంగ సభ ఏర్పాటుచేసిన సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుని సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సామర్లకోట పర్యటనకు సంబంధించి ఈ నెల 12 గురువారం పెద్దాపురం రోడ్డులో సిద్ధం చేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారని, 2.2 కిలోమీటర్ల మేర రోడ్ షో అనంతరం సామర్లకోట జగనన్న కాలనీకి చేరుకుని సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమానికి శ్రీకారం చుడతారన్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొంటారని కలెక్టర్ వివరించారు. సామర్లకోట ఈటీసీ జగనన్న కాలనీకి సంబంధించి 1,003 గృహాలు పూర్తిచేసుకోవడం జరిగిందన్నారు. కాలనీలో ఉన్న అన్ని గృహాలకు తాగునీరు, విద్యుత్ కనెక్షన్ తో పాటు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సామర్లకోట పర్యటనకు సంబంధించి పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల నుంచి మొబిలైజేషన్ ఉన్న నేపథ్యంలో ప్రధానంగా ప్రత్తిపాడు, జగ్గంపేట, పిఠాపురం, కాకినాడ ప్రాంతాల నుంచి ఎక్కువమంది ప్రజలు వచ్చేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. సామాన్య ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో 5 లక్షల గృహాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 12న సామర్లకోట ఈటీసీ జగనన్న కాలనీలో సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలు సీఎం లాంఛనంగా ప్రారంభించనున్నారని ఈ కాలనీలో గృహాలు నిర్మించడం మాత్రమే కాకుండా ప్రజలు జీవనానికి అవసరమైన అంతర్గత రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి ఇతర మౌలిక సదుపాయాలు అన్నిటిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.బి అడిషనల్ ఎస్పీ ప్రేమ్ కాజల్, ఎ.ఆర్ ఎస్పీ బి.సత్యనారాయణ, అదనపు ఎస్పీ పీ.శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎన్.వీ.వీ. సత్యనారాయణ, జే సీతారామరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా వారోత్సవాలు

**అమలాపురం,అక్టోబరు10,ప్రభాతవార్త.**

అమ లాపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ఈనెల 9వతేదీ నుండి తపాలా వారోత్సవాలు జరగనున్నాయని పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్.శ్రీధర్ తెలిపారు.13వ తేదీ వరకు డివిజన్ వ్యాప్తంగా జరుగు తాయని అందులో భాగంగా భాగంగా ప్రతీ తపాలా కార్యాలయంలో కార్యక్రమాలు నిర్వహించ బడతాయన్నారు. 11వతేదీ బుధవారం ఫిలాటేలీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు,ఖాతాదారులకు స్టాంపుల సేకరణ పై అవగాహన కల్పించడం ద్వారా ఫిలటేలీ డిపాజిట్ ఖాతాలను తెరుచుట జరుగుతుందన్నారు.డిజిటల్ ఇండియా థీమ్ పై లెటర్ రైటింగ్ కాంపిటీషన్ ,అవగాహన సదస్సు స్కూల్లో నిర్వహిస్తామన్నారు. ఫిలాటేలీ దినోత్సవం పురస్కరించుకుని ప్రముఖ ఫిలటేలిస్ట్ పుత్స కృష్ణ కామేశ్వర్ చే ఫిలటేలీ స్టాంప్స్ ప్రదర్శన వాగ్దేవి స్కూల్లో మద్యానం మ2.గం నుండి సాయంత్రం 5గంటల వరకు ప్రదర్శించడం జరుగుతుందన్నారు.అలాగే 13వ తేదీ శుక్రవారం తపాలా శాఖ ద్వారా అందించబడుచున్న స్పీడ్ పోస్ట్,గంగా జలం పంపిణీ,జన సురక్ష స్కీం,సుకన్య ఖాతా,ఆధార్ సేవలు తపాలా శాఖ అందిస్తున్న ఇతర సేవల పై ప్రజలలో విస్తృత ప్రచారం చేయబడుతుందన్నారు. కొత్త బిఎస్ పిఎల్ కస్టమర్ లను నమోదు చేయడం జరుగుతుందని వివరించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం లో మెరుగైన వైద్య సేవలు: సర్పంచ్ మహాలక్ష్మి

**కాకినాడరూరల్, అక్టోబర్ 10(ప్రభాతవార్త) :**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం లో అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గంగనాపల్లి గ్రామ సర్పంచ్ గీసాల మహాలక్ష్మి కోరారు. మంగళవారం స్థానిక స్వామినగర్ లోని సచివాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం లోకాకినాడ రూరల్ గంగనాపల్లి గ్రామ సర్పంచి గీశాల మహాలక్ష్మి, వైసీపీ యువ నేత, వార్డు సభ్యులు గీశాల శ్రీను,స్వామినగర్ వైసీపీ నేత కోరాడ దుర్గాప్రసాద్ రెడ్డి,ఇంద్రపాలెం కార్యదర్శి బి. సత్యనారాయణ సచివాలయం-2 కార్యదర్శి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు ప్రతిఒక్కరికి అందించాలనే సత్సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో విజయవంతంగా అమలుచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య నిపుణులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎన్ఎమ్,అంగన్వాడీ,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపీడీవో సాక్షిగా చట్టంలో తప్పుడు సమాచారం...

### సమాచార చట్టం బోర్డులో అప్పిలేట్ అధికారిగా ప్రసాద్...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 10, (ప్రభాతవార్త):**



అమలాపురం ఎంపీడీవో వెంకటేశ్వర్రావు సాక్షిగా సమాచార హక్కు చట్టం బోర్డులో తప్పుడు సమాచారం కనిపిస్తోంది. అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం 2005 బోర్డులో అప్పిలేట్ అధికారిగా గత ఎంపీడీవో కేవీ ప్రసాద్ పేరు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆయన బదిలీ అయ్యి ఆరు నెలలు కావస్తోంది. ఆ స్థానంలో ప్రస్తుత ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న జె వెంకటేశ్వరరావు పేరు కొనసాగల్సి ఉంది. కానీ భట్నవిల్లి పంచాయితీ అధికారులకు పాత ఎంపీడీవో కేవి ప్రసాద్ మీద ఉన్న అభిమానమో లేక ప్రస్తుత ఎంపీడీవో వెంకటేశ్వరరావు పేరు అప్పిలేట్ అధికారిగా వ్రాయటానికి ఇష్టం లేదో తెలియదు గానీ గత ఎంపీడీవో ప్రసాద్ పేరునే ఇంకా అప్పిలేట్ అధికారిగా సమాచారం హక్కు చట్టం అర్జీదారులకు పరిచయం చేస్తున్నారు. ఇందుకు సాక్ష్యం ప్రస్తుత ఎంపీడీవో జే వెంకటేశ్వరరావువే. భట్నవిల్లి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పర్యవేక్షించేందుకు ఎంపీడీవో వెంకటేశ్వరరావు హాజరయ్యారు. అదే గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం బోర్డు క్రిందే ఆయన కూర్చున్నారు. కానీ ఆ సమాచార హక్కు చట్టం బోర్డులో మాత్రం అప్పిలేట్ అధికారిగా గత ఎంపీడీవో కేవి ప్రసాద్ పేరు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. ఇది గమనించిన ప్రతీ ఒక్కరు ఎంపీడీవో ఈయన లేక ప్రసాద్ గారా అంటు సెటైర్లు వేశారు. ఈ దృశ్యాలు వార్త కెమెరాకు చిక్కాయి. ఇది భట్నవిల్లి పంచాయితీ అధికారుల పనితనం.

## కొనసాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష

**చాగల్లు, అక్టోబర్10,ప్రభాత వార్త**



తూర్పు గోదావరి జిల్లా, మండలంలోని చాగల్లు గ్రామంలో సచివాలయం 3 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో బి రాంప్రసాద్ తాసిల్దార్ రాజలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శిబిరం వద్ద ఏర్పాటుచేసిన వివిధ శాఖలకు చెందిన అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం స్టాల్స్ ను వైద్య ఆరోగ్య సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్ ను, సందర్శించి గర్భిణీలకు పౌష్టికాహారంతో కూడిన కిట్లు అందజేశారు. ఎంపీడీవో మరియు తాసిల్దార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ వైద్య ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు చాగల్లు మండల ప్రాథమిక వైద్యులు ,ఐసీడీస్ సూపర్వైజర్ , ఈఓపిఆర్డి,ఆర్ శ్రవణ్ కుమార్. ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మానసిక రుగ్మతల వారిపట్ల బాధ్యతగా వ్యవహరించాలి

**యు.కొత్తపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

మానసిక రుగ్మతలవారిపట్ల ఓపికతో కూడిన బాధ్యతతో%వ% వ్యవహరించాలని కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి 2 సుష్మ అన్నారు. ప్రపంచ మానసిక దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆరోగ్య కేంద్రం వద్ద ఉమా మనోవికాస కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ చేసి%తీ% అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మానసిక రుగ్మతలు రావడానికి గల కారణాలను తెలియజేశారు. వికాస కేంద్రం సిబ్బంది అనూష, నాగమల్లేశ్వరరావులు వారికి గల హక్కులు చట్టాలు వివరించారు. మానసిక రుగ్మతలు వారు పడే కష్టాలు ఇబ్బందులను వైద్యాధికారిణి సుష్మ కు వినతిపత్రం రూపంలో అందజేశారు




## ఆదిత్య బిజినెస్ స్కూల్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

**గండేపల్లి అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ నందు చదువుచున్న మేనేజ్మెంట్ విద్యార్థులు తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కానవరంలో వైభవ్ ఇండస్ట్రీస్, ఆంధ్రా గోలీ సోడా పరిశ్రమను సందర్శించినట్లు ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ డా ఎన్. సుగుణారెడ్డి తెలిపారు. విద్యార్థులు అందరూ ఈ క్షేత్ర పరిశీలనను సంతృప్తి కరంగా ముగించి తద్వారా పొందిన జ్ఞానాన్ని భవిష్యత్ లో వ్యాపార పారిశ్రామిక రంగాలలో అన్వయించుకొని ఉజ్వల మైన ప్రగతికి బాటలు వేసుకోవాలని ఆమె అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే పుస్తక పఠనా జ్ఞానమే కాకుండా ఇటువంటి స్వయం అవగాహన జ్ఞానం (క్షేత్ర పరిశీలన)ఎంతో దృఢమైన ముద్ర విద్యార్థుల మస్తిష్కాలలో వేస్తుందని అన్నారు. విద్యార్థులు ఆంగ్లభాషా పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్. ఎ . విజయ భార్గవి,విభాగాధిపతి ఎం.గోవర్ధన్ లు మాట్లాడుతూ విద్యార్థులుప్రత్యక్ష పరిశీలనతో మరింత విశ్లేషణాత్మక జ్ఞానం పొందడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని, విద్యార్థులు తాము ఎంచుకొన్న మార్గంలో ప్రణాళికా బద్దంగా చదవడం ద్వారా లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాకల్టీ బి.సూర్య తేజ,వెంకటపద్మ, రాజ్ కుమార్ లు విద్యార్థులు పాల్గొన్నారు.




## జగనన్న సురక్ష ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్లు అడబాల రామాంజనేయులు, బొబ్బర శివకుమార్

**గండేపల్లి అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**

జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పలపాడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు, సుబ్బయ్యమ్మపేట సర్పంచ్ బొబ్బర శివకుమార్ లు అన్నారు. ఉప్పలపాడు సచివాలయం వద్ద రామాంజనేయులు ఆధ్వర్యంలో సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పలపాడు, సుబ్బయ్యమ్మపేట గ్రామాల్లోని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి మూర్తి, తహసిల్దార్ సత్యనారాయణ, డాక్టర్ సౌమ్య వివిధ శాఖల అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## కొండవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష

**యు.కొత్తపల్లి, అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**

మండలంలోని కొండవరంలో మంగళవారం గ్రామ సచివాలయం 1 వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచి వేమగిరి చెల్లాయమ్మ ప్రారంభించారు. కొమరగిరి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో 436 మందికి వైద్య పరీక్షల నిర్వహించి మందులను అందజేశారు. ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో న్యూట్రిషన్ స్టాల్ ను ఏర్పాటు చేశారు. గర్భిణీలు బాలింతలకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమములో ఎంపిటిసి దుళ్ల సత్తిబాబు ఎంపీడీవో పి. వెంకట నారాయణ, ఇన్చార్జి యుపిఆర్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష తో రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రత-చందన

**కడియం, అక్టోబరు 10 ప్రభాతవార్త.**

రాష్ట్ర ప్రజల ఆరోగ్య రక్షణకోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రవేశపెట్టి అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు విచ్చేశారు. మంగళవారం కడియం మండలం జేగురుపాడు గ్రామం లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఆయన సందర్శించారు.ఈసందర్భంగా చందన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రతకోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన స్టాల్స్ ను నిశితంగా పరిశీలించి వైద్య సేవలు గూర్చి ఆరా తీశారు. ఇద్దరు పీహెచ్సీ వైద్యులు మరో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు వైద్య సేవలు పూర్తి స్థాయిలో సూచించారు. అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ ద్వారా రిఫరల్ వైద్య సేవలు అందించడంతోపాటు వైద్య శిబిరాలు అనంతరం రిఫరల్ కేసుల పట్ల పలు వైద్య సేవలు నిరంతరాయంగా అందించాలని ఆదేశించారు.ఈ శిబిరాలలో ఐసీడీఎస్, అంగన్ వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్స్ చూపరులను ఎంతగానో ఆకట్టు కున్నాయని ,పోషక విలువలతో కూడిన ఆకుకూరలు, కూరగా యలు, పండ్లు, వివిధ రకాల పప్పుధాన్యాలు వంటివి ఆకర్షణగా నిలిచాయన్నారు. అంతేకాక అంగన్వాడీ ద్వారా అందించే బాలామృతం పిండితో తయారు చేసిన వివిధ రకాల పిండివంటలు నోరూరించేలా ఉన్నాయన్నారు. అదేవిధంగా శిబిరంలో అన్ని వైద్యశిబిరాలలో కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ శిభిరంలో కడియం మండల వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు జేగురుపాడు సర్పంచ్ యాదల స్టాలిన్, వైఎస్ఆర్ పార్టీ జిల్లా కార్యదర్శి కడియం మండల జేసిఎస్ అధ్యక్షుడు తాడాల చక్రవర్తి , వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ఈవోపీఆర్డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి -మంత్రి పినిపే

**అమలాపురం,అక్టోబర్10,ప్రభాతవార్త.**

ఆరోగ్య రక్షణకోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని రాష్ట్ర రవాణా శాఖమంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. మంగళవారం రూరల్ మండలం పరిధిలో భట్నవిల్లి గ్రామ సచివాలయంలోను, పురపాలక సంఘ పరిధిలో భాపయ్య అగ్రహారం లలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఆయన సందర్శించారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోపరుచుకుని దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఇతర రకాల వ్యాధులు ఉన్నవారు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన స్టాల్స్ ను నిశితంగా పరిశీలించి వైద్య సేవలు గూర్చి ఆరా తీశారు.అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ ద్వారా రిఫరల్ వైద్య సేవలు అందించడంతోపాటు వైద్య శిబిరాలు అనంతరం రిఫరల్ కేసుల పట్ల అ వైద్య సేవలు నిరంతరాయంగా అందించాలని ఆదేశించారు.ఈ శిబిరాలలో ఐసీడీఎస్,అంగన్ వాడీ కార్యకర్తలు పౌష్టికాహారం స్టాల్స్ ఏర్పాటు చేశారు.అంగన్వాడీ ద్వారా అందించే బాలామృతం పిండితో తయారు చేసిన వివిధ రకాల పిండివంటలు పరిశీలించారు. ఆయన ఈ సందర్భంగా పలు వైద్య పరీక్షలను వైద్యులచే నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాలలో శాసనమండలి సభ్యులు కే సూర్యనారాయణ రావు, వైస్ చైర్మన్ నాని రాజు, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ దంగేటి డోలమణి రుద్ర, జడ్పిటిసి పందిరి శ్రీహరి, ఎంపీపీ భాగ్యలక్ష్మి,నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షుడు వైకాపా సంసాని బులినాని,షేక్ అబ్దుల్ ఖాధర్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు విడుదల కోరుతూ సర్వమత ప్రార్థనలు

### -తాళ్లూరు జియ్యన్న స్వామి కి ప్రత్యేక పూజలు

### -రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**

చంద్రబాబు అక్రమ కేసుల నుండి బయటపడి సత్య శీలుడుగా బయటకు రావాలని కోరుతూ జగ్గంపేట నియోజకవర్గంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధన నిర్వహించారు. ఉదయం కృష్ణుని పాలెం లో చర్చిలో ప్రభువుకి ప్రార్ధనలు నిర్వహించి మధ్యాహ్నం కిర్లంపూడిలో మసీదులో ప్రార్ధనలు చేసి సాయంత్రం అందరి ప్రత్యక్ష దైవం భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి (జీయన్న మఠం) లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి చంద్రబాబు తొందర్లోనే విడుదల అవ్వాలని ఆయనపై ఉన్న కేసులని తొలగిపోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ అక్రమ పద్ధతిలో ఏ విధమైన ఆధారాలు లేకుండా ఒక విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు అరెస్టు చేసి నెల రోజులుగా నిర్బంధించి ఆయనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన కోసం న్యాయపోరాటం ధర్మపోరాటంతో పాటు దైవసంకల్పం కూడా తోడు కావాలని ఈ సర్వమత ప్రార్ధనలు చేస్తున్నామని ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని మతాల ప్రాంతంలో పూజలు నిర్వహించడం జరిగిందని ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తొందర్లోనే చంద్రబాబు విడుదలవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పైడిపాల సూరిబాబు, వీరంరెడ్డి కాశి బాబు, య ద్రంశెట్టి బాబ్జి, శీలామంతుల వీరబాబు,పయిణ్ణి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు విడుదల కోరుతూ ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు..

**అంబాజీపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త..**

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ విధించారని, కనికరం లేని వైసిపి ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని అంబాజీపేట టిడిపి నాయకులు సర్వమత ప్రార్ధనలు చేశారు. స్థానిక కొర్లపాటి వారి పాలెం లో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్థానిక క్రైస్తవ ప్రార్ధనా మందిరం, మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి రవణం రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు దొమ్మేటి శ్యామ్, నాయకులు గణపతి వీరరాఘవులు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, యాగన రాము, బచ్చు చినబాబు, రవణం హరిబాబు, పత్తి చంటి, బిక్కిన వీరన్న, గుడేలు శ్రీను, నైనాల ప్రభాకర్, కొర్లపాటి బాబీ, కుప్పాల గౌరీ శంకర్, వీరా బుజ్జి, రంకిరెడ్డి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



## పాము కాటుకు గురై మహిళ మృతి

**మామిడికుదురు.అక్టోబర్10 ప్రభాతవార్త.**

ఆదుర్రు గ్రామం మోరిపాలం ప్రాంతానికి చెందిన మల్లాడి కనకదుర్గ(48) కొబ్బరిచెట్టు నుండి కాయ పడిందని వెళ్ళి కొబ్బరికాయ తీస్తుండగా గుర్తు తెలియని పాము ఆమెను కాటు వేసింది.విష సర్పం కాటు వేయడంతో కంగారుగా ఇంటికి వచ్చి విషయం కుటుంబ సభ్యులకు తెలుపగా 108 లో రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా మార్గ మద్యంలోనే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారన్నారు. ఈ విషయం పై నగరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్ రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదు

## -ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం -మాజీ ఎమ్మెల్యే కొండబాబు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**

ఓటమి భయంతో వ్యవస్థలను అడ్డుపెట్టుకొని చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి రాజకీయ కక్ష సాధిస్తున్నారని, కేవలం రాజకీయ కక్ష దురాఆలోచలనలతో కుట్రలు పన్నుతున్నాడని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విమర్శించారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా కాకినాడ సిటీ నియోజకవర్గం లోవనమాడి కొండబాబు ఆధ్వర్యంలో గత 30 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు సందర్భంగా మంగళవారం వనమాడి కొండబాబు రిలే నిరాహార దీక్షల ముగింపు సమావేశం నిర్వహించారు. 30 వ రోజు బాబుకు తోడుగా మేము సైతం అంటూ తెలుగు మహిళలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు జనసేన నాయకులు కరెడ్ల గోవింద్, అఖిలపక్ష నాయకులు పిట్టా వరప్రసాద్, చొల్లంగి వేణుగోపాల్, పప్పు దుర్గా రమేష్, చేరుకుని సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమ%శీ%ప చేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించటకు స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేస్తే రాజకీయ కక్షతో జగన్మోహన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ను నిర్వీరం చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి నిరుద్యోగ యువతను రోడ్డును పడేసింది కాకుండా, స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసిన నారా చంద్రబాబు నాయుడు పై ఎటువంటి ఆధారాలు లేకపోయినా, ఏ తప్పు చేయక పోయినా అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం జరిగిందని, అధికారం కోసం సొంత బాబాయిని చంపించిన వైయస్ అవినాష్ రెడ్డి, దళిత యువకుడ్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు, భూకబ్జాలు, దోపిడీలు, మైనింగ్ మాఫియాలు, మాదక ద్రవ్యాలు మాఫియా నిర్వహించే వైసిపి ఎమ్మెల్యేలు యదచ్చుగా బయట తిరుగుతున్నారని, వైసిపి ప్రభుత్వ పాలనలో నేరస్తులు బయట తిరుగుతుంటే, నిరపరాదులు చెరసాలలో ఉంటున్నారని, చంద్రబాబు నాయుడు పై జగన్ రెడ్డి బనయించిన అక్రమ కేసులు ఒకటే కూడా నిరూపించలేకపోయాడని, ఓటమి భయంతో వైసిపి ప్రభుత్వం



చంద్రబాబుపై ఎన్ని కేసులు బనాయించినా భయపడేది లేదని, జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనపై ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని తెలిపారు.చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో అవినీతి రాజ్యమేలుతుందని, అవినీతి జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాల నష్టపోయి 30 వెనక్కి వెళ్లిపోయిందని, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు రాబోయే కాలంలో వైసిపి పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. జనసేన నాయకులు కరెడ్ల గోవింద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టన నాలుగు సంవత్సరాల కాలంలో ఆంధ్ర రాష్ట్రానికి ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచిన చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రాబోయే రోజుల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడటం కోసం అరాచక ప్రభుత్వంపై పోరాటంకై తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, గ్రంధి బాబ్జి, గదుల సాయిబాబా, వనపర్తి బద్రి, దండుప్రోలు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రుల శుభపత్రిక విడుదల..

**అంబాజీపేట,అక్టోబర్ 10, ప్రభాతవార్త..**

అంబాజీపేట బస్ స్టేషన్ సమీపంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలోశరన్నవరాత్రి మహోత్సవాలు ఈ నెల 15 నుండి 24 వరకూ నిర్వహించనున్నట్లు శ్రీవాసవీ వైశ్య సంఘ సభ్యులు తెలిపారు. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలోఅమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవ శుభపత్రికలను మంగళవారం విడుదల చేశారు. 15నశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి, 16న గాయిత్రిదేవి, 17న అన్నపూర్ణదేవి, 18న శ్రీలలితాదేవి, 19న శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి,20న సరస్వతి దేవి, 21న శ్రీమహాలక్ష్మి దేవి,22న శ్రీరాజరాజేశ్వరిదేవి,23న శ్రీ మహిషాసురమర్ధని, 24న శ్రీవిజయదుర్గాదేవి అలంకారములు అమ్మవారికి చేయనున్నట్లు సంఘ సభ్యులుతెలిపారు. నవంబర్ 4న మధ్యాహ్నం రెండు గంటల నుండి ఉత్సవ కమిటీచైర్మన్ గ్రంధి సాయిబాబా, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి ఊరేగింపునిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షులు కాజా వెంకట సుబ్రహ్మణ్యం, కార్యదర్శి గ్రంధి సాయిబాబా, కోశాధికారి మణికంఠ సీతారామ్, కన్వీనర్ అప్పన వాసు, గ్రంధి శ్రీనులు తెలిపారు.



# పేద ప్రజలందరికీ జగనన్న ఆరోగ్య సురక్ష వరం.

## ( జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు )

**ఆత్రేయపురం, అక్టోబర్ 10( ప్రభాత వార్త )**

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేద ప్రజలందరికీ తమ ఇంటి వద్దకే వాలంటీర్లు వెళ్లి ఆరోగ్య వివరాలు సేకరించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు స్థానికంగా నిపుణులైన వైద్యుల సాయంతో పరీక్షలు చేసి సేవలు అందించడం ఒక వరం లాంటిదని ఆత్రేయపురం జెడ్పిటిసి సభ్యులు బోనం సాయి బాబు కొనియాడారు. కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం కట్టంగ గ్రామంలో సర్పంచ్ కరటూరి బ్రహ్మాజీరావు అధ్యక్షతన మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ప్రారంభ సభ జరిగింది. ఈ సభలో జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసం గించారు. ఈ సందర్భంగా జరిగిన వైద్య శిబిరంలో డా. రామ సౌజన్య, డా. మగ్బూల్, డా. దుర్గ భవాని, డా. సౌమ్య, డా. ఫాతిమా తదితరులు పాల్గొని 11 రకాల వైద్య పరీక్షలు504మందికి,కంటి పరీక్షలు125 మందికి నిర్వహించి186 రకాల మందులు ఉచితంగా10 మందికి కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమాలలో మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీను రాజు, రాష్ట్ర అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, ఎంపీడీవో నాతి బుజ్జి, తాసిల్దార్ డి వి ఎన్ అనిల్ కుమార్, ఈ ఓ ఆర్ డి శ్రీనివాసరావు, మండల పరిషత్ ఏవో సురేంద్ర రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి ఎం వరప్రసాదరావు, హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, వసంతవాడ సర్పంచ్ గాదిరాజు రామకృష్ణంరాజు,మాజీ ఎంపీటీసీ సభ్య రాలు వాణి, గ్రామ కార్యదర్శి యు. చంద్రశేఖర్, గ్రామ సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, ఏఎన్ఎంలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష తో సంపూర్ణ ఆరోగ్యం ...

## జిల్లా కలెక్టర్ హిమాన్షు

**ఆమలాపురం టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త.**

దీర్ఘకాలిక రోగాలు ఇతర వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. మంగళవారం స్థానిక పురపాలక సంఘ 18 వ వార్డు సచివాలయం నందు నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణ తీరు వివిధ స్టాల్స్ ను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి దశలోవాలంటీర్లు హెల్త్ అసిస్టెంట్లు అధికారులు ప్రజాప్రతినిధులు గడపగడపకు వెళ్లి ఆరోగ్య వివరాలు సేకరించి అనా రోగ్యంగా ఉన్న వారి పేర్లను ఏఎన్ఎం యాప్ లో నమోదు చేసుకొని వైద్యులకు ఆ యొక్క వివరాలను చేరవేస్తూ నిర్దిష్ట సమయంలో శిబిరాన్ని ఏర్పాటు చేసి ఒక్క పైసా ఖర్చు లేకుండా వేలాది రూపాయల విలువైన పరీక్షలు ఉచితంగా చేయటమే కాకుండా బ్రాండెడ్ మందులు అందిస్తూ చారిత్రాత్మకమైన మార్పు లతో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం నిరుపేదలకు సంజీవనిగా నిలుస్తోం దన్నారు.వివిధ కారణాల వల్ల ఆరోగ్య ఇబ్బందులు పడుతున్న వారికి శిబిరంలో వైద్య పరీక్షలు జరిపి మందులు అందజేస్తూ ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించడం జరుగు తో%శీ%దన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్, ఆరోగ్యశ్రీ హెల్ప్ కౌంటర్. ఐసిడిఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. శిబిరానికి విచ్చేసిన పేషంట్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు ఏ ఇబ్బందితో వచ్చారు, మీ ఇంటికి సర్వే సిబ్బంది వచ్చారా, లేక మీ అంతట మీరే వచ్చారా అని ఆరా తీశారు.పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రజలకు అందించాలనే గొప్ప ఉద్దేశంతో జగనన్న



ఆరోగ్య సురక్ష కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారన్నారు , జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు అవసరమైన 7 రకాల వైద్య పరీక్షలు చేసి, వారి ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నుంచి సమస్యలను ముందు గానే గుర్తించతో పాటుగా వైద్య శిబిరాల లో మరో 14 రకాల వైద్య పరీక్షలు వివిధ రకాల ఔషధాలు ఉచితంగా అందిస్తున్నారని జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను పేదలందరూ సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు వైస్ చైర్మన్ నాని రాజు ఎన్ వెంకటేశ్వరరావు అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి సిహెచ్ వి భరత లక్ష్మి వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో జగనన్న సురక్ష...

**ప్రత్తిపాడు అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల ధర్మవరం విలేజ్ హెల్త్ క్లినిక్ 1 లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. సుమారు 464 పేషెంట్స్ని వివిధ వైద్య విభాగల డాక్టర్స్ పరీక్షచడం జరిగింది. అలాగే అవసరమైన రక్త పరీక్షలు అలాగే వారికీ అవసరమైన మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రసూతి వైద్య నిపుణులు డా.నిస్సి ,ముక్కు చెవి గొంతు వైద్యానిపుణులు డా.విక్రమ్ రాచపల్లి పీహెచ్సీ డాక్టర్స్ డా. ఆర్. ఆర్. పవన్ కుమార్, డా. వై. గీతా సుధ,డా.శివ కుమార్, ప్రత్తిపాడు రెవిన్యూ ఇన్స్పెక్టర్, పంచాయతి మరియు వైద్య సిబంది పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి అతిధులు గా ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్ సర్పంచ్ బి.సుశీల అబ్బాయి ఎంపీటీసీ సభ్యులు జువ్వల సుజాత బాబులు,నానీపల్లి సత్యవతి చంటి అలాగే సాహిత్య అకాడమీ డైరెక్టర్ మద్రి శివ కుమార్ వైస్సార్సీపీ నాయకులు పాల్గున్నారు.



# అధికారం శాశ్వతం కాదు.. అహంకారం పనికిరాదు..

## 32వ రోజు నిరాహార దీక్షలో పాల్గొన్న శెట్టిబలిజ వర్గీయులు..

## దీక్షాశిబిరంలో సర్వమత ప్రార్ధనలు చేసిన టిడిపి శ్రేణులు..

**పి.గన్నవరం (అంబాజీపేట), అక్టోబర్ 10, ప్రభాతవార్త..**

అధికారాన్ని అడ్డుపెట్టుకొని అహంకారాన్ని ప్రదర్శిస్తే తగిన గుణపాఠం తప్పదని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి.గన్నవరం నియోజకవర్గ కో-కన్వీనర్ నా మన రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణలు అన్నారు.టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పి. గన్నవరంలో సుదా సూర్య ప్రకాశరావు షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో 32 రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో ముగిశాయి. ఈ దీక్షా శిబిరంలో పి.గన్నవరం నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన శెట్టిబలిజ వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొనిసర్వమత ప్రార్ధనలు చేసారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత నెల రోజులుగా చేపడుతున్న నిరాహార దీక్షలు ముగిస్తున్నామని, పార్టీ అధిష్టానం నిర్ణయించిన క్షేత్రస్థాయి పార్టీ కార్యక్రమాలలో బుధవారం నుండి టిడిపి శ్రేణులు పాల్గొంటాయన్నారు. వైసిపి ప్రభుత్వం కక్షపూరితంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని రాష్ట్ర ప్రజల జీర్ణించుకోలేకపోతున్నారని, వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను, అరాచకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తామన్నారు. గత నెల రోజులుగా చేపడుతున్న నిరాహార దీక్షకు సహకరించిన వివిధ విభాగాల నియోజకవర్గం టిడిపి శ్రేణులకు, నియోజకవర్గ జనసైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైసిపి ప్రభుత్వానికి, సీఎంకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్..

ఈ కార్యక్రమంలో పి.గన్నవరం, మామిడికుదురు మండలాల టిడిపి అధ్యక్షులు తోలేటి సత్తిబాబు,మొల్లేటి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అంబటి భూలక్ష్మి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టపర్తి రామకృష్ణ,సంసాని పెద్దిరాజు, బొంతు పెదబాబు,గూడాల ఫణి, పెచ్చెట్టి వెర్రియ్య, చప్పిడి వెంకట రమణమ్మ, గణపతి వీర రాఘవులు, చెల్లుబోయిన గంగాదేవి,సేరు శ్రీను, యాండ్ర శ్రీను, కుడుపూడి బుజ్జి, లూటుకుర్తి శ్రీనివాస్, జాలెం సుబ్బారావు, మందపాటి కిరణ్ కుమార్, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామసభ ద్వారా174 పనులు గుర్తింపు.

**మామిడికుదురు.అక్టోబర్10 ప్రభాతవార్త.**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరంలో174 పనులు చేపట్టాలని పెదపట్నంలంక గ్రామ సభలో తీర్మానించారు. మంగళవారం గ్రామ సర్పంచ్ సుందరనీడి చిన్ని అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో రూ.50 లక్షల విలువైన పనుల ద్వారా 25 వేల పనిదినాలను కూలీలకు కల్పించాలని నిర్ణయించారు.దీనితో పాటు పలు గ్రామ సమస్యలను సభలో చర్చించారు.ఈ సభలో ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య,వార్డు సభ్యుడు కొమ్ముల దొరబాబు,ఎపిఓ మేడిది సీతారాం,టెక్నికల్ అసిస్టెంట్ రామ్ గోపాల్,ఫీల్డ్ అసిస్టెంట్ మేడిది సీతా మహాలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.




# పట్టపగలే భట్నవిల్లిలో చోరీ...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 10, (ప్రభాతవార్త):**

అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి హైటెక్ కాలనీలో మంగళవారం పట్టపగలే ఒక ఇంట్లో చోరీ జరిగింది. ఆ గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి స్థానికులంతా వెళ్లారు. అదే అదునుగా భావించిన కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పెకిలించి ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లోని బంగారం, నగదు, వెండి, విలువైన వస్తువులు అపహరించుకుపోయినట్లు బాధితులు చెబుతున్నారు. దాంతో బాధితులు తాలూకా పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో తాలూకా ఎస్ఐ అందే పరదేశి తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు అంతేకాకుండా క్లూస్ టీం సైతం సంఘటన స్థలానికి చేరుకుని వేలు ముద్రలు సేకరించింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరదేశి తెలిపారు.

# పట్టణ ప్రాంతాల్లోని గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.

## -దిశా చైర్మన్ మార్గని భరత్ రామ్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**



పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఆమేరకు లబ్ధిదారులకు అవగాహన కలిగించాలని పార్లమెంట్ సభ్యులు, దిశా చైర్మన్ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. కాంట్రాక్టర్ ఉద్దేశ్య పూర్వకంగా ఆలస్యం చేస్తున్నట్లయితే అటువంటి వారిపై కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు పై ఎంపి మార్గని భరత్ రామ్ అధ్యక్షతన , డిప్యూటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ కె. మాధవీలత,తూర్పు గోదావరి జిల్లా జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు, తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశం లో వైద్య ఆరోగ్య, వ్యవసాయం, డ్వామా, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ పనులు , జలవనరులు పై , జిల్లా పంచాయతీ, డి ఆర్ డి ఎ, హౌసింగ్ , ఐ సి డి ఎస్, విద్యుత్, విద్య, మునిసిపల్ , రైల్వే తదితర శాఖల అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్ పి ఐ ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. పట్టణ పరిధిలో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలని, ఇళ్లను నిర్మించేందుకు ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ల ఆమేరకు నిర్మాణాలు పూర్తి చెయ్యనందున వారిపై కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలో ఎంపీ నిధుల నుండి 15 రక్షిత మంచినీటి పథకాలకు సంబంధించి ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ రావు, ఎస్పీ పి. జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్, జెడ్పీ సి ఈ వో లు ఏ. రమణ రెడ్డి, రవికుమార్, ఇతర జిల్లా, దిశా కమిటీ సభ్యులు మండల ఎంపిపి లు, డివిజనల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు గురించే జగన్ బస్సు యాత్ర , బహిరంగ సభలు.

## ప్రజలలు ఇప్పుడు గుర్తొచ్చారా-గునుపే భరత్.

**గోకవరం అక్టోబర్ 10 ప్రభాత వార్త**



గోకవరం ప్రత్యేక హోదా కోసం కేంద్రాన్ని నిలదీయలేని సింహం ' సింహం సింగిల్' గా వస్తాదంటాడు అంటే ఏపీలో సింహం. కేంద్రంలో పిల్లి, సంపూర్ణ మద్యపాన నిషేధమని నాసిరకం మద్యం అమ్మి ప్రజల ఆరోగ్యం పాడుచేసేది నువ్వే ఆ రోగికి జగనన్న సురక్ష ద్వారా వైద్యం చేయించేది నువ్వే శభాష్ సీఎం సైకో పాలన అంటే ఇదేనేమో. రాజధాని లేదు, పోలవరం ప్రాజెక్టు లేదు, ప్రత్యేక హోదా లేదు, జాబు క్యాలెండర్ లేదు. 2019లో చెప్పిన మేనిఫెస్టో మొత్తం 20% కూడా నెరవేర్చకుండా మొత్తం నెరవేర్చానన్నడం సిగ్గుచేటు. నాలుగున్నర ఏళ్లుగా రాష్ట్ర ప్రజలకు కనిపించిన సీఎం. మీ మంత్రులకు మీ ఎమ్మెల్యేకు మీ కార్యకర్తలకే మీ దర్శనం దొరకదు. వై నాట్ 175 అంటున్నారు ,సింహం సింగిల్ గా అంటున్నారు. సర్వేలు చూసి సింహానికి చెమటలు ప ట్టగానే ప్రజలు గుర్తుకొచ్చారు. వెంటనే నిన్న విజయవాడలో మీటింగ్ పెట్టి ఫిబ్రవరిలో మరో మేనిఫెస్టో విడుదల చేస్తానంటున్నావు. 2019లో మీరు పెట్టిన మేనిఫెస్టో కి మీ సమాధానం ఏంటి ? తర్వాత " ఆడుతాం ఆంధ్ర" అనే కార్యక్రమం పెడతాను అంటున్నావు టైటిల్ బాగుంది ఏపీ ప్రజలు నిజంగా వైసిపి ప్రభుత్వాన్ని ఓడించి ఆట ఆడతారు గుర్తుందించుకో జగన్ ప్రజలను నమ్మించడానికి ప్రతి సభలోను పేదవాడు పెత్తందార్లు అంటావు. నిజమే నువ్వు లక్ష కోట్లు పెత్తందారివి, నీ మంత్రులు ఎమ్మెల్యేలు కార్యకర్తలు వేల కోట్ల పెత్తందారులు. ప్రజలే పేదవారు. మీ అబద్ధపు ప్రసంగాలు ప్రజలు ఎప్పుడో నమ్మడం మానేశారు. ప్రతిదానికి నేను దేవున్ని ప్రజల్ని నమ్మానని మరోసారి సెంటిమెంట్ డైలాగులతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చూస్తూ ఉంటే మోలి గుర్తుకొస్తుంది. చంద్రబాబు జైల్లో ఉన్న బయట ఉన్న ఒకటే భయం లేదంటావు , చంద్రబాబుని నేను జైలుకు పంపలేదని పెద్ద జోకు వేశావు.నిజమే వేల కోట్లు కుంభ కోణంలో ఇరుక్కుని సంవత్సరం ఆరు నెలల జైల్లో ఉండి వచ్చిన నువ్వు లేనిపోని కేసులను మా చంద్రబాబుపై పెట్టి ఏపీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చూస్తూ ఉంటే దెయ్యాల వేదాలు వల్లించినట్లు, శ్రీరంగనీతులు చెప్పినట్లు ,ప్రతివ్రత పరమానం వండినట్లు ఉంది. జగన్ జైల్లో ఉన్నప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఒక్కరు కూడా రోడ్డు ఎక్కలేదు. ఎందుకంటే నువ్వు నేరస్థుడవని ప్రజలు నమ్మారు గనుక. మరి చంద్రబాబు కొరకు రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ప్రపంచ దేశాల మద్దతు తెలిపాయి . పవన్ కళ్యాణ్ చంద్రబాబుతో కుమ్మక్కై ప్యాకేజీ తీసుకున్నారని ప్రత్యక్షంగా విమర్శించి బురద జల్లడం మానుకోమని, నీ కంటే ఆర్థిక నేరగాడు ఏపీలో మరొకరు లేరని. నిన్న విజయవాడ సభలో టిడిపి కి సున్న అని గాంభీరంగా అబద్ధపు ప్రసంగం చేసి కంగారు పడ్డావు. 2024 లో నీకు నీ పార్టీకి గుండు సున్నా మాత్రమే మిగులుతాది. ప్రజలే తీర్పిస్తారు . టిడిపి, జనసేన గెలుపుతో చంద్రబాబు సీఎం అవ్వడం ఖాయమని గు నిపే భరత్ చాలెంజ్ విసిరాడు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# దసరా మహోత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం


గుడిలో వెలసిన ముత్యాలమ్మ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 10 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా మహోత్సవాలకు ముస్తాబౌతుంది. ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు ఓ వైపు దేవస్థానం మరో వైపు ప్రైవేటు వ్యక్తులు వివిధ దేవి దేవాలయాల్లో నిర్వహణకు సిద్దం చేస్తున్నారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపధ్యంలో ఇప్పటికే పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబులు ప్రారంభించారు. ఇక కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు తొమ్మిదిరోజుల పాటు నిర్వహించుటకు సిద్దం చేస్తున్నారు. దేవస్థానం సారధ్యంలో ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయంలోనూ, ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేయం ఆనవాయితి. అలాగే బాల జ్ఞానాంబ ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇక మహిళా భక్తుల భాగస్వామ్యంతో కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో భారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ అమ్మవారికి పూజలు అభిషేకాలతో పాటు పొంగళ్ళు పెట్టే సంప్రదాయం అమలులో ఉంది. అలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో భారీ ఎత్తున అలంకారాలు, పూజలు నిర్వహిస్తారు. ఇందుకు ఆలయాన్ని శనివారం నుంచే ఏర్పాట్లు చేపట్టారు. కాగా పట్టణ నడిబొడ్డులోని కొత్తపేట శీతలాంబ ఆలయం వద్ద పది రోజుల పాటు రాష్ట్ర స్థాయి కళాకారులను ఆహ్వానించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ మేరకు ఇక్కడ భారీ ఎత్తున సెట్టింగ్‌లు ఏర్పాటు చేసారు. ఇక పట్టణానికి దక్షిణాన వెలసిన దక్షిణ కాళి మాత ఆలయంలో పూజలతో పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందుకు దక్షిణ కాళి మాత ఆలయం ముస్తాబౌతుంది. పుణ్యక్షేత్రంలో వినాయక చవితి ఉత్సవాలను 12రోజులు నిర్వహిస్తే దసరా మహోత్సవాలను 9 రోజుల పాటు నిర్వహిస్తారు. ఎటు చూసినా చక్కటి చలువ పందిళ్ళతో ముస్తాబు చేసారు.

**ధర్మకర్తల మండలి సౌజన్యంతో:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధర్మకర్తల మండలి, అధికారుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఆలయ ఇఓ ,ధర్మకర్తల మండలి, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే దసరా సంబరాల నిర్వహణకు సంబంధించి ఆలయాధికారులు, ధర్మకర్తల మండలి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించారు. ప్రణాళిక రూపొందించారు. భారీ ఎత్తున ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. ఆదివారం నుంచి ఉత్సవాలకు కనకాచలాన్ని ముస్తాబు చేసారు. మహిళా భక్తులకు అనుకూలంగా వేదికను రూపొందించారు. కొండపైకి వెళ్లు రెండు దారుల్లో విద్యుత్ దీపాలంకరణలో ముస్తాబు చేసారు. ముత్యాలమ్మగుడివీధి, పిట్టల వారి సందు నుంచి పెద్ద పెద్ద అమ్మవార్లను తీర్చి దిద్దారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న దేవాలయాల్లో నవరాత్రి మహోత్సవాల్ని భక్తుల భాగస్వామ్యంతో మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించబడుతుందని ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నవరాత్రి మహోత్సవాలను కనకాచలంపై, ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మలు నిల్చు స్థలంతో పాటు ఆలయంలో నిర్వహించబడుతుందన్నారు. అలాగే ఆలయంలోని అమ్మవారికి నిర్వహించబడుతుందన్నారు. ఈ సారి ఉత్సవాలను ఈ నెల 15 నుంచి 23 వరకు నిర్వహించబడుతుందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అమ్మవారి ఆలయంలో నిర్వహించే ఉత్సవాల్లో సోమవారం ఆశ్వయుజ వృద్ద పాఢ్యమి నవరాత్రి ప్రారంభమౌతుందన్నారు. 15న ఆదివారం రాజరాజేశ్వరి దేవి అలంకారం, 16 సోమవారం మీనాక్షి, 17 మంగళవారం వైష్ణవీదేవి అలంకారం 18 బుధవారం మహాలక్ష్మీ అలంకారం, 19 గురువారం అన్నపూర్ణాదేవి ఆలంకారం, 20న కాత్యాయిని దేవి, లలిత త్రిపురాసుందరి దేవి ఆలంకారం, 21 న అష్టమి పూజలు శ్రీ సరస్వతి దేవి, 22 న నవమి పూజలు దుర్గాదేవి, అలంకారం, 23 సోమవారం దశమి, మహిషాసుర మర్థిని అలంకారం నిర్వహించబడుతుందని ఆలలయ ఇఓ కెవి సాగర్‌బాబు పేర్కొన్నారు.

# పునఃసమీక్ష ..అంటే రాష్ట్ర ప్రయోజనాలను కాలరాయటమే

## లాలూచీ, కేసుల మాఫీకోసం సిఎం జగన్ తాపత్రయం

### - కృష్ణా జలాల్లో రాష్ట్ర వాక్కులకోసం పోరాటం - రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి రంగ నిపుణులు, మేధావులు, రాజకీయపార్టీలు, రైతుసంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం

### - టిడిపి వ్యవసాయ స్టీరింగ్‌కమిటీ సమావేశంలో పార్టీ నేతలు

**అమరావతి, అక్టోబర్10, ప్రభాతవార్త ప్రతినిధి:** లాలూచీ, కేసుల మాఫీకోసం రాష్ట్రప్రయోజనాలను సిఎం జగన్‌రెడ్డి తాకట్టు పెడుతున్నారని రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.. కృష్ణా జలాల్లో హక్కులు కోల్పోతే రాష్ట్రంఎడారిగా మారిపోతుందని పేర్కొన్నారు. కృష్ణా జలాల పున:పరిశీలనపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు అధికారం కట్టబెట్టటంపై తెదేపా జాతీయ కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ స్టీరింగ్‌కమిటీ సమావేశం నిర్వహించారు.. 25 మందికి 25 మంది ఎంపిలను ఇస్తే విభజన హామీలను నెరవేర్చటంతో పాటు ప్రత్యేక హోదా సాధిస్తామని జగన్‌రెడ్డి ప్రగల్బాలు పలికారని, నేడు 31 మంది ఎంపిలున్నా లాలూచీ, కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెడుతున్నారని స్టీరింగ్ కమిటీ సభ్యులు మండిపడ్డారు.. రాష్ట్రానికి మేలు చేయకపోగా, మరింత నష్టం చేకూరుస్తున్నారని సభ్యులు మండిపడ్డారు.. తెలంగాణలోఆస్తులు కాపాడుకోవటం కోసం లాలూచీ పడుతున్నారని అన్నారు..పోలవరం సహా ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలోజగన్‌రెడ్డి వైఫల్యాలను చంద్రబాబు ఎండగట్టటం వల్ల కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. నేడు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం జరుగుతోందని, కృష్ణాజలాల్లో హక్కులు కోల్పోతే రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ఆయుకట్టు ప్రమాదంలో పడుతుందని అన్నారు. మిగులు జలాలపై అధికారం దిగువ రాష్ట్రాలకే ఉంటుందని అన్నారు. దీన్ని పున:సమీక్ష చేయటం అంటే రాష్ట్ర ప్రయోజనాలను కాలరాయటమే అన్నారు. కనీసం మంచినీరు కూడా లభించని పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. జగన్‌రెడ్డి కనీస అవసరాలను కూడ తాకట్టుపెడుతున్నారని అన్నారు.. రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డ అన్నారు. ఇప్పటికే వర్షాభావంతో కరువు తాండవిస్తోందని, దాదాపు 30లక్షల ఎకరాల్లో విత్తనం పడలేదన్నారు.. ఇపుడు నీటి హక్కులను కాపాడటంలో కూడ విఫలమయ్యారన్నారు. ఈ నేపథ్యంలోకృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులు కాపాడటం కోసం టిడిపి పోరాటం చేస్తుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి రంగ నిపుణులు, మేధావులు, రాజకీయపార్టీలు, రైతు సంఘాలతోరౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించటంతోపాటు ఆయా జిల్లాల్లో రైతులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ బహిరంగ సభల ఏర్పాటు, కరపత్రాలు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు.. దీనిపై భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని స్టీరింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కాలవ శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్రకుమార్, కోన రవికుమార్, బోడె ప్రసాద్, యరపతినేని శ్రీనివాసరావు, బీసి జనార్ధన్‌రెడ్డి, జ్యోతులనెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, మన్నవ సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, అక్తర్ చాంద్‌బాషా, గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కాకినాడ కార్తికేయ బిల్డింగ్ సొసైటీ ఖాతాదారులకు 21కోట్లు టోకరా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** కాకినాడ కార్తికేయ బిల్డింగ్ సొసైటీ ఖాతాదారులకు రూ.21కోట్లు టోకరా చేయడంతో మంగళవారం కాకినాడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద బాధితులు ఆందోళన చేపట్టారు. దీంతో మాజీ మేనేజర్ హుస్సేన్, భార్య మాజీ డైరెక్టర్ అంజుమ్ సుల్తానా ఇద్దరినీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ బ్యాంకుకు చెందిన 356 ఖాతాదారుల 21 కోట్ల 58 లక్షల రూపాయలు మాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అధ్వాన్నంగా ఉన్న రోడ్లన్నీ పూర్తి చేసి బస్సు యాత్ర చేయండి

## మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ - సూదికొండ, జగన్నాథపురం వరకు పాదయాత్ర



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అద్వాన్నంగా ఉన్న రోడ్లను బాగుచేసే వరకు జగన్మోహనరెడ్డికి బస్సు యాత్ర చేపట్టే అర్హత లేదని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. రోడ్లు గుంతలు పడి ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నా ముఖ్యమంత్రికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలపై జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రోడ్లు వేసిన తర్వాతే బస్సు యాత్ర చేపట్టాలన్నారు. తెదేపా నాయకులతో కలిసి మంగళవారం అద్వాన్నంగా ఉన్న సూదికొండ జగన్నాథపురం వరకు తెలుగుదేశం పార్టీ జెండాలు పట్టుకుని పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శాంక్షన్ అయినా నిధులు ఖర్చు పెట్టి రోడ్లు వేయలని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని రోడ్లుకు ఇరువైపులా నీడనిచ్చే చెట్లు నరికేసి అమ్ముకుని సొమ్ములు చేసుకున్నారని ఆరోపించారు. పెద్దాపురం గుర్రాల సెంటర్ నుండి కాట్రావులపల్లి వరకు, మల్లిశాల నుండి గోకవరం వరకు 14 కోట్ల రూపాయలతో గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి ఎనిమిది కోట్ల రూపాయలు పనులు పూర్తి చేస్తే నాలుగు కోట్ల రూపాయలు కాంట్రాక్టర్‌కి బిల్లులు చెల్లించిన కారణంగా పనులు ఆగిపోయాయి. నిధులు ఉండి ఖర్చుపెట్టి రోడ్లు వేయకుండా అద్వాన్నంగా తయారు చేసినందుకు నిరసన తెలియజేస్తున్నట్లు నెహ్రూ తెలిపారు. రోడ్లపై ఏర్పడిన గుంతల్లో ఒక తట్ట మట్టి కూడా వెయ్యలేదని ఆ పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. ఈ ముఖ్యమంత్రి బస్సు యాత్ర చేస్తాను అని ప్రకటించడం విడ్డూరంగా ఉందని రాష్ట్రంలో రోడ్లు బాగోక అవస్థలు పడుతుంటే ఇన్నాళ్లూ గాల్లో తిరిగిన ఈ ముఖ్యమంత్రి ఎన్నికలు వస్తున్న సందర్భంలో ప్రజలపై కపట ప్రేమ వలకబోస్తూ బస్సు యాత్ర చేస్తున్నానని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఈ రోడ్లకు ప్యాచ్ వర్క్ చేసి వెంటనే రోడ్లు పూర్తి చేయాలని లేదంటే వివిధ రూపాల్లో ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వివిఎస్ అప్పలరాజు, అడపా భరత్‌బాబు, మంగ రౌతు రామకృష్ణ, మారిశెట్టి భద్రం, పాలూరి బోసుబాబు, ఉంగరాల రాము, యర్రంశెట్టి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

# చిత్రలేఖనంలో ప్రతిభ చాటిన విద్యార్థిని నీహారిక


రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకుంటున్న దృశ్యం

**రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న తోలాటి నిహారిక రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో టాప్ 10 నిలిచి ప్రతిభ చాటింది, వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 8తేదీన అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో క్రియేటివ్ ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకొండి అంజి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీం వందే వేదభారతయి అనే అంశంపై చిత్రలేఖనంలో ప్రత్యేకత పొందింది. నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ నంద్యాల మనువిహార్, చిత్రకారుడు యం.రాంబాబు చేతులు మీదుగా ప్రసంశాపత్రం, షీల్డ్‌ను నిహారిక అందుకుంది. ఈసందర్భంగా రాజవొమ్మంగి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం.డి.వి.గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని నిహారిక, డ్రాయింగ్ ఉపాధ్యాయులు మిరియాల కొండబాబును చైర్మన్ చింతలపూడి వీరబాబు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిహెచ్.శివకృష్ణ, సిహెచ్.వి.వి మూర్తి, ఎస్.అప్పారావు, జి.సూర్యనారాయణ, వి.పాల్‌బాబు, ఉదయ్, విఘ్నేశ్వరరావు, నాగరాజు, ప్రసాద్‌రెడ్డి, ఆర్.వెంకటరమణ, వి.రాజమ్మ, కె.జయలక్ష్మి, గంగాభవాని, ఏసుకుమారి, జ్యోతి, శాంతిప్రియ, కె.అప్పారావు, నూకరాజు, విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# కానిస్టేబుల్ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం సహచర బ్యాచ్ మేట్ల ఆర్థిక సాయం

## - సాయం అందించిన సహచర బ్యాచిమేట్లకు ఎస్పీ అభినందన


బాధిత కానిస్టేబుల్‌కు రూ.2.13 లక్షల నగదు అందజేస్తున్న జిల్లా ఎస్పీ

**అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం డిటిసిలో పని చేస్తున్న కానిస్టేబుల్ ఎన్.రవికుమార్ (పిసి నెంబర్ 3144)కు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం సహచర బ్యాచిమేట్లు ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ శ్రీకెకెఎన్ అన్బురాజన్ ఐపిఎస్ చేతుల మీదుగా బ్యాచిమేట్లు, డీసీఆర్బి, రాయదుర్గంరూరల్, కళ్యాణదుర్గం, కళ్యాణదుర్గం రూరల్ సిఐలు విశ్వనాథచౌదరి, యుగంధర్, తేజోమూర్తి, శ్రీనివాసులాధ్వర్యంలో సమీకరించిన మొత్తం రూ.2.13 లక్షల నగదును ఈ రోజు అందజేశారు. ఇది వరకే ఆర్డిటి వారు జిల్లా ఎస్పీ సూచనలతో సదరు కానిస్టేబుల్ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం రూ.6 లక్షలు అందజేశారు. మానవత్వంతో సదరు మొత్తాన్ని అందజేసిన, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌కి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా రూ.2.13 లక్షల సాయం అందించిన సహచర బ్యాచిమేట్లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, డిసిఆర్‌బి సిఐ విశ్వనాథ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుదాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, సహచర కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# నవీ ముంబైలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం

## టిటిడి, సింఘానియా గ్రూప్ మధ్య అవగాహన ఒప్పందం

**తిరుమల, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** నవీ ముంబైలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మంగళవారం తిరుమలలోని సింఘానియా గ్రూప్‌తో టిటిడి ఎంఓయూ కుదుర్చుకుంది. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టిటిడీ ఈవో ఏవి ధర్మారెడ్డి, రేమండ్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ హరి సింఘానియా సమక్షంలో ఈ మేరకు ఒప్పందం జరిగింది. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ ముంబాయి ఉల్వే ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల భూమిలో రూ. 70 కోట్లతో శ్రీ వారి ఆలయాన్ని నిర్మించేందుకు దాత ముందుకు వచ్చారని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి ఏడాది కాలంలో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఈ నాగేశ్వర రావు, శ్రీ వారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, డిప్యూటీ ఈవో (డోనర్ సెల్) సెల్వం తదితరులు పాల్గొన్నారు.


టిటిడి, సింఘానియా గ్రూప్ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్న దృశ్యం

# మా బాధలు తొలగించి ప్రశాంతత ప్రసాదించు: షణ్ముఖి ముత్యాలమ్మకు భక్తుల ప్రత్యేక పూజలు, అభిషేకాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. మాబాధలు తొలగించి మమ్ములను చల్లంగా చూడు స్వామీ! ప్రశాంతత ప్రసాదించు షణ్ముఖా అంటూ వేడుకున్నారు. మరో వైపు మంగళవారం రాహుకాలంలో ముత్యాలమ్మకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ ఆలయానికి మహిళల సంఖ్య అత్యధికంగా వచ్చారు.

ఆధ్మాత్మిక నిలయంలో భక్తుల సందడి: పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళ హస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు.

భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.


కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# వైభవంగా శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

## టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో భక్తులకు సేవలు: టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి

## ప్రభుత్వపరంగా పూర్తి సహకారం : జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పి పరమేశ్వర రెడ్డి

**తిరుమల, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** తిరుమల శ్రీ వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 15 నుంచి 23వ తేది వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పి పరమేశ్వర రెడ్డి తో కలిసి ఈవో బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ అక్టోబరు 14వ తేది అంకురార్పణంతో ప్రారంభం కానున్న ఈ ఉత్సవాలకు టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన చెప్పారు. అక్టోబరు 19న గరుడసేవ, 20న పుష్పక విమానం, 22న స్వర్ణరథం, అక్టోబర్ 23న చక్రస్నానం నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో వయోవృద్ధులు, దివ్యాంగులు, సంవత్సరం లోపు చిన్న పిల్లల తల్లిదండ్రుల ప్రత్యేక ప్రవేశ దర్శనాలను రద్దు చేసినట్లు ఈవో చెప్పారు. అక్టోబర్ 19న గరుడసేవ సందర్భంగా ద్విచక్ర వాహనాలను అనుమతించరన్నారు. గరుడసేవనాడు గరుడ వాహనాన్ని వీక్షించేందుకు ముందు రోజు రాత్రి నుండే అసంఖ్యాకంగా భక్తులు గ్యాలరీలలో వేచి ఉంటారన్నారు. కావున భక్తుల సౌకర్యార్థం గరుడ వాహనాన్ని ముందుగా ప్రారంభించేందుకు సాధ్యాలను అర్చకులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పిలు మాట్లాడుతూ నవరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించడానికి టిటిడితో సమన్వయం చేసుకుని అన్ని ప్రభుత్వ విభాగాలు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అంతకుముందు ఈవో విభాగాల వారగా ఏర్పాట్లపై సమగ్ర సమక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జేఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, సిఈ నాగేశ్వర రావు, టిటిడి, జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఆర్టీసి అదికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ఇఓ ఏవి ధర్మా రెడ్డి

# రాష్ట్రంలో అన్ని పోలీస్‌స్టేషన్లలో సిసి టివీలు 14 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

**రాజంపేట అర్బన్, అక్టోబరు 10 ప్రభాతవార్త** రాష్ట్రంలో అన్ని పోలీసుస్టేషన్లకు సిసి కెమెరాల వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాధ్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అన్ని పోలీసుస్టేషన్‌లో సిసి టీవీలను సమకూర్చి కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానించి పోలీసు వ్యవస్థను పటిష్టం చేసేందుకు చర్యలు చేపట్టారు. రాష్ట్రస్థాయిలో ఈ వ్యవస్థను మానటరింగ్ చేసేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. తద్వారా రాష్ట్రంలో ఏ పోలీసుస్టేషన్‌లో ఏమి జరుగుతున్నది తెలుసుకునేలా సర్వైలెన్స్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర పోలీసుశాఖ టెండర్లను ఆహ్వానించింది. ఇప్పటికే మొదటి దశ కింద టెండర్లు పిలిచి ఉన్నారు. తాజాగా ఫేజ్-2 కింద పోలీసుస్టేషన్లలో సిసి టివి, సర్వైలెన్స్ ఎక్విప్‌మెంట్ సరఫరా చేసేందుకు, ఇన్‌స్టాల్ చేసేందుకు, నిర్వహణ కోసం 14.90 కోట్లతో టెండర్లు పిలిచింది. ఈ మేరకు పోలీసుశాఖ ఐజి టెండరు నోటీసు ఉత్తర్వులను జారీ చేశారు. టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈనెల 16 నాటికి టెండరు గడువు ముగుస్తుందని ఐజి టెండరు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.



రాజంపేట అర్బన్ పోలీసుస్టేషన్

# లేని అవినీతిని చంద్రబాబుపై రుద్దాలని చూస్తున్నారు

## - జగన్ బెదిరింపులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు భయపడరు

## - నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో** సీఎం జగన్‌కు ప్రతిపక్షాలపై కక్ష సాధింపు మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. అక్రమ కేసులతో మమ్మల్ని భయపెట్టాలని చూడటం జగన్ అవివేకం అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తుండటంతో దానికి భయపడిన జగన్ అవినీతి అంటూ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారన్నారు. నాలుగున్నరేళ్లుగా ఒక రూపాయి అవినీతి నిరూపించలేని జగన్, ఇప్పుడు వారిపై అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎంత అవినీతి జరిగిందనేది.. సీఐడి అధికారులు చెప్పే మాటలు చూస్తే హాస్యాస్పదంగా ఉంటుందన్నారు. అసలు అవినీతి లేని స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో కేసులు పెట్టి చంద్రబాబుని అక్రమంగా నిర్బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కేసులో ఎక్కడ బెయిల్ వస్తుందోన్న అనుమానంతో వరుసగా కేసులు పెడుతున్నారని దీనిని బట్టే ప్రభుత్వ కక్ష సాధింపు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. టిడిపి అధికారంలో ఉండగా 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందని చెప్పిన సీఎం జగన్ ఇప్పటి వరకు ఒక్క రూపాయి అవినీతి నిరూపించగలిగారా అని ప్రశ్నించారు. వ్యవస్థల్ని మేనేజ్ చేసి చంద్రబాబుకు బెయిల్ రాకుండా చేస్తున్నారని సునీత విమర్శించారు. మనుషుల్ని హత్యలు చేసి, దోపిడిలు చేసిన నేరస్తులు బయట తిరుగుతుంటే ఏ తప్పు చేయని చంద్రబాబుని జైలులో నిర్భందించారని ఆమె అన్నారు.



# అక్రమ కేసుల నుండి చంద్రబాబును కాపాడాలని పూజలు చేసిన టిడిపి నేతలు

**తిరుపతి, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** రాజకీయ కక్షతోనే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పై కేసులు నమోదు చేయించి ఇబ్బందులకు గురి



చేస్తున్నారని తిరుపతి తెలుగు దేశం పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు చంద్రబాబు నాయుడు చేసిన తప్పును వైకాపా సర్కార్ నిరూపించలేకపోయిందని ఆయన నిర్దోషిగా బయటపడుతారని తెలుగు తమ్ముళ్ల ఆశా భావం వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ కేసుల నుండి బయటపడాలని కోరుతూ మంగళవారం టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్, తిరుపతి టిడిపి నియోజకవర్గం ఇన్చార్జి సుగుణమ్మ నేతృత్వంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. జైల్లో ఉన్న చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, ఆయనపై పడిన నిందారోపణలు తొలగిపోవాలని దేవుళ్ళను ప్రార్థించారు. అనంతరం నరసింహా యాదవ్, సుగుణమ్మలు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విదానాలు ఆంధ్రప్రదేశ్‌ను అపహాస్యం పాలు చేశాయన్నారు. ఏపీని కుట్రలు, కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఏదేమైనా ఏ తప్పు చేయని చంద్రబాబుకుప్రజా ఆశీర్వాదం ఉందని దేవుని దయతో ఆయన నిర్దోషిగా బయలపడతారని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఇంద్రకీలాద్రి మహోత్సవాల ఆహ్వానపత్రిక



ముఖ్యమంత్రి ఆహ్వానపత్రిక అందిస్తున్న ఆలయాధికారులు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 10, ప్రభాతువార్త" :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఆశ్వీయూజ మాసం అక్టోబర్ 15 నుండి 23 వరకు జరిగే దసరా నవరాత్రి మహోత్సవాలకు డిప్యూటి సిఎం మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు'లు రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆహ్వానపత్రికతో పాటు వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ప్రసాదాలు అందచేశారు.

- దసరా నవరాత్రుల పర్యవేక్షణ:

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఆశ్వీయూజ మాస దసరా నవరాత్రుల ఏర్పాట్లను గత అనుభవం దృష్టిలో పెట్టుకొని అధికారుల సమన్వయంతో ఉత్సవాలలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను మంగళవారం దేవదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.కరికల్ వలవెన్, కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, పోలీస్ కమీషనర్ కాంతిరాణా టాటా, ఆలయ ఈవో భ్రమరాంబ ఇతర అధికారులతో బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డి కార్యలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి రోజు దాదాపు 50 నుండి 60వేల మంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకోనున్నారని 20తేదీన మూల నక్షత్రం రోజు ఒక లక్షా 50వేల నుండి 2 లక్షల వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకోనున్నారని అంచనావేయడం జరిగిందన్నారు. కెనాల్ రోడ్డులోని వినాయకుడి గుడి నుండి క్యూలైన్లు భవానీపురం నుండి వచ్చే భక్తులకు కుమ్మరిపాలెం సెంటర్ హెడ్ వాటర్ వర్క్ నుండి క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగిందని, కెనాల్‌రోడ్డులో గతంలో వినాయకుడి గుడి నుండి భక్తులకోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు మోడల్ గెస్ట్‌హౌస్ ఎదురూ కొండ పక్క నుడి టోల్‌గేట్ మీదుగా చేరుకునేలా ఏర్పాటు చేశారు. ఇటీవల కొండచరియలు విరిగి పడినందున మోడల్ గెస్ట్ హౌస్ వద్ద ఎడమవైపుకు మళ్ళించి ఫ్లై ఓవర్ కింద నుండి ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై నుండి ఘాట్ రోడ్డు మీదుగా కొండపైకి చేరుకునేలా నిర్ణయించడమైనది. ఫుట్ ఓవర్ బ్రిడ్జి కింద నుండి అవసరమైన వాహనాలు ఉత్సవ విగ్రహాల ఊరేగింపులను మాత్రమే అనుమతించడం జరుగుతుందని మిగిలిన వాహనాలు ఫ్లై ఓవర్ మీదుగా కుమ్మరిపాలెం వైపు నుండి గాలి గోపురం ఘాట్ రోడ్డు మీదుగా కొండపైకి చేరుకునేల చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, డిసిపి విశాల్ గున్ని, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.భ్రమరాంబ, ట్రస్టుబోర్డు సభ్యులు, అడిషనల్ డిసిపి ప్రసాద్, ఎసిపిలు హనుమంతరావు, రామచంద్రరావు, సిఐలు సురేష్‌రెడ్డి, సుధాకర్, రామచంద్రరావు, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కోటేశ్వరరావు ఎల్ రమా తదితరులు పాల్గొన్నారు.

- ఆలయంలో ప్రముఖులు :

ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె నారాయణస్వామి రాగా ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు ఆశీర్వచనాలు అందచేయగా అధికారులు ప్రసాదము శేషవస్త్రము అందచేశారు.

- నిత్య అన్నదాన విరాళం :

ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో నిత్య అన్నదాన పథకమునకు గుణదలకు చెందిన దేవినేని అవినాష్ భార్య సుధీర, క్రాంతి'లు రూ.2,01,116/-లు విరాళాన్ని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు.

అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు ఆశీర్వచనాలు అందచేయగా అధికారులు ప్రసాదము శేషవస్త్రము అందచేశారు. వీరితో ఆలయ ట్రస్టుబోర్డు సభ్యురాలు బచ్చు మాధవీకృష్ణ కూడా ఉన్నారు.

## నేడు బెంగళూరు ధర్మవరం మధ్య రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 10 ప్రభాతవార్త** నైరుతీ రైల్వే బెంగుళూరు డివిజన్ పరిధిలోని యలహంక-పెనుకొండ-సత్యసాయి ప్రశాంతి నిలయం-ధర్మవరం సెక్షన్‌లో యుద్ద ప్రాతిపదికన జరుగుతున్న పనులు కారణంగా బుధవారం (ఈ నెల 11న) ఈమార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు-సత్యసాయి ప్రశాంతి నిలయం- బెంగుళూరు మధ్య తిరిగే నెంబర్ 06515/16 మెమో ప్రత్యేక పాసింజర్ రైళ్లతోపాటు, బెంగుళూరు-ధర మ్మవరం- బెంగుళూరులమధ్య తిరిగే నెంబర్06595/96 మెమో పాసింజర్ రైలు సర్వీసులను కూడా బుధవారం (ఈ నెల 11న) ఒక రోజు పాటు రద్దు చేస్తామని తెలిపారు.

## 11న కళ్యాణదుర్గంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

### - కళ్యాణదుర్గం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో** ఈ నెల 11వ తేదిన కళ్యాణదుర్గంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. ప్రతివారంలో బుధవారం, శుక్రవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా కళ్యాణదుర్గం మండల ప్రజల కోసం ఈ నెల 11వ తేదీన బుధవారం కళ్యాణదుర్గం మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలోని దొడగట్ట రోడ్డులో ఉన్న ఆర్డిటి ఎకాలజీ సెంటర్‌లో బుధవారం ఉదయం 10:00 గంటల నుంచి జగనన్నకు చెబుదాం, స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



వృద్దునితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

# సహకార సంఘంలో రూ.30 లక్షలు గోల్‌మాల్

## రుణాలు కట్టినా బకాయిలున్నట్లు రైతులకు నోటీసులు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు అవినీతి, అక్రమాలకు చిరునామాగా మారాయి. రైతుల పేర్లతో పంట రుణాలు తీసుకుని స్వాహా చేస్తున్న సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. ఈ విధంగాన రాష్ట్రంలోని నిజామాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో దాదాపు 30 లక్షల రూపాయల మేర పంటల రుణాలకు సంబంధించిన సొమ్ము గోల్‌మాల్ జరిగినట్లు వెలుగుచూశాయి. రుణాలు చెల్లించినా, బకాయిలు కట్టాలని రైతులకు నోటీసులు రావడంతో అసలు విషయం బయటపడింది. దాదాపు 30 మంది రైతులు కోటగల్లీలోని సహకార సంఘం కార్యాలయానికి వచ్చి అక్కడి ఉద్యోగులను నిలదీశారు. తాము తీసుకున్న పంట రుణాలను 2022లోనే చెల్లించామని స్పష్టం చేశారు. రుణాు చెల్లించిన నేపథ్యంలో అప్పటి సహకార సంఘం కార్యదర్శి, క్యాషియర్ ఇచ్చిన రశీదులు, నో డ్యూస్ సర్టిఫికెట్లను సంఘం చైర్మన్, వైస్ చైర్మన్లకు చూపించారు. రుణాలు పూర్తిగా చెల్లించినా, బకాయిలు కట్టాలని నోటీసులు పంపించడం ఏమిటని ప్రశ్నించారు. తమకు ప్రభుత్వం అమలు చేసిన పంట రుణాల మాఫీ కూడా వర్తించ లేదని తెలిపారు. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్లు సహకార సంఘం రికార్డులను పరిశీలించగా, పంట రుణాలకు సంబంధించి వాయిదా మీరిన బకాయిలు ఇప్పటికీ ఉన్నట్లు గుర్తించారు. కాగా అవినీతి ఆరోపణలపై సహకార సంఘం కార్యదర్శి గత ఏడాది సస్పెండ్ అయ్యారు. ఈ రుణాలు కూడా అప్పటి సహకార సంఘం కార్యదర్శి ఆధ్వర్యంలోనే గోల్‌మాల్ జరిగిందని, దీనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లతామని ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘం చైర్మన్ రైతులకు హామీ ఇచ్చారు.

# కుల సమీకరణలపై రాజకీయ పార్టీల ఫోకస్

> కుల సంఘాల నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు
>
> సామాజికవర్గాల వారీగా తాయిలాలు ప్రకటిస్తూ ఆకట్టుకునే యత్నం

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాష్ట్రంలో రాజ కీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాన పార్టీలన్నీ రాజకీయ రణ క్షేత్రంలో యుద్ధానికి సిద్ధమవు తు న్నాయి. ఎన్నికలకు ఇంకా రెండు నెలల సమయం ఉన్నప్పటికీ ఇప్పటికే ఆయా కులసంఘాల నేతలను ఆకట్టుకునే ప్రయత్నాల్లో అభ్యర్థులు ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో తమను గెలిపిస్తే ఆయా సామాజిక వర్గాలకు పక్కా భవనాలు నిర్మించి ఇస్తామనీ, లేదా వారు అడిగిన మరేదైనా ప్రయో జనం కల్పిస్తామని హామీలు ఇస్తున్నారు. తమ నియోజకవర్గంలో ఏ సామా జిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు అనే వివరాలను సేకరించి ఒకేసారి గంపగుత్తగా ఓట్లన్నీ తమ వైపు తిప్పుకునేందుకు శాయ శక్తులా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఆయా కులాలకు చెందిన వారికి వృ త్తుల వారీగా జీవనోపాధికి పనిముట్లు కొనిస్తామనీ, లేదా ప్రభుత్వ పరంగా ఆర్థిక సహకారం అందిస్తామనీ, పలు పథకాలలో రాయితీలు, సబ్సిడీలు ఇప్పిస్తామని హామీలు ఇస్తున్నాయి. ఇక ఒకవేళ తమ సామాజికవర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉన్న నేతకు సదరు పార్టీ టికెట్ దక్కినట్లయితే, ఇతరఅంశాలతో పాటు కుల బలమే ప్రధాన ఆయుధంగా ముందుకు సాగుతున్నారు. ఇదే అదనుగా రాష్ట్రంలోని కుల సంఘాలన్నీ సామాజిక వర్గాల వారీగా భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నాయి. అభ్యర్థిని గెలిపిస్తే తమ సామాజిక వర్గానికి ఏం చేస్తారని ప్రశ్నిస్తున్నాయి. ఇంకా కొన్ని కుల సంఘాలు మరో అడుగు ముందుకేసి ఏకంగా ఆయా నియోజకవర్గాలలో తమ సామాజిక వర్గం ఓటర్ల సంఖ్యను బట్టి టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తు న్నాయి. ఓట్లు మావి సీట్లు మీవా అంటూ నినదిస్తున్నాయి. తమ సామాజిక వర్గానికి చెందిన నేతకు టికెట్లు ఇవ్వని పార్టీల అభ్యర్థులను ఓడ గొడతామని శపథం చేస్తున్నాయి. దీంతో ఆయా సామాజిక వర్గాల ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రధాన పార్టీలకు వారి డిమాండ్లను ఒప్పుకోక తప్పడం లేదు. త్వరలో ప్రకటించే అభ్యర్థుల జాబితాలో తప్పనిసరిగా ఆయా సామాజిక వర్గాలకు సరైన ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇస్తు న్నాయి. రాజకీయ సమీకరణాల నేపథ్యంలో టికెట్లు ఇవ్వడం సాధ్యం కాని పక్షంలో తమ పార్టీ అధికారంలోకి రాగానే ఆయా సంఘాలకు నామినేటెడ్ పదవులు ఇస్తామని బుజ్జగిస్తున్నాయి.

# రాష్ట్రంలో కాంగ్రెస్‌తో ఇంకా సీట్లపై అవగాహన కుదరలేదు

## ఎన్నికలకు 6 నెలల ముందు ఎలాంటి హామీలను అమలు చేయకుండా చూడాలి: సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ




మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న నారాయణ

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్తః** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయ అవగాహన కుదిరిందని, ఇంకా సీట్ల అవగాహన కుదరలేదని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. ఊహాగానాలు నమ్మవద్దని, చర్చలు ఆశాజనకంగా ఉన్నాయని అవి పరిష్కారం అవుతాయని విశ్వసిస్తున్నట్టు నారాయణ తెలిపారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో ఆయన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పల్లావెంకట్‌రెడ్డి, ఈటీ నరసింహాలతో కలిసి మంగళవారం మీడియాతో మాట్లాడారు. సీపీఐ, సీపీఎ పార్టీలు చెరి 5 సీట్లు కావాలని కాంగ్రెస్‌ను కోరుతూ జాబితాను ఇచ్చాయని.. దీనిపై జాతీయ నాయకత్వాలు మాట్లాడుతున్నాయని నారాయణ తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కూడా సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, అజీజ్ పాషా, తాను కలిసి మాట్లాడామన్నారు. ఇక్కడ కూడా సీపీఐ, సీపీఎంలతో కాంగ్రెస్ విడివిడిగా చర్చలు జరుపుతోందని నారాయణ వెల్లడించారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ప్రతిపాదించిన స్థానాలలో పరస్పరం వివాదం లేవని, ఇద్దరిని కలిపి చర్చలు జరిపితే బాగుండేదని అభిప్రాయ పడ్డారని అన్నారు. జాతీయస్థాయిలో ఇండియా కూటమిలో కాంగ్రెస్, వామపక్షాలు కలిసి ఉన్నాయని, రాష్ట్రాలలో కొన్ని చోట్ల కలిసి కొన్నిచోట్ల విభేదించుకుంటున్నామని తెలిపారు. కేరళ, పశ్చిమబెంగాల్ ఇండియా కూటమి భాగస్వాముల ఆయా రాష్ట్రాలలో జరిగే ఎన్నికల్లో వేర్వేరుగా పోటీ చేసినా దేశస్థాయిలో మాత్రం బీజేపీకి వ్యతిరేకంగా ఒక్కటిగా ఉన్నాయని స్పష్టం చేశారు. 5 రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా ఛత్తీస్‌ఘడ్‌లో సీపీఐ బస్తర్ ప్రాంతంలో 7 స్థానాలు, ఇతర ప్రాంతాల్లో 7 స్థానాలు కలిపి 14 చోట్ల పోటీ చేస్తున్నదని సీపీఎం, సీపీఐ కలిసి 40 నుంచి 45 స్థానాల్లో పోటీ చేస్తున్నాయని తెలిపారు. మధ్యప్రదేశ్‌లో కూడా సీపీఐ 15 స్థానాల్లో, సీపీఎం 14 స్థానాల్లో ఉమ్మడిగా పోటీ చేస్తున్నాయని నారాయణ తెలిపారు. రాజస్థాన్‌లో సీపీఐ 14, సీపీఎం 15 స్థానాల్లో పోటీ చేస్తున్నాయని తెలిపారు. అక్కడ కాంగ్రెస్‌తో అవగాహన లేదని, తెలం గాణలో మాత్రం రాజకీయ అవగాహన ఉన్నదని నారాయణ వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడేందుకు 6 నెలల ముందు నుండే ఎలాంటి ఎన్నికల హామీలు, వరాలు, పథకాలు ప్రకటించకుండా అధికారుల బదలీలు చేయకుండా నిరోధించాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ సూచించారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఆయన లేఖ రాశానని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలు వడేందుకు ఒకటి, రెండు ముందు కూడా పోలీసులు, సివిల్ రెవిన్యూ అధికారులను ప్రభుత్వాలు బదలీలు చేస్తున్నాయని తెలిపారు. పాలక పక్షాలు తమ ఇష్టాఇష్టాలను అనుసరించి, ఎన్నికల్లో రాజకీయ ప్రయో జనాలు పొందేవిధంగా ఈ బదలీలు చేస్తున్నాయని విమర్శించారు.

# గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై టీఎస్‌పీఎస్‌సీ మల్లగుల్లాలు!

### తిరిగి నిర్వహించే తేదీపై లేని స్పష్టత

### సుప్రీంకు వెళ్లే యోచనలో కమిషన్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్తః** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తిరిగి పరీక్షను ఎప్పుడు నిర్వహించాలనే దానిపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) స్పష్టత ఇవ్వలేదు. అయితే హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుపై టీఎస్‌పీఎస్‌సీ సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఒకసారి పరీక్షను రద్దు చేసి తిరిగి రెండోసారి నిర్వహించిన నేపథ్యంలో మరోసారి పరీక్షను నిర్వహించడం అంటే మెయిన్స్‌కు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఇబ్బందికరంగా ఉంటుందని.. అలాగే తిరిగి పరీక్షను నిర్వహించాలంటే శ్రమతో కూడుకున్నది.. ఖర్చు కూడా అవుతుందని ఈ నేపథ్యంలో కమిషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను దాఖలు చేయడానికి ఇప్పటికే కమిషన్ సభ్యులు ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలుస్తోంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను సుప్రీంకోర్టులో దాఖలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ సుప్రీంకోర్టు కూడా పరీక్షను తిరిగి నిర్వహించాలని తీర్పును ఇస్తే వచ్చే ఏడాది(2024) ఫిబ్రవరిలో నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని 503 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం 2022 ఏప్రిల్‌లో టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికే షన్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. గ్రూప్-1 పరీక్ష కోసం సుమారు 3 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వారికి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను 2022 అక్టోబర్ 16న నిర్వహించారు. ఈ పరీక్షకు 2.82 లక్షల మంది పరీక్ష రాశారు. వారిలో 25,050 మందిని మెయిన్స్ పరీక్షలకు అర్హులుగా ప్రకటించారు. అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో టీఎస్‌పీఎస్‌సీ నిర్వహిం చిన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు లీక్‌కావడంతో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తున్నట్టు మార్చి 15న టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. అనంతరం జూన్ 11న రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించింది. ఈ సారి జరిగిన పరీక్షకు 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే ఈ పరీక్షలో అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్ లేకుండా ఉన్న ఓఎంఆర్ షీట్స్‌ను అనుమతించారని.. అలాగే బయోమెట్రిక్‌ను అమలు చేయలేదని కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయిం చారు. దీంతో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని సింగిలన జడ్జి తీర్పునిచ్చారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ టీఎస్‌పీఎస్‌సీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా గ్రూప్-1ప్రిలిమ్స్ పరీక్షనురద్దు చేసి తిరిగి నిర్వహిం చాలని తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో టీఎస్‌పీఎస్‌సీ సుప్రీంకోర్టును ఆశ్ర యించాలని నిర్ణయించి అందుకు తగ్గప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది.

## థర్మల్ పవర్ ప్రాజెక్టు కార్మికుల ఆందోళన

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జైపూర్ ఎన్టీపీసీ యాజమాన్యం హక్కులను కాలరాస్తోందని ఆరోపిస్తూ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఆందోళన చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి థర్మల్ పవర్ పాల్లంటు ఎదురుగా కార్మికులు నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల సంఘంనేతలు మాట్లాడుతూ ఐదేండ్ల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని నొక్కిచెప్పిందన్నారు. అలాగే స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్లను తొలగించాలని, ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల కార్మికులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అంతేకాకుండా ఎన్టీపీసీ క్యాంటిన్‌లో భోజనం నాసిరకంగా ఉందని, వెంటనే క్యాంటిన్ కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు ఎన్టీపీసీ యాజమాన్యం బోనస్ చెల్లించకపోవడం బాధాకరమన్నారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్ని వర్గాలలో నిరాశ

## 14న సడక్ బంద్ విజయవంతం చేయాలి: ప్రొ.కోదండరాం పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రసాజ్వామిక పద్దతుల కారణంగా అన్ని వర్గాల ప్రజలు నిరాశలో కూరుకుపోయారని తెలంగాణ జన సమితి అధినేత ప్రొ.కోదండరాం అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంపై నిరుద్యోగులు, యువత అసంతృప్తిని వ్యక్తం చేయడానికి, టీఎస్‌పీఎస్‌సీ వైఫల్యంపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్‌తో ఈనెల 14న తలపెట్టిన సడక్ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని నాలుగు రహదారులపై అఖిలపక్ష పార్టీలతో కలసి నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలంతా భారీ సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ మహబూబ్‌నగర్, హైదరాబాద్ వరంగల్, హైదరాబాద్ రామ గుండం, హైదరాబాద్ విజయవాడ రహదారిలో సడక్ బంద్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టీఎస్‌పీఎస్సీ ప్రస్తుత బోర్డు చైర్మన్‌తో సహా సభ్యులను తొలగించి నిబంధనల ప్రకారం కొత్త సభ్యులను నియమించాలనీ, టీఎస్‌పీఎస్సీని సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలనీ, పరీక్షల రద్దుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి పరీక్ష రాసిన అభ్యర్థులకు రూ.మూడు లక్షల పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం డిమాండ్ చేశారు.

## రూ.5వేల కోట్లతో గౌడల సంక్షేమానికి సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టాలి

### తెలంగాణ గౌడ కల్లుగీత సమన్వయ కమిటీ

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** రూ.5వేల కోట్లతో గౌడల సంక్షేమానికి సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టాలని తెలంగాణ గౌడ కల్లుగీత సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ కోరారు. మంగళ వారం సమన్వకమిటీ ఆధ్వర్యంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సలహాదారు మల్లు రవికి గౌడ్‌ల సమస్యలపై మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలోని కమిటీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడారు. వైన్స్, బార్లలో 50శాతం సబ్సిడీతో కల్లు గీత సొసైటీలకు ఇవ్వాలని, లిక్కర్ కంపెనీలకు 50శాతం గౌడ్‌లకే ఇవ్వాలని, 50సంవత్సరాలు పైబడిన గీత వృత్తిదారులకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, గీత వృత్తిని ఆబ్కారీ శాఖ నుంచి తొలగించి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయా లని, జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పేరు పెట్టాలని, సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం పేరును పెట్టాలని, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాల యానికి పాపన్న పేరును పెట్టాలని వినతిపత్రాన్ని అందించి కోరడం జరిగిం దన్నారు. అంతేకాకుండా ఎన్నో సంవత్సరాల తెలంగాణ ప్రజల చిరకాల స్వప్న మైన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన సోనియాగాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు. గౌడల సమస్యలను ఏ పార్టీ అయితే తమ మేనిఫెస్టోలో చేర్చుతుందో ఆపార్టీలకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందన్నారు.

## టిఎస్ఆర్టీసీ దసరా ధమాకా..

### బస్సెక్కితే బహుమతులు, విజయదశమికి లక్కీడ్రా నిర్వహణ

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** దసరా పండుగకు సొంత ఊళ్లకు ప్రయాణించే వారికి టీఎస్ఆర్టీసీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలసి సొంత ఊళ్లకు వెళితే రూ.11 లక్షల విలువైన బహుమతులు గెలుచుకునే అద్భుత అవకాశాన్ని కల్పిస్తోంది. ప్రయాణికులు తమ ప్రయాణం పూర్తయ్యాక టికెట్ వెనకాల పూర్తి పేరు ఫోన్ నంబరు వారి బస్టాండ్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లలో వేస్తే సరిపోతుంది. రాఖీ పౌర్ణమి మాదిరిగానే దసరాకు సైతం లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన ప్రయాణికులకు రూ.11లక్షల నగదు బహుమతులు అందిం చనుంది. ప్రతీ రీజియన్‌కు ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలు కలిపి మొత్తంగా 110మందికి ఒక్కొక్కరికి రూ.9900 చొప్పున బహుమతులు ఇవ్వ నుంది. ఈ సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఎండి వీసీ సజ్జన్నార్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ, దసరా చాలా పెద్ద పండుగలనీ, ఈ పర్వదినాల్లో పెద్ద సం ఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని చెప్పారు. ఈనెల 21 నుంచి 23 తేదీ వరకు తిరిగి 28 నుంచి 30 తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రతీ ఒక్కరూ ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆయా తేదీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు కూడా ఈ లక్కీ డ్రాకు అర్హులేనని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యార్థం 5265 బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఈనెల 13 నుంచి 24 వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉండనున్నాయి. ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది.

# తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో విభిన్న వాతావరణం చోటు చేసుకుంటోంది. గత పది రోజులుగా వర్షం జాడ లేకుండా పోవమే కాకుండా ఉష్ణోగ్రతలు సైతం భారీగా పెరిగాయి. ఈ క్రమంలో వర్షాలపై హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక సమాచారం అందించింది. రాష్ట్రంలో ఈ నెల 11వ తేదీ నుండి తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా ఒకటి, రెండు చోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాల తిరోగ మనం ఇప్పటికేన ప్రారంభం కాగా, వీటి ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. కాగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కాగా, జూన్ నెలలో ఆశించినంతగా వర్షాలు కురవలేదు. జూలై చివరి వారంలో వానలు దంచి కొట్టగా, వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఇక అగస్టు నెలలో అంతంత మాత్రంగానే వర్షాలు పడ్డాయి. సెప్టెంబరు నెలలో అడపాద డపా వానలు కురిశాయి. ఈ సారి తెలంగాణలోని 18 జిల్లాల్లో అధిక వర్షపా తం నమోదు కాగా, మిగిలిన జిల్లాల్లో లోటు వర్షపాతం రికార్డయింది.

# ఈ పొరపాట్లు వద్దు ..



సౌందర్య సంరక్షణ విషయంలో మనకు తెలియకుండానే కొన్ని పొరపాట్లు దొర్లుతూ ఉంటాయి. వాటిని సరిదిద్దుకోకపోతే అసలుకే మోసం వచ్చే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో ఆవేంటో చూద్దాం రండి.

**త్రెడింగ్ చేసేటప్పుడు...** కనుబొమ్మలను త్రెండింగ్ చేసుకునేటప్పుడు అద్దం ముందు మరీ దగ్గరగా నిలబడకూడదు. కాస్త దూరంలో ఉండి త్రెడింగ్ చేసుకుంటే లోటు పాట్లు స్పష్టంగా తెలుస్తాయి. ఫలితంగా ఎక్కువ లేదా తక్కువ సమస్య లేకుండా కనుబొమ్మలు సమానంగా, ఆకృతి కూడా అందంగా ఉంటాయి.

**నుదురుపై తక్కువగా..** .మేకప్ చేసుకునేటప్పుడు మనకి తెలియకుండానే నుదురు మీద కాస్త ఎక్కువగా అప్లై చేసేస్తాం. ఇలా చేయడం వల్ల చర్మం ముడతల్లో కనుక మేకప్ చేరితే మచ్చల్లా కనిపించి అందాన్ని తగ్గ్గించేస్తుంది. అందుకే నుదుటిపై వీలైనంత తక్కువగా మేకప్ వేసుకోవడం మంచిది.

**లిప్ లైనర్.. జాగ్రత్తగా..**



సాధారణంగా లిప్‌స్టిక్ వేసుకునే ముందు లిప్ లైనర్‌తో పెదాలకు ఆకృతినిచ్చి తర్వాత లిప్‌స్టిక్ అప్లై చేస్తాం. అయితే లిప్ లైనర్ ఉపయోగించడంలో కూడా జాగ్రత్త వహించాలి. ఎందుకంటే పొడి పెదాలపై లైనర్ అంత తొందరగా కదలదు. అదే లిప్‌స్టిక్ వేసిన పెదాలపై చాలా సునాయాసంగా కదులుతుంది. కాబట్టి పెదవుల ఆకృతి సులభంగా అందంగా రావడానికి అవకాశం ఉంటుంది. అందుకే ఈసారి ముందుగా లిప్‌స్టిక్ వేసుకుని తర్వాత లైనర్‌తో అవుట్‌లైన్ ఇచ్చుకుని మళ్లీ లిప్‌స్టిక్‌తో ఫినిషింగ్ టచ్ ఇచ్చుకోండి.



**ఐ మేకప్ చేసుకోనేటప్పుడు....**

కొంతమంది ఐ మేకప్ చేసుకునేటప్పుడు మస్కారా వేసుకున్న తర్వాత ఔ షాడో వేసుకుంటూ ఉంటారు. ఇది కూడా పొరపాటే ముందు ఐ షాడో వేసుకుని, తర్వాత మస్కారా వేసుకోవాలి. లేదంటే తడిగా ఉన్న రెప్పలపై ఐ షాడో పడితే కనురెప్పలకు దుమ్ము అంటుకున్నట్లు కనిపిస్తుంది. అందుకే ముందు ఐషోడో అప్లై చేసుకుని తర్వాత మస్కారా వేసుకోవాలి.

# యాలకులతో ఫేస్‌ప్యాక్ !

ముఖం మీది మచ్చలు ఇబ్బందికరంగా అనిపిస్తాయి. వాటిని పోగొట్టడం అనుకున్నంత కష్టమైన పనేమి కాదు. సెలూన్ లేదా ప్లారర్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా కిచెన్‌లో లభించే యాలకులతో మచ్చలను మాయం చేసి, అందాన్ని పెంచుకోవచ్చు. ఎలాగంటే.



- యాలకులలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ అన్ని విధాలా చార్మానికి రక్షణనిస్తాయి. అంతేకాదు ఎలర్జీలను తగ్గంచి, చర్మానికి సాంత్వననిస్తాయి.
- పచ్చిపాలు, రెండు మూడు యాలకులు, కొద్దగా తేనె తీసుకోవాలి. యాలకుల ను పొడి చేసి పాలలో కలపాలి. తరువాత టీ స్పూన్ తేనె వేసి పేస్ట్‌లా వచ్చేంత వరకూ కలపాలి.
- ఈ పేస్ట్‌ను ముఖం మీద మచ్చలు, మొటిమలు ఉన్నచోట మసాజ్ చేస్తున్నట్టుగా రాసుకోవాలి. 15 నిమిషాలయ్యాక చల్లని నీళ్లలో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచుగా చేస్తే ముఖం మృదువుగా మారుతుంది. ❑

# మహిళా శ్రామిక శక్తి అధ్యయనానికి 'నోబెల్' !



సమాజంలోనే కాదు.. పని ప్రదేశంలోనూ మహిళలపై ఎన్నో అసమానతలున్నాయి. అవకాశాలు కల్పించడం దగ్గర్నుంచి.. పనికి తగ్గ వేతనం, పదోన్నతులు.. ఇలా ప్రతి విషయంలోనూ వారికి వివక్షే ఎదురవుతోందని చెప్పచ్చు. అయితే ఇందుకు గల కారణాలు, కాలంతో పాటే మారుతూ వస్తోన్న మహిళా శ్రామిక శక్తి, మహిళల కెరీర్ అభివృద్ధికి ఆటంకంగా మారుతోన్న అంశాలు.. తదితర విషయాలపై లోతుగా అధ్యయనం చేశారు అమెరికాకు చెందిన ఆర్థిక శాస్త్రవేత్త క్లాడియా గోల్డిన్. ఇలా తన అధ్యయనంతో ఆయా అంశాలపై అందరిలో మరింత అవగాహనను పెంచినందుకుగాను ఈ ఏడాది అర్థశాస్త్ర విభాగంలో 'నోబెల్ పురస్కారం' ఆమెను వరించింది. 'నేనెప్పుడూ డిటెక్టివ్‌గా ఉండడానికే ఇష్టపడతా. ఆ పరిశోధనల ప్రతిఫలమే ఇది' అంటోన్న ఈ ఎకనమిస్ట్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం...

న్యూయార్క్‌లో జ్యూయిష్ కుటుంబంలో పుట్టారు గోల్డిన్. భవిష్యత్తులో పురావస్తు శాస్త్రవేత్త కావాలని కలలు కన్నారు. చిన్నతనం నుంచి పుస్తకాలు ఎక్కువగా చదివే అలవాటున్న ఆమె. పాఠశాల దశలో అమెరికన్ బయాలజిస్ట్ పాల్ రాసిన 'ది మైక్రోబ్ హంటర్స్' అనే పుస్తకం చదివారు. దాంతో ఆమెకు ఈ సబ్జెక్ట్‌పై ఆసక్తి ఏర్పడింది. ఈ మక్కువతోనే మైక్రోబయాలజీలో ఉన్నత విద్యనభ్యసించాలని లక్ష్యంగా పెట్టుకున్నారామె. అయితే గోల్డిన్ పదో తరగతిలో ఉన్నప్పుడు ఓ రోజు ప్రముఖ అమెరికా ఆర్థికవేత్త అల్ఫ్రెడ్ కాన్ తాను చదువుకునే స్కూల్‌కు వచ్చారు. పలు ఆర్థికాంశాలపై ప్రసంగించారు. 'అర్థశాస్త్రంలో ఆయనకున్న లోతైన అవగాహన, ఇందులోని నిగూఢ రహస్యాలను వెలికి తీసేందుకు అర్థశాస్త్రాన్ని ఉపయోగించిన తీరు నన్ను కట్టిపడేశాయి. అంటోన్న గోల్డిన్ ఈ క్లాస్‌తో తన కెరీర్ ఆలోచనల్ని అర్థశాస్త్రం వైపు మళ్లించారు.

**హార్వర్డ్‌లో పాఠాలు !.....** కార్నెల్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో బిఎ పూర్తిచేసిన గోల్డిన్. చికాగో విశ్వవిద్యాయలంలో పారిశ్రామిక సంస్థలపై అధ్యయనం చేసి 1972లో పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. చదువు పూర్తయ్యాక సుమారు 18 ఏళ్లపాటు 'విస్కాన్సిన్-మాడిసన్', ప్రిన్స్‌టన్, పెన్సిల్వేనియా.. వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల్లో అర్థశాస్త్రం ప్రొఫెసర్‌గా చేరిన గోల్డిన్‌ను. విశ్వవిద్యాలయం నిరవధిక నియామకం (దాదాపు శాశ్వత ఉద్యోగిగా నియమించడం) రూపంలో నియమించుకుంది. ఇలా ఆ శాఖలో ఈ తరహా ఘనత అందుకున్న తొలి మహిళగానూ గుర్తింపు పొందారామె. 2013-14లో అమెరికన్ ఎకనామిక్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా వ్యవహరించిన ఈ మహిళా ఎకనమిస్ట్.. ప్రస్తుతం హార్వర్డ్ యూనివర్సిటీలో అర్థశాస్త్ర విభాగానికి 'హెన్రీ లీ ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు.

**ఎన్నెన్నో పరిశోధనలు ..** 1989 నుంచి 2017 వరకు అమెరికాకు చెందిన పరిశోధన స్వచ్ఛంద సంస్థ ఎన్‌బిఇఆర్ నిర్వహించిన అమెరికా ఆర్థికాభివృద్ధి కార్యక్రమానికి డైరెక్టర్‌గా వ్యవహరించారు గోల్డిన్. ప్రస్తుతం ఇదే సంస్థలోని జెండర్ ఇన్ ది ఎకానమీ స్టడీ గ్రూప్‌కు కో- డైరెక్టర్‌గా కొనసాగుతోన్న ఆమె.. ఈ సుదీర్ఘ వ్యవధిలో అర్థశాస్త్రానికి సంబంధించిన పలు అంశాలపై అధ్యయనం చేశారు. ముఖ్యంగా.. మహిళా కార్మిక శక్తి, పని ప్రదేశంలో వేతన వ్యత్యాసం, ఆదాయ అసమానతలు, సాంకేతిక మార్పులు, విద్య వలసలు.. వంటి అంశాలపై ఆమె చేసిన లోతైన పరిశోదనలు.. గత అనుభవాల ద్వారా వర్తమానాన్ని కళ్లకు కట్టాయి. ప్రస్తుత సమస్యల మూలాలను అన్వేషించడంలో కీలకంగా మారాయి. అంతేకాదు. పని ప్రదేశంలో మహిళల సమస్యలు, వారు ఎదుర్కొంటోన్న వివక్షపై ఎక్కువగా దృష్టి సారించే గోల్డిన్. ఇవే అంశాల్ని గూర్చి కెరియర్ అండ్ ఫ్యామిలి, మహిళల సుదీర్ఘ ప్రయాణం వంటి పుస్తకాలు రాశారు. 2021లో విడుదలైన ఈ పుస్తకానికి ప్రపంచవ్యాప్తంగా మంచి స్పందన వచ్చింది.

**అసమానతల్ని ఎత్తి చూపి...** దేశ ఆర్థికాభివృద్ధిలో మహిళల శ్రామిక శక్తి కూడా కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెబుతుంటారు గోల్డిన్. అయితే పని ప్రదేశంలో మాత్రం వీరి పనికి తగ్గ ప్రతిఫలం దక్కట్లేదని, ఈ సమస్య శతాబ్దాల కాలం నుంచీ కొనసాగుతోందని అంటారామె. ఈ క్రమంలోనే మహిళా



శ్రామిక శక్తిపై లోతైన అధ్యయనం చేశారు గోల్డిన్. అమెరికాలో 200 ఏళ్ల నాటి పరిస్థితుల్ని, నేటి పరిస్థితులతో పోల్చి చూశారామె. కాలక్రమేణా వేతన వ్యత్యాసంలో వస్తోన్న మార్పులు, పెరుగుతోన్న ఉద్యోగ రేటు. తదితర అంశాల్ని పరిశోదించి.. ఈ ఫలితాల్ని అందరికీ అర్థమయ్యేలా గ్రాఫ్‌ల రూపంలో పొందుపరిచారామె. ఇక 20వ శతాబ్దం నుంచి చదువుకునే మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోందని గుర్తించిన ఆమె. అత్యంత అధిక ఆదాయం కలిగిన దేశాల్లో.. చదువుకునే అబ్బాయిల కంటే అమ్మాయిల సంఖ్యే ఎక్కువని గుర్తించారు. ఇక ఈ పరిశోధనలో భాగంగానే.. మహిళలకు ఇంటా, బయటా ఉన్న బాధ్యతలు, వాటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతోన్న తీరు.. వంటివన్నీ వివరించారు గోల్డిన్. ఈ పరిశోధనలకు గుర్తింపుగానే ఈ ఏడాది అర్థశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతికి ఎంపికయ్యారామె. ' గోల్డిన్ చేసిన లోతైన పరిశోధనలు శ్రామిక శక్తిలో మహిళాభివృద్ధికి ఆటంకంగా మారుతోన్న అంశాలపై మరింత అవగాహన పెంచాయి. ఈ అంతరాల్ని తొలగించడానికి భవిష్యత్తులో ఏం చేయాలో మార్గనిర్దేశనం చేశాయి. అంటూ నోబెల్ కమిటీ ఓ ప్రకటన చేసింది.

హార్వర్డ్ యూనివర్సిటీలో సహ ఆర్థికవేత్త అయిన లారెన్స్ ఎఫ్ కట్జ్‌ను వివాహం చేసుకున్నారు గోల్డిన్. పక్షి ప్రేమకులైన ఈ దంపతులు హైకింగ్ చేయడానికీ ఇష్టపడుతుంటారట! సుదీర్ఘ కాలం పాటు అర్థశాస్త్రంలో గోల్డిన్ అందిస్తోన్న సేవలకు గుర్తింపుగా.. 'సొసైటీ ఫర్ ప్రోగ్రెస్ మెడల్, రిచర్డ్ ఏ ఎస్టర్ బుక్ అవార్డ్, విజనరీ అవార్డ్.. వంటి ఎన్నో ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారీ అర్థశాస్త్రవేత్త. ❑

**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# నలుగురూ మెచ్చేలా..

కొందరు కనిపించిన ప్రతి ఒక్కరినీ పలకరిస్తుంటారు. కొందరిని మాత్రం అవతలి వాళ్లే పిలిచిమరీ మట్లాడతారు. చుట్టూ చేరి మాట కలపాలని చూస్తారు. ఆఫీసులో సాధారణంగా కనిపించే సీనే ఇది. నలుగురినీ మెప్పించే ఆ మాయ కావాలా.. వీటిని ప్రయత్నించమంటున్నారు నిపుణులు.



- ఎదుటివారు మాట్లాడుతుంటే మధ్యలో ఆపేయడం, దూరడం లాంటివీ చేస్తున్నారా? ఇంకెలా ఇష్టపడతారండి? ఎదుటివారు చెప్పేదాన్ని పూర్తిగా వినండి. వాళ్ల అభిప్రాయాలకు విలువ ఇవ్వండి. వాళ్లెవరితోనైనా మాట్లాడుతంటే కదిలించడం, మధ్యలోకి వెళ్లి మీరు చెప్పానుకున్నది చెప్పడం లాంటివన్నీ మీమీద వ్యతిరేకత నింపేవే. మాట్లాడేప్పుడు గొంతునూ చూసుకోండి. అవతలి వాళ్లను తక్కువ చేసే సొంతంగా విషయాలను పెద్దగా మాట్లాడటం, అవసరానికి చ్చేసరికి నెమ్మదిగా మాట్లాడటం వంటివి ఎవరూ హర్షించరు. వీటిని గమనించుకోండి.
- కావాలని పొగిడే మాటలు ఎదుటివారికి అర్థమవుతాయి. అప్పటికి వాళ్లు చిరునవ్వు చిందించానా మీ మాటపై ఏరపడేది అపనమ్మకమే. నిజంగా అవతలి వ్యక్తిలో నచ్చిన అంశాలున్నాయా. కితాబు ఇవ్వండి. అయితే అది కావాలని చేసినట్టో ముఖస్తుతి కోసమో చేయొద్దు. మనస్ఫూర్తిగా ఇవ్వండి. వాళూప్ల మీపై అభిప్రాయాన్ని మార్చుకుంటారు.
- నిజం మాట్లాడండి. మీరు తప్పించుకోవడానికో, మీ లాభం కోసం మాట్లాడే అబద్ధాలు మీపై గౌరవాన్ని పోగొబతాయి. మీరు తర్వాత నిజమే చెప్పినా దానికి విలువుండదు. ప్రతిదానిలో నాకేం లాభం ని చూసుకునే వారినీ ఎవరూ మెప్పించరు. ఆ తీరునీ చెక్ చేసుకోవాలి
- మిమ్మల్ని మీర ఎక్కువ చేసుకోవద్దు. తక్కువ చేసుకోవద్దు. ఇలాంటి మిమ్మల్ని పక్కన పెట్టేలా చేసేవే. ఆత్మవిశ్వాసంతో ఉండాలి. నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలి. అలాంటివారినే ఎక్కువమంది అభిమానిస్తారు. ప్రతిదాన్నీ సానుకూలంగా తీసుకోగలగాలి. ఇతరులతో కలిసిపోవాలి. అవతలివారి కోసం నుంచి ఆలోచించగలగాలి. మొత్తంగా వీళ్లతో కలిసి పనిచేయడం ఆనంద దాయకం అనిపించగలగాలి. ఈ గుణాలను చెక్ చేసుకోండి. అవసర మైతే మార్పులు చేసుకోండి. అభిమా నించేవారు పెరుగు తారు. ❑

# భాగస్వామికి సాయంగా..

ఆఫీసులో ఒత్తిడి, ఇంట్లో బాధ్యతల కారణంగా చిన్న చిన్న విషయాలకే చిరాకు పడుతుండటం, కోపం తెచ్చుకోవటం వంటివి కొందరి ఇళ్లల్లో జరుగుతుంటాయి. వీటి నుంచి మీ భాగస్వామిని దూరంగా ఉంచాలి అనుకుంటున్నారా? అయితే...

- ఆఫీసులో అధిక ఒత్తిడి కారణంగా కుటుంబంతో గడపలేక పోతున్నామన్న బాధ వారికీ ఉంటుంది. కాబట్టి, ఈ విషయంపై పదే పదే గొడవలొద్దు. ఆఫీసు పనిలో సాయం చేయలేకపోవచ్చు. కానీ ప్రయత్నిస్తే వాళ్ల భారాన్ని కొంతవరకూ తగ్గించవచ్చు. ఉదాహరణకు నెలవారీ బడ్జెట్‌లో కొంత ఖర్చు తగ్గించుకొని జమ చేస్తే పిల్లల ఫీజులకు వస్తాయం. బ్యాంకు పనులు, కరెంటు, వాటర్ బిల్లు కట్టడం, ఇంటి సరకులు తెచ్చుకోవటం వంటి విషయాలు చేసు కున్నా భాగస్వామికి కొంత పని భారాన్ని తగ్గించిన వారవుతారు.



- చాలాసార్లు బాస్ తిట్టడం వల్లనో, క్లయింట్స్‌తో చికాకుల కారణతోనో బాగా అలసిపోయి ఇంటికి వస్తుంటారు. అటువంటి సమయంలో భాగస్వామితో చిన్న చిన్న సమస్యల గురించి చర్చించొద్దు. అప్పటికే చిరాకుగా ఉన్న వ్యక్తికి మీ మాటలు విస్తుగా అనిపిస్తాయి. వీలైనంత వరకూ ఆయన ఆఫీసు నుంచి రాగానే కాఫీ లేదా స్నాక్స్ వంటివి పెట్టి, వారు రిలాక్స్ అయిన సమయంలో చెప్పే ప్రయత్నం చేయండి.
- ఆఫీసులో పని ఒత్తిడి కారణంగా వారికి ప్రశాంతత ఉండదు. అలాంటప్పుడు వారిని రిలాక్స్‌గా ఉంచేందుకు కొన్ని సలహాలు ఇవ్వండి ఉదాహరణకు స్నేహితులతో కలిసి అలా బయటకు వెళ్లి రమ్మని చెప్పొచ్చు. లేదా మీరే వారిని సరదాగా షికారుకు తీసుకెళ్లొచ్చు. ప్రశాంతమైన వాతావరనంలో చేయిపట్టుకొని నడుస్తూ కబుర్లు చెప్పండి. మనసు తేలిక పడుతుంది. ముఖ్యంగా ఎలాంటి ఒత్తిడైనా మీ చేరువలో తొలగిపోతాయన్న భావన కలిగించే ప్రయత్నం చేయండి. ❑

# శివ తత్వమే జీవిత పరమావధి

'శివ శివ శంకరా! బోళా శంకరా! అది శంకరా! అభయాంకర'! అని శివ నామము పఠిస్తే ఆ బోళాశంకరుడు కనికరిస్తాడు. జీవితంలో కష్టాలు, నష్టాలు దాటి ఆధ్యాత్మిక జీవనం అనే నావలో విహరించాలంటే శివ నామస్మరణే మూలం. శివ నామం సకల పాపహారం. శివుని స్మరించడం వలన పాపాలు తొలగుతాయి. మనసులోని మకిలి పోయి ప్రశాంతత వస్తుంది. ప్రతి సోమవారం శివనామం మనసా, వాచా స్మరిస్తూ ఆ భగ వంతుని చెంతకు వెళ్లితే ఆయన కోరికలన్నీ ఈడెరుస్తాడు. శివునికి నీవు ఖరీదైన వేవి చెల్లించవలసి న అవసరం లేదు. ఆయన దగ్గరకు కోరికలులేని నిండైన మనసుతో వెళ్లి మోకరిస్తే చాలు. అదే ఆయనకు అభిషేకంగా మారుతుంది. నీ నిండైన మనసే ఆయనకు పాలాభిషేకం. శివరాత్రి పర్వదినాన కోవెలలోని శివలింగాన్ని తాకాలని ప్రతి ఒక్కరూ ఉవ్విళ్లూరుతుంటారు. ఆ రోజు కోవెలలోని శివలింగాన్ని తాకితేనే పుణ్యం అనే మిషలో చాలా మంది ఉంటారు. అయితే అది కేవలం భ్రమ. శివుడిని మన ఇళ్లలో ఉండే శివలింగంను కూడా తాకవచ్చు, అభిషేకం చేయవచ్చు. మన తాహతుకు తగ్గట్లు ఓ వెండి, రాగి, స్టీల్ పాత్రలో శివ లింగం ఉంచి నోరారా శివ, శివ అని తలుస్తూ ఆ లింగంపై అభిషేకం చేస్తూ ఉంటే చాలు. ఆయన ప్రసన్నుడు అవుతాడు. అసలు పరమేశ్వ రుడిని ప్రసన్నం చేసుకోవడం చాలా సులువు. మనం పెద్ద, పెద్ద మొక్కులు మొక్కనవసరం లేదు. హృదయం నిండా శివుణ్ణి నింపుకుని, శివ అని స్మరిస్తూ చెంబుడు నీరు ఆయన శిరస్సుపై పోసి చేతికందిన పత్రిని ముఖంపై వేస్తేచాలు, ఆ భక్తిత్వరణకు ఆయన ఉప్పొంగిపోయి ప్రసన్నుడవుతాడు. సంతోషంతో కామధేనువును పెరట్లో కట్టేసి, కల్పవృక్షం ఇంటి ముందు పాతేసి వెళతాడట. ఈ విషయం దూర్జటి తన కాళహస్తీశ్వర మహాత్యంలో ప్రస్తావించాడు. కనుక శివ, శివ అంటూనే ఆయన్ని సంతోషపెట్టవచ్చు. ప్రతి ఒక్కరికి శివతత్వమే జీవిత పరమాధిగా, శివనామ స్మరణే జీవిత లక్ష్యంగా, శివుణ్ణి ప్రసన్నం చేసుకోవడమే నిజమైన జీవిత పరమావధిగా భావించవచ్చు.

ఆధ్యాత్మికం

# ఆవిరి కుడుములతో ఆరోగ్యం

**ఆవిరి కుడుములంటే గణనాథుడికి మహా ఇష్టం. అందుకే వినాయక చవితి రోజు అందరూ మోదకాలు చేసి ఆ పార్వతీ నందనుడికి నివేదిస్తారు.** అయితే కేవలం పండగ రోజునే కాదు నవరాత్రులూ పూజలందుకునే గణేషుడికి రోజుకో నైవేద్యం సమర్పించడం మనకు తెలిసిందే ఈ క్రమంల మళ్లీ మళ్లీ మోదకాలు తయారుచేసి గణపతికి నైవేద్యంగా సమర్పించే వారూ చాలాముందే! అయితే ఎంతో అమోఘమైన రుచిని నింపుకొన్న ఈ ఆవిరి కుడుములు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కూడా చేకూర్చుతాయంటున్నారు పోషకాహార నిపుణులు. మరి, మోదక ప్రియుడికి నివేదన చేసే ఈ ఆవిరి కుడుముల్లో దాగున్న ఆరోగ్య రహస్యాలేంటో తెలుసుకుందాం..

**కుడుములు, ఎందుకు మంచివంటే? .....** సాధారణంగా ఆవిరి కుడుములంటే బియ్యపిండితో తయారుచేస్తాం. అందులో స్టఫింగ్ కోసం కొబ్బరి తురుము, బెల్లం, నెయ్యి,, వంటివి వాడతాం. గణపతికి ఎంతో ప్రీతిపాత్రమైన ఈ మోదకానలు తప్పకుండా తినాల్సి ఒదేనట.

- మోదకాల తయారీలో వాడే నెయ్యి పేగు శ్లేష్మయ పొరను పునర్నిర్మిస్తుంది. తద్వారా పొట్టలోని విషపదార్థాలు సులభంగా బయటికి వెళ్లిపోయి మలబద్ధకం సమస్య నుంచి విముక్తి పొందచ్చు.
- కొబ్బరిలోని వీడియం చెయిన్ ట్రై-గ్లిజరైడ్స్ రక్తప్రసరణను అదుపులో ఉంచడంలో సహకరిస్తాయి. తద్వారా గుండె పదిలంగా ఉంటుంది.
- కొబ్బరిలోని ప్లాంట్ స్టెరాల్స్, స్టపింగ్ కోసం ఉపయోగించే డ్రైఫ్రేట్.. వంటివి శరీరంలోని చెడు కొవ్వును తగ్గించి. .మంచి కొవ్వును పెంచుతాయి. ఫలితంగా బరువు అదుపులో ఉంటుంది.
- బియ్యప్పిండి, కొబ్బరి, బెల్లంతో తయారుచేసిన కుడుముల్ని ఆవిరిపై ఉడిచించి, నెయ్యిలో నంజుకొని తింగే ఆ రుచి ఆమోఘం . అయితే ఈ పదార్థాలన్నీ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. కాబట్టి పూర్తి సురక్షితం.



- నెయ్యిలోని బ్యుటికామ్లం శరీర కణజాల్లోని వాపును తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కీళ్ల వాపును తగ్గించి ఆర్థ్రైటిస్ సమస్యను దూరం చేస్తుంది.
- నెలసరికి ముందు మహిళల్లో ఆహారపు కోరికలు (పిఎంఎస్) ఎక్కువగా ఉంటాయి. అలాగే ఈ సమయంలో హార్మోన్లలో మార్పుల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోతాయి. తద్వారా తీపితిన్నాలన్న కోరిక పెరుగుతుంది. ఈ కోరికల్ని తగ్గించడంలో బియ్యంలోని విటమిన్ 'బి1' సహకరిస్తుంది. అలాగే బియ్యపిండి రక్తంలోని చక్కెరను స్థిరంగా ఉంచడంలో తోడ్పడుతుంది.
- వయసు పైబడిన ఛాయల్ని రూపుమాపి.. నవయవ్వనంగా కనిపించేందుకు, థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగుపరిచేందుకు ఈ రుచికరమైన కుడుములకు సాటి మరొకరటి లేదు.
- వీటి తయారీకి వాడే పదార్థాలన్నీ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. అందువల్ల బరువు పెరుగుతామన్న భయం అక్కర్లేదు.
- మంచి కొవ్వులు, పోషక విలువల్ని నింపుకొన్న ఈ మోదకాలను వద్దనడానికి కారణమే లేదు. అలాగే శారీరక, మానసిక ఆరోగ్యానికి.. దృఢత్వానికీ ఈ వంటకం చక్కగా ఉపయోగపడుతుంది అంటున్నారు పోషకాహార నిపుణులు. ❑

## ఇంగ్లాండ్ చేతిలో బంగ్లా చిత్తు

### 134 పరుగుల తేడాతో విజయం

**ధర్మశాల :** బంగ్లాదేశ్‌పై ఇంగ్లాండ్ ఘనవిజయం సాధించింది. వన్డే ప్రపంచకప్‌లో భాగంగా ధర్మశాల వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ ప్రదర్శన చేసిన ఇంగ్లండ్ ..137 పరుగులు తేడాతో బంగ్లాను చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 364 పరుగులు చేసింది. ఓపెనర్ డేవిడ్ మలన్ (140: 107బంతుల్లో 16ఫోరున్ల, 5సిక్స్‌లు )సెంచరీరితో విరుచు కుపడగా ..జోరూట్ (82: 68బంతుల్లో 8ఫోర్లు, 1సిక్స్)తో మెరుపులు మెరిపిం చాడు. బెయిన్‌స్టో (52: 59బంతుల్లో ) ఆఫ్‌సెంచరీ సాధించాడు. అనంతరం లక్ష్యచేధను బరిలో దిగిన బంగ్లాదేశ్ 48.1 ఓవర్లలో కేవలం 227 పరుగులు చేసి ఆలౌటయ్యింది. ఓపెనర్ లిటన్‌దాస్ (76), ముస్పికర్ రహీమ్ (51) పోరాడినా ఫలితం లేకుండా పోయింది. మిగతావారెవ్వరూ చెప్పుకోదగ్గట్లుగా రాణించకపోవడంతో ఇంగ్లాండ్ గెలుపొందింది. ఇంగ్లాండ్ బౌలర్లలో రీస్‌టూప్లే 4వికెట్లు పడగొట్టగా ..వోక్స్ 2 వికెట్లు తీశాడు. సామ్‌కరన్ , మూర్క్‌వుడ్, అదిల్ రషీద్, లివింగ్‌స్టోన్ తలో వికెట్ తీశారు.

# షఫీక్, రిజ్వాన్ సూపర్ సెంచరీలు




## రికార్డు ఛేజింగ్‌తో శ్రీలంకను ఓడించిన పాకిస్థాన్

## ఆరు వికెట్లతేడాతో ఘనవిజయం

**హైదరాబాద్:** వన్డేవరల్డ్‌కప్‌లో భాగంగా ఉప్పల్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ వవిజయం సాధించింది. అబ్దుల్లా షఫీక్ (113), మహ్మద్ రిజ్వాన్ (131) చెరో సెంచరీతో దుమ్మలేపారు. ఫలితంగా శ్రీలంక నిర్దేశించిన 345 పరుగుల లక్ష్యాన్ని 10బంతులు మిగిలి ఉండగానే 4వికెట్ల నష్టానికి చేధించారు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంకను ఆదిలోనే దెబ్బకొట్టాలని పాక్ ప్రయత్నించింది. కానీ శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లు దుమ్ముదులిపారు. ఓపెనర్ కుశాల్ పెరీరాను పాక్ పేసర్ హసన్ డకౌట్ చేసి ఆరంభంలోనే దెబ్బకొట్టాలని ప్రయత్నించినప్పటికీ చెలరేగి ఆడారు. మరో ఓపెనర్ పాతుమ్ నిసాంక (51) ఆఫ్ సెంచరీతో మెరిశాడు. అతడితో జోడీ కట్టిన కుశాల్ మెండీస్ (122) కూడా పరుగుల వర్షం కురిపించాడు. కేవలం 65బంతుల్లోనే ఆఫ్ సెంచరీ పూర్తి చేశాడు. సమరవిక్రమ కూడా 89బంతుల్లోనే 108 పరుగులు చేశాడు. ఫలితంగా మిగిలిన ప్లేయర్లు అంతా తొందరగానే పెవిలియన్ చేరినప్పటికీ శ్రీలంక 9వికెట్ల నష్టానికి 344 పరుగులు చేసి పాక్ ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. శ్రీలంక నిర్దేశించిన 345 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు పాక్ బ్యాట్స్‌మెన్‌లు చివరివరకు చెమటోడ్చారు. ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ (12) ,కెప్టెన్ బాబర్ అజామ్ (10) విఫలమైనవేళ అబ్బుదల్లా షఫీక్ (113), మహ్మద్ రిజ్వాన్ (131) చెలరేగి ఆడారు. ఇద్దరూ చెరో సెంచరీతో జట్టుకు భారీ స్కోరును అందించారు. షఫీక్ ఔటైనా తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన సౌద్ షకీల్ (31) ,ఇఫ్తిఖర్ అహ్మద్ కూడా రిజ్వాన్‌కు సపోర్టుగా నిలిచాడు. ఫలితంగా 10బంతులు మిగిలిఉండగానే 6వికెటన్ల తేడాతో శ్రీలంకపై పాక్ విజయం సాధించింది.

## రెండోమ్యాచ్‌కు టీమ్ ఇండియా రెడీ

### నేడు ఢిల్లీ అరుణ్‌జైట్లీ స్టేడియంలో అఫ్ఘానిస్థాన్‌తో ఢీ

**ఢిల్లీ:** వరల్డ్‌కప్‌లో భాగంగా భారత్ తన రెండోమ్యాచ్‌కు సిద్దమైంది. బుధవారం ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో ఆఫ్ఘానిస్తాన్‌తో తలపడనుంది.ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా ప్లేయర్లు ఏమేరకు రాణించారో అందిరికీ తెలిసిందే. 200పరుగుల టార్గెట్‌ను ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత జట్టు 2పరుగులకే 3వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే అంతటి నిరాశలో ఆశాదీపంగా కేఎల్‌రాహుల్, విరాట్ కోహ్లి కీలక ఇన్నింగ్ ఆడి జట్టు విజయ తీరాలకు చేర్చారు.దీంతో ఈమ్యాచ్‌లోనూ తొలిపోరులో అదరగొట్టిన కోహ్లి -కెఎల్ రాహుల్‌పైనే అందరి కళ్లు ఉన్నాయి.

అసీస్‌తో ఆరువికెట్ల తేడాతో గెలిచి ప్రపంచకప్‌లో శుభారంభం చేసిన టీమ్ఇండియా మరో విజయంపై కన్నేసింది.అఫ్గాన్‌తో జరిగే మ్యాచ్‌లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో బౌలర్లు అదరగొట్టినా ..బ్యాటింగ్‌లో రోహిత్, ఇషాన్, శ్రేయస్ అయ్యర్ డకౌట్ కావడం అభిమానులను ఆందోళనకు గురిచేసింది. అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్‌లో రాణించాలని కోరుకుంటున్నారు.

**ఆస్పత్రి నుంచి గిల్ డిశ్చార్జ్ ..పాకిస్థాన్ మ్యాచ్‌కూ డౌటే**

అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాడు. గతకొన్ని రోజులుగా డెంగీతో బాధపడుతున్న అతడు ప్రపంచకప్‌లోలో ఆస్ట్రేలియాతో జరిగిన తొలిమ్యాచ్‌కు దూరమయ్యాడు. బుధవారం అఫ్గానిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కూఅందుబాటులోకి ఉండటం లేదు. మరోవైపు పాక్ మ్యాచ్‌కు మరోమూడురోజుల సమయమే ఉంది. దీంతో ఆమ్యాచ్‌లో గిల్ ఆడేది అనుమానే .అసీస్ మ్యాచ్‌లో గిల్ స్థానంలో ఇషాన్ కిషన్ రోహిత్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసిన విషయం తెలిందే. శుభ్‌మన్ అందుబాటులోకి వచ్చేవరకు రోహిత్‌తో కలిసి ఇషాన్ ఓపెనింగ్ చేస్తాడు.




మంగళవారం న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియలో ఆసియా గేమ్స్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న ప్రధాని మోడీ

## చరిత్ర సృష్టించారు... దేశం గర్విస్తోంది

### ఆసియా గేమ్స్ విజేతలతో ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ :** దేశానికి రికార్డు స్థాయిలో పతకాల పంట పండించిన ఆసియాగేమ్స్ విజేతలను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అభినందించారు. మంగళవారం సాయంత్రం న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆసియన్ గేమ్స్ టీమ్‌ను మోదీ స్వయంగా కలుసుకుని అబినందించారు. అన్నిరంగాల్లో క్రీడాకారులు అద్భుతంగా రాణించి చరిత్రను సృష్టించారంటూ ప్రశంసలు కురిపించారు. ముఖ్యంగా మహిళా అథ్లెట్లు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు.

## జిడిపి వృద్ధి అంచనాను పెంచిన ఐఎంఎఫ్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** అంతర్జాతీయ ప్రతికూలతల్లోనూ భారత్ అద్భుతమైన పనితీరును కనబరుస్తోంది. ఇతర దేశాల ఆర్థికాల కంటే మెరుగ్గా ముందుకు దూసుకుపోతోంది. ఈ క్రమంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ భారతదేశ 2024 జిపిడి వృద్ధి అంచనాను సవరించింది. గతంలో అందించిన 6.1శాతం వృద్ధిరేటును 20 బేసిస్ పాయింట్లు పెంచి 6.3శాతంగా పేర్కొంది. ఐఎంఎఫ్ తన అక్టోబర్ 2023 వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ నివేదికలో ఈ వివరాలను మంగళవారం విడుదల చేసింది. ఈ క్రమంలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.5శాతానికి పెరుగుతుందని పేర్కొంది. అయితే 2025లో ఇది 4.6శాతానికి చేరుకుంటుందని తన అంచనాల్లో వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో భారత వృద్ధి బలంగా ఉంటుందని అంచనా వేసింది. ఇది ఏప్రిల్-జూన్‌లో ఊహించిన దాని కంటే బలమైన వినియోగాన్ని ప్రతిబింబిస్తున్నట్లు తెలిపింది. ఇదే క్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 2024 జిడిపి వృద్ధి అంచనాను 6.5 శాతంగా ఉంటుందని ఇప్పటికే తమ అంచనాలను ప్రకటించాయి. ఐఎంఎఫ్ మంగళవారం చైనా, యూరో ప్రాంతంలో వృద్ధికి సంబంధించి తన అంచనాలను తగ్గిస్తూ ప్రకటన చేసింది. అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన బలంతో ఉందని పేర్కొన్నప్పటికీ, మొత్తం ప్రపంచ వృద్ధి తక్కువగా, అసమానంగా ఉందని పేర్కొంది. ఐఎంఎఫ్ తన తాజా వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్‌లో 2023 గ్లోబల్ రియల్ జిడిపి వృద్ధిని 3.0శాతం వద్ద మార్చకుండా స్థిరంగా కొనసాగించింది. కరోనా మహమ్మారి, ఉక్రెయిన్‌పై రష్యా దాడి, గత సంవత్సరం ఇంధన ఇంధన సంక్షోభం నుంచి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం కొనసాగిందని ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్ పియరీ-ఒలివర్ గౌరించాస్ అన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా వృద్ధి పోకడలు చాలా భిన్నంగా ఉన్నాయని, మధ్యకాలిక వృద్ధికి అవకాశాలున్నాయన్నారు. చైనాలో రియల్ ఎస్టేట్ సంక్షోభం, అస్థిర వస్తువుల ధరలు, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ద్రవ్యోల్బణంలో పునరుజ్జీవనానికి సంబంధించిన నష్టాల గురించి గౌరించాస్ ఆందోళన వ్యక్తం చేశారు.



## మూడు నెలల కనిష్టానికి సిపిఐ ద్రవ్యోల్బణం!



**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** భారత్ గణాంకాల మంత్రిత్వ శాఖ సెప్టెంబర్‌కు సంబంధించిన వినియోగదారుల ధరల సూచి డేటాను, ఆగస్టులోని పారిశ్రామిక ఉత్పత్తి డేటాను అక్టోబరు 12న విడుదల చేయనుంది. అందుకు నిపుణులు కారణాలను విశ్లేసిస్తున్నారు. భారత దేశ రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబరులో మూడు నెలల కనిష్టానికి పడిపోయే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. వినియోగదారుల ధరల సూచి (సిపిఐ) ద్రవ్యోల్బణం ఆగస్టులో 6.83 శాతంగా ఉంది. కానీ సెప్టెంబరు నెలకు అది 5.4శాతానికి తగ్గుతుందని అంచనా. పారిశ్రామికోత్పత్తి సూచి జులైలో 5.7తో పోలిస్తే ఆగస్టులో 9.1కు పెరిగినట్లు తెలుస్తుంది. అయితే ఇది గడచిన 14 నెలల్లో అత్యధికం. సెప్టెంబరులో టమాటా ధరలు సాధారణ స్థితికి రావడంతో నెలవారీగా ఖర్చుల శాతం తగ్గినట్లు నిపుణులు చెబుతున్నారు. దాంతో పాటు ఇండియన్ మార్కెట్‌లు జీవితకాలపు గరిష్టాల్లో ట్రేడయ్యాయి. అయితే అదే సమయంలో ఆగస్టుతో పోలిస్తే సెప్టెంబర్‌లో ఉల్లి ధరలు 12శాతం పెరిగాయి. తృణధాన్యాలు, పప్పుల ధరలు పెరిగాయి. సెప్టెంబర్‌లో అంతర్జాతీయ చమురు ధరలు దాదాపు 8.8శాతం పెరిగినప్పటికీ, చమురు మార్కెటింగ్ కంపెనీలు మాత్రం ధరలపై ఎలాంటి ప్రభావం చూపకపోవడం కొంత ఊరట కలిగించినట్లు కొన్ని వర్గాలు తెలిపాయి. అన్ని కారణాల వల్ల ద్రవ్యోల్బణం దాదాపు ఒకటిన్నర శాతం తగ్గుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 10:** ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తల నేపథ్యంలో సోమవారం క్షీణించిన సూచీలు, మంగళవారం మాత్రం బలంగా తిరిగి కోలుకున్నాయి. ఇప్పటికిప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, చమురు సరఫరాపై యుద్ధం ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చుననే అంచనాలు మార్కెట్లలో ఉత్సాహం నింపాయి. దీంతో చివరికి సెన్సెక్స్ 566.97 పాయింట్లు పెరిగి 66,079.36 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 177.50 పాయింట్లు పెరిగి 19,689.85 పాయింట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, మారుతి సుజుకి వంటి షేర్లు లాభా ల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంకు తమయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా శివ్ భజరంగ్ సింగ్ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపింది. బ్యాంకు షేరు 1.53శాతం పెరిగి 409.40 రూపాయల వద్ద నిలిచింది. రెండో త్రైమాసికంలో విక్రయాల బుకింగ్‌లు 52శాతం పెరిగి అజ్మేరా రియాలిటీ అండ్ ఇన్‌ఫ్రా ఇండియా లిమిటెడ్ తెలిపింది. దీంతో ఈ సంస్థ షేరు 11.93శాతం ర్యాలీ చేసి 417.50 రూపాయల వద్ద ముగిసింది.



## ఎల్ఐసి మార్కెట్ వాటా తగ్గుదల

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి మార్కెట్ వాటా క్షీణించింది. జీవిత బీమా రంగంలో తనకు ఎదురులేదంటూ ఇన్నాళ్లు నిరూపించుకుంటూ వచ్చిన ఆ సంస్థ మార్కెట్ వాటా సెప్టెంబరు నెలలో తగ్గుముఖం పట్టింది. ఎల్ఐసి కొత్త బిజినెస్ ప్రీమియం వసూళ్లు దాదాపు 10శాతం మేర తగ్గాయి. గతేడాది ఇదే సమయంలో 68.25శాతంగా ఉన్న ఎల్ఐసి మార్కెట్ వాటా, ఈ యేడాది 58.50 శాతానికి తగ్గింది. అదే సమయంలో ప్రైవేట్ సంస్థల మార్కెట్ వాటా స్వల్పంగా పెరగడం విశేషం. అయితే ప్రైవేట్ సంస్థల అన్నింటి వాటా కలిపినా ఎల్ఐసి మార్కెట్ వాటాకు ఇంకా చాలా దూరంలో ఉండడం విశేషం. ఎల్ఐసి సహా వివిధ జీవిత బీమా సంస్థల సెప్టెంబర్ నెల వ్యాపార సరళికి సంబంధించిన డేటాను లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తాజాగా వెల్లడించింది. సెప్టెంబరు నెలలో రూ.92,462 కోట్ల విలువైన ప్రీమియంలను ఎల్ఐసి విక్రయించడం విశేషం. పార్టిసిపేటింగ్ ప్రొడక్ట్‌లు తక్కువగా అమ్ముడవ్వడం, నాన్ పార్టిసిపేటింగ్ ప్రొడక్ట్‌లు తగినంత లేకపోవడం, కొన్ని బీమా ప్లాన్‌ల ఫీచర్లు, ధరల్లో మార్పులు వంటివి ఎల్ఐసి మార్కెట్ క్షీణతకు కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అదే సమయంలో ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థల మార్కెట్ వాటా పుంజుకోవడం విశేషం. 2022 సెప్టెంబరులో 31.75 శాతంగా ఉన్న వీటి వాటా, ఈ యేడాది 41.50 శాతానికి పెరిగింది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్‌నే తీసుకుంటే, సెప్టెంబర్‌లో మార్కెట్ వాటా 6.07 శాతం నుంచి 8.31 శాతానికి పెరిగింది. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వాటా 7.19 శాతం నుంచి 10.27శాతానికి పెరిగింది. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ అలియాన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ మార్కెట్ వాటా కూడా ఒక్కోన శాతం మేర పెరగడం విశేషం. మరోవైపు ఇప్పటికీ ఏజెంట్ల నెట్‌వర్క్‌పైనే ఎల్ఐసి ఎక్కువగా ఆధారపడుతోందని అనలిస్టులు చెబుతున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన వ్యాపారంలో 96శాతం కొత్త పాలసీలు, ఏజెంట్లు, ఇన్సూరెన్స్ అడ్వైజర్ల రూపంలో వచ్చినవే. అదే సమయంలో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ 18, హెచ్‌డిఎఫ్‌సి 20శాతం పాలసీలు మాత్రమే ఏజెంట్ల నుంచి రావడం విశేషం. ప్రైవేట్ కంపెనీలు ప్రధానంగా డిజిటల్ బాటపడుతుండగా, ఎల్ఐసి మాత్రం ఇంకా ఏజెంట్లపైనే ఆధారపడుతోందని పేర్కొంటున్నారు.



## వాణిజ్యం

## బ్యాంకు ఆఫ్ బరోడా వడ్డీరేట్ల పెంపు


**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల జరిగిన ఎంపిసి సమావేశంలో కూడా వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. దీంతోచాలా బ్యాంకులు తమ రుణరేట్లతో పాటు డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేట్లలో మార్పులు ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకు ఆఫ్ బరోడా ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. ముందుగా మూడేళ్ల వరకు చేసే డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీని పెంచింది. ఈ రేటు రూ.2కోట్ల కంటే తక్కువ మొత్తం డిపాజిట్లపై వర్తిస్తుందని బ్యాంకు పేర్కొంది. 2-3 యేళ్ల మధ్య కాలానికి సీనియర్ సిటిజన్లు చేసే డిపాజిట్లపై ప్రస్తుతం 7.90శాతం వరకు వడ్డీని అందిస్తున్నట్లు సంస్థఅధికారి వెల్లడించారు. సాధారణ పౌరులకు బ్యాంకు 7.40శాతంవరకు, సీనియర్ సిటిజన్లకు 7.90శాతం వరకు వడ్డీరేట్లను అందిస్తోంది. బ్యాంకు తన తిరంగా ప్లస్ డిపాజిట్‌స్కీమ్‌పై వడ్డీరేట్లను 399 రోజులకు మార్చింది. సీనియర్ సిటిజన్లు స్కీమ్ కింద కాల్ చేయని డిపాజిట్లపై 7.80శాతం వడ్డీని పొందుతారని తెలిపింది.

## డిఫెన్స్ స్టాక్స్ ర్యాలీ

**ముంబై,అక్టోబరు 10:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో డిఫెన్స్ రంగ స్టాక్‌లు కొంత లాభాల్లో ట్రేడవుతున్నాయి. అమెరికాకు చెందిన వాటితో పాటు ఇండియన్ మార్కెట్‌లో లిస్ట్ అయిన డిఫెన్స్ స్టాక్‌లో ర్యాలీ కనబడుతుంది. యుద్ధంలో వాడే వార్‌హెడ్‌ల్లో ఉపయోగించే టెక్నాలజీకి సంబంధించిన కంపెనీలు సమా ఆయుధాలు తయారు చేసే కంపెనీల షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇండియన్ మార్కెట్లో లిస్టయిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్, భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్, సోలార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, పారస్ డిఫెన్స్ అండ్ స్పేస్ టెక్నాల జీస్, భారత్ ఫోర్జ్ లిమిటెడ్ వంటి రక్షణ రంగ స్టాక్‌లు లాభాల్లో కొనసాగుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయం లోనూ డిఫెన్స్ స్టాక్స్‌లో మంచి ర్యాలీ కనిపించింది.

## ఉద్యోగుల భద్రతకు టిసిఎస్ కసరత్తు!

**ముంబై, అక్టోబరు 10:** భారత ఐటి దిగ్గజ కంపెనీ టిసిఎస్ విభిన్నమైన ప్రాజెక్టులను నిర్వహిస్తూ భారీ సంఖ్యలో ఉద్యోగులను కలిగి ఉన్న విషయం విదితమే. ఈ క్రమంలో తన టెక్కీల విషయంలో కంపెనీ ప్రస్తుతం అప్రమత్తమైంది. ప్రస్తుతం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కంగారు మొత్తం ఇజ్రాయెల్‌లో ఉన్న ఉద్యోగుల గురించే. ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు టెక్ దిగ్గజం టిసిఎస్ ప్రకటించింది. ఏప్రిల్ 2023 నాటికి ఇజ్రాయెల్‌లో దాదాపు 1,100 మంది టెక్ ఉద్యోగులను కంపెనీ కలిగి ఉంది. ఈ క్రమంలో టిసిఎస్ తన ఉద్యోగుల భద్రతపై చర్యలుచేపట్టింది. ఉద్యోగుల రక్షణను నిర్ధారించడానికి ఇజ్రాయెల్‌లోని హెచ్‌ఆర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. దీనికి తోడు విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి దేశీయ సంస్థలు తమ ఇజ్రాయెల్ ఉద్యోగుల భద్రతపై ఆందోళన చెందుతున్నాయి. అలాగే ప్రస్తుతం అక్కడి పరిస్థితుల కారణంగా ఏర్పడబోయే వ్యాపార నష్టాలను, ప్రభావాన్ని కంపెనీలు అంచనా వేస్తున్నాయి. ఎయిరిండియా వంటి ప్రధాన భారతీయ విమానయాన సంస్థలు ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ సహాయంతో సంఘర్షణ ప్రాంతాల నుంచి తమ సిబ్బందిని ఖాళీ చేయగలిగాయి. ఇదే క్రమంలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయ విద్యార్థులు, ముఖ్యంగా ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నవారు భారతీయ అధికారుల నుంచి తదుపరి సూచనల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఈ పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోవడానికి ఎంత కాలం పడుతుందోనని కంపెనీలు ఆందోళన చెందుతున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.